RNI No.TELTEL/2005/16755

ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973
SRAVANTHI Enterprises
OFFSET PRINTERS

We undertake
Printing of
Daily News Papers

హైదరాబాద్ సంపుటి : 22 సంచిక : 143 శనివారం, నవంబర్ 14, 2026 , పేజీలు - 12 వెల : 2/-



కలిసి ఎదుగుదాం

INVEST TELANGANA GLOBAL SUMMIT 2026

7 | 8 | 9 డిసెంబర్ 2026

భారత్ ఫ్యూచర్ సిటీ, హైదరాబాద్




ప్రగతి పథం.. సకల జనహితం.. మన ప్రజా ప్రభుత్వం...

జారీ చేసిన వారు: సమాచార పౌర సంబంధాల శాఖ, తెలంగాణ ప్రభుత్వం

పందెన్వాగులో మురికి నీటి కుళ్లుకంపు వాసన.



గండిపేట మండలం ప్రజాబలం ప్రతినిధి 13 అక్టోబర్ 2026: మణికొండలో 30 సంవత్సరాల రాజకీయ కుళ్లుకంపు కాస్తా పరివర్తన చెంది ప్రజా వ్యతిరేక విధానాలుగా పందెన్వాగును మురికి నీటిమయం చేయడంలో కీలక పాత్ర పోషిస్తున్న ప్రభుత్వ అధికార పార్టీ నాయకులకు అడుగులకు మడుగు లోత్తుతూ, తా అంటే తందాణా అంటూ మున్సిపల్ అధికారులు స్పందిస్తూ, వర్షం నీటి పారుదల పేరున మురికి నీరు ప్రవహింప చేసేందుకు ప్రణాళిక బద్ధంగా పైప్ లైన్ వేయాలని ప్రయత్నించగా స్థానికుల అభ్యంతరం మేర పని ఆపడం దరిమిలా ప్రజావాణిలో 02-11-2026 న గ్రీవెన్స్ 2112662 30618, 09-11-2026 న గ్రీవెన్స్ 911266247598 ఫిర్యాదులపై అధికారులు తీసుకున్న చర్యల నివేదికను ఇవ్వసందున, పందెన్వాగు (పంట కాలువ) పరిరక్షణ సమితి ఉపాధ్యక్షుడు అందె లక్ష్మణ్ రావు, ప్రధాన కార్యదర్శి సతీష్ కుమార్, నిర్వహణ కార్యదర్శి శంకర్ లు లిఖిత పూర్వక పిర్యాదు ఇవ్వడం జరిగింది. చట్టం ప్రకారం మురుగునీటి కాలువలు, వర్షపు నీటి కాలువలు వేర్వేరుగా ఉండాలి కాని చెవిటొడి ముందు శంఖారావం ఉధీనట్టు చట్టంను తుంగలో తొక్కి తమ ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు కావున ప్రజల హితము కోరి మున్సిపల్ ఇంజినీరింగ్ విభాగం, జల మండలి, తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి అధికారులతో కూడిన స్వతంత్ర సాంకేతిక బృందాన్ని ఏర్పాటు చేసి ప్రాజెక్టుకు సంబంధించిన పరిపాలనా అనుమతులు, సాంకేతిక అనుమతులు, శాంక్షన్ డ్రాయింగ్స్, అంచనా వ్యయం, టెండర్ వివరాలు, కాంట్రాక్టర్ వివరాలు మరియు క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహించి వారి నివేదికను ప్రజలకు అందుబాటులో ఉంచే వరకు సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 127- మణికొండ డివిజన్ డ్రీమ్ వ్యాలీ మొదలు పందెన్వాగు వరకు ప్రతిపాదిత పైప్‌లైన్ పనులు నిలిపి వేయాలని డిమాండ్ చేస్తూ, లేని పక్షంలో ప్రజా ఆందోళన తీవ్రతరం చేస్తామని, న్యాయ పోరాటంలో భాగంగా



Pandenvagu Parirakshana Samiti

Flat 403 in Triveni Classic Apartment, Shivaji Nagar, 127- Manikonda Division, Cyberabad – 500089

12-11-2026

To, The Commissioner, Cyberabad Municipal Corporation (CMC)

Subject: Storm Water Drain Works - Suspected Misuse for Sewage Disposal in to Pandenvagu Nala @ Manikonda - Reg.
Reference: 1.Grievance ID: 211266230618 dated 02-11-2026
2. Grievance ID: 911266242598 dated 09-11-2026.

With refrence cited 1 The Citizens Council represents their observations under the purview of the law that Cyberabad Municipal Corporation (CMC) proposed to lay down wide pipe line ostensibly as a storm water drain from Ambiance Court yard to Pandenvagu Nala is amount to creating an underground sewerage facility under the guise of a storm water drain is totally illegal and it would be similarly so far initiated at Lakshmi Nagar Colony, Anjali Gardens and also within 128-Neknumpur Division: Alkapur Township Road No.30 and the area of Golden Temple.

With refrence cited 2 we made representation along with attested local residents & several Aparment residents who are facing severe pungent odour, potential health risks and un-hygienic conditions due to sewage contamination in Pandenvagu Nala. The Engineering Wing appears to be proceeding with another controversial project that diverting additional sewage into this water course would further aggravate the situation, warrants immediate technical scrutiny. Hence our DEMAND is to immediately suspend the proposed pipeline work until its purpose, design and technical approvals are independently verified disclose the DPR, sanctioned drawings, estimates and relevant administrative and technical approvals. Request to conduct an independent inspection to establish the ground reality that: whether proposed pipeline is exclusively for the storm water or is intended to carry sewage line.

Thanking You.

Enclosers: Local / Apartment Residents Signatures List/s.

Copy: 1.To the Chief Engineer CMC.
2. The Managing Director, HMWSSB.
2. The Commissioner, GHMC.
4. The Telangana Pollution Control Board.

For Pandenvagu Parirakshana Samiti

RAGHU SATISH KUMAR
mobile no: 9110743946

Advisory Committee:
Chief Advisor: Sitaram Dulipala.
Advisors: Sai Reddy, Raghava Reddy, Tipparaju Ramesh, SB Raja Shekar, P. Swaroopa

Executive Committee:
President: M. Penta Reddy 9849126009.
Vice President: Ande Laxman Rao 8297003033
General Secretary: R. Satish Kumar 9110743946
Joint Secretaries: Sri Kumar 9704567801, Bhanu Chander 7207177741
Organising Secretary: Shankar Rao 8686906464
Treasurer: Rajanikanth 7842369205
Executive Members: Rama Prasad Reddy 9885402266, Sateesh Reddy 8073020985, Raju 7276319644, Kiran 9866432444

Office Of The Commissioner Cyberabad Municipal Corporation Dt: 12/11/26

ఈ విషయమై గ్రీన్ ట్రిబ్యునల్ దృష్టికి తీసుకెళ్ల గలమని పందెన్వాగు (పంట కాలువ) పరిరక్షణ సమితి సభ్యులు హెచ్చరిస్తున్నారు.

రేషన్ కార్డు ఉన్న ప్రతి అర్హత కలిగిన కుటుంబానికి జాబ్ కార్డు



- దరఖాస్తు చేసుకున్న రెండు రోజుల్లో నూతన జాబ్ కార్డుల మంజూరు
- జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు

ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి నవంబర్ 13కలెక్టరేట్ :శుక్రవారం ములుగు జిల్లా సమీకృత కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు, జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఎం. సంపత్ రావుతో కలిసి నూతన జాబ్ కార్డుల మంజూరు తదితర అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఎల్‌నినో ప్రతికూల పరిస్థితుల నేపథ్యంలో పేద కుటుంబాలు ఎలాంటి ఇబ్బందులకు గురి కాకుండా వీబీ-గ్రామ్ జీ పథకం ద్వారా 19 లక్షల పనిదినాలను కల్పించేందుకు ప్రణాళిక రూపొందించామని తెలిపారు.
జిల్లాలోని ఏ గ్రామంలోనైనా రేషన్ కార్డు ఉండి, జాబ్ కార్డు లేని అర్హ కుటుంబాలు గ్రామ పంచాయతీ కార్యదర్శిని లేదా మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓను సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ముఖ్యంగా 5 ఎకరాలలోపు భూమి ఉన్న అర్హత కలిగిన కుటుంబాలన్నీ జాబ్ కార్డు కోసం దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తు సమర్పించిన రెండు రోజుల్లో నూతన జాబ్ కార్డు మంజూరు చేస్తామని పేర్కొన్నారు.
అదేవిధంగా పెద్ద కుటుంబాల్లో ఒకే జాబ్ కార్డు కలిగి ఉన్నవారు, 18 సంవత్సరాలు నిండిన వారు, వివాహమైన వారు అర్హత మేరకు జాబ్ కార్డు విభజన ద్వారా వేర్వేరు జాబ్ కార్డులు పొందవచ్చని తెలిపారు.గ్రామాల్లో ప్రస్తుతం వినియోగంలో లేని జాబ్ కార్డులను తిరిగి క్రియాశీలం చేసి, ఆయా కుటుంబాలకు ఉపాధి అవకాశాలు కల్పించేలా చర్యలు చేపడతామని పేర్కొన్నారు. జాబ్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న అర్హులందరికీ సత్వరమే నూతన జాబ్ కార్డులు అందజేసేలా చర్యలు తీసుకో వాలని సంబంధిత అధికారు లను ఆదేశిం చారు.ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ రవీందర్, ఏపీడీ శ్రీనివాస్, సంబంధిత అధికారులు తదితరులు

అడవుల పరిరక్షణతోనే పర్యావరణ సమతుల్యత

- అటవీ సంపదను కాపాడేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి
- జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు



ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి నవంబర్ 13కలెక్టరేట్: శుక్రవారం జిల్లా సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో అటవీ శాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి అటవీ పరిరక్షణ కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు అధ్యక్షతన జిల్లా అటవీ అధికారి వికాస్ మీనా, జిల్లా ఎస్పీ సుధీర్ రామ్‌నాథ్ కేకన్, ఐటీడీఏ పీఓ లెనిన్ వత్సల్ టోప్పోలతో కలిసి నిర్వహించారు.అడవులు వాతావరణ మార్పులను తగ్గించడంలో, జీవవైవిధ్యం మరియు జల వనరులను సంరక్షించడంలో, భూమి కోతను నివారించడంలో సహాయపడతాయని కలెక్టర్ పేర్కొ న్నారు. అటవీ భూముల ఆక్రమణ, అక్రమంగా చెట్ల నరికివేత, కలప అక్రమ రవాణాపై రెవెన్యూ, అటవీ, పోలీస్ శాఖలు సంయుక్త చర్యలు తీసుకోవాలని, అటవీ పరిసర గ్రామాల్లో అటవీ చట్టాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని,



నిబంధనల ప్రకారం ఉల్లంఘనదారులపై తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. వన్యప్రాణులు మరియు వాటి ఆవాసాలను రక్షించడానికి నిరంతర నిఘా ఉంచాలని, అటవీ అగ్నిప్రమాదాల నివారణకు ముందస్తు చర్యలు చేపట్టాలని కూడా ఆయన కోరారు.జిల్లా భౌగోళిక విస్తీర్ణంలో 72% కంటే ఎక్కువగా అడవులు మరియు చెట్ల విస్తీర్ణం ఉందని జిల్లా అటవీ అధికారి తెలిపారు. వన్యప్రాణుల వేట, ఉచ్చులు, కలప మరియు ఇసుక అక్రమ రవాణాపై మరింత కఠిన నిఘా ఉంచాలని, అటవీ అగ్నిప్రమాదాలను నివారించడానికి క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. గిరిజన సంఘాల హక్కులను గౌరవిస్తూనే, గుత్తికోయ ఆవాసాల చుట్టూ కొత్తగా పోడు వ్యవసాయం జరగకుండా నిరోధించాలని, ఆక్రమణలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మరియు పోలీసులతో కలిసి సంయుక్త గస్తీ నిర్వహించాలని ఆయన అధికారులను కోరారు.
అటవీ సంరక్షణకు పూర్తి సహకారం అందించాలని పోలీసు అధికారులందరికీ ఆదేశాలు జారీ చేసినట్లు పోలీస్ సూపరింటెండెంట్ తెలిపారు. మెరుగైన సమన్వయం కోసం సున్నితమైన అంశాలను ముందుగానే సంబంధిత పోలీసు అధికారి దృష్టికి తీసుకురావాలని, సమస్యలను క్షేత్రస్థాయిలోనే పరిష్కరించడానికి సమస్యాత్మక ప్రాంతాల్లో పోలీస్, అటవీ, రెవెన్యూ శాఖలు క్రమం తప్పకుండా సంయుక్త అవగాహన సమావేశాలు నిర్వహించాలని ఆయన సూచించారు.
ఈ సమావేశంలో ఏటూరునాగారం ఏఎస్పీ మనన్ భట్, పోలీస్, అటవీ శాఖ అధికారులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ యువజన నాయకుడు సుమన్ రెడ్డి వివాహ మహోత్సవానికి ఆహ్వానం



ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి నవంబర్ 13 ఏటూరునాగారం :కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా యూత్ అధ్యక్షుడు సుమన్ రెడ్డి నవంబర్ 21న జరిగే వివాహ మహోత్సవానికి హాజరై వధూవరులను ఆశీర్వదించాలని కోరుతూ స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఆహ్వాన పత్రికలు అందజేశారు.ఈ సందర్భంగా శుక్రవారం ములుగు జిల్లా ఆత్మ కమిటీ చైర్మన్‌తో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులను కలిసి సుమన్ రెడ్డి వివాహ శుభలేఖలను అందించి, వివాహ వేడుకకు విచ్చేసి వధూవరులను ఆశీర్వదించాలని ఆహ్వానించారు. వివాహ వేదిక రెడ్డి కన్వెన్షన్ హాల్ మడికొండ. హనుమకొండ లో నిర్వహించనున్నారు.
ఈ కార్యక్రమంలో రామన్నగూడెం సర్పంచ్ గద్దల నవీన్ పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు ముక్కెర లాలయ్య. వార్డు సభ్యులు ఉమ్మగాని రమేష్ తదితరులు పాల్గొన్నారు.


నిరుపేద కుటుంబాలకు స్థిరమైన జీవనోపాధి కల్పించాలి

- మిర్చి, ఇప్పపువ్వు ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందించాలి
- రాష్ట్ర పంచాయతీరాజ్ కమిషనర్ దివ్య దేవరాజన్

ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి నవంబర్ 13కలెక్టరేట్:శుక్రవారం హైదరాబాద్ నుంచి తెలంగాణ సమ్మిళిత జీవనోపాధుల కార్యక్రమం అమలుపై ములుగు జిల్లా అధికారులతో రాష్ట్ర పంచాయతీరాజ్ కమిషనర్ దివ్య దేవరాజన్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ములుగు జిల్లా సమీకృత కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి లెనిన్ వత్సల్ టొప్పోతో కలిసి ఈ సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్ కమిషనర్ దివ్య దేవరాజన్ మాట్లాడుతూ, రాష్ట్రంలోని ఐదు జిల్లాల్లో ఎనిమిది మండలాల పరిధిలో టీజీఐఎల్‌పీ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. గ్రాడ్యుయేషన్ అప్రోచ్ విధానం ద్వారా గ్రామాల్లో అత్యంత నిరుపేద కుటుంబాలను గుర్తించి, వారికి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు, ఆహార కిట్లు, అవసరమైన శిక్షణ అందించడంతో పాటు జీవనోపాధి అవకాశాలు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు .ఎల్‌నినో ప్రభావంతో తలెత్తే కరువు పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని నిరుపేద కుటుంబాలకు ఉపాధి కల్పించడంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. వీబీ--జీ రామ్ జీ పథకం కింద అర్హులైన కుటుంబాలన్నింటికీ జాబ్‌కార్డులు అందించి, అవసరమైన పనిదినాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.టీజీఐఎల్‌పీ కార్యక్రమంలో భాగంగా పనిచేస్తున్న కోచ్‌లకు అవసరమైన శిక్షణ అందించాలన్నారు. లబ్ధిదారులకు కల్పించిన జీవనోపాధుల నిర్వహణ, పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. వారి ఆదాయ వివరాలను సమోదు చేస్తూ, ఆర్థిక పరిస్థితిలో వస్తున్న మార్పులను పరిశీలించాలన్నారు. లబ్ధిదారులకు ఆర్థిక అక్షరాస్యతపై శిక్షణ అందించి, పొదుపు అలవాట్లను పెంపొందించాలని సూచించారు.
రాష్ట్రవ్యాప్తంగా 2,500 వ్యవసాయ ఉత్పత్తుల ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటును ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. ములుగు జిల్లాలో మిర్చి, ఇప్పపువ్వు ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు ఉన్న అవకాశాలను పరిశీలించి, సంబంధిత నిపుణుల సహకారంతో ప్రణాళికలు రూపొందించాలన్నారు.లబ్ధిదారులకు మంజూరు పత్రాలు పంపిణీ చేసే ప్రదేశాల్లో ప్రత్యేక ఫిర్యాదుల స్వీకరణ కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. అర్హత ఉన్నప్పటికీ ఎంపిక కాని వారు తమ వినతులను సమర్పించేందుకు అవకాశం కల్పించాలని, ఆయా దరఖాస్తులను నిబంధనల మేరకు పరిశీలించి పరిష్కరించాలని సూచించారు. ఎంపిక కాని వారు ఎంపీడీవో వద్ద పునఃపరిశీలనకు దరఖాస్తు చేసుకోవచ్చని, అక్కడ పరిష్కారం లభించని పక్షంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి లేదా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్‌కు అప్పీలు చేసుకోవచ్చని తెలిపారు. అర్హులైన ఏ ఒక్కరూ కార్యక్రమ ప్రయోజనాలకు దూరం కాకుండా చూడాలన్నారు.నవంబర్ 19న స్వయం సహాయక సంఘాల మహిళలతో పాటు అర్హులైన మహిళలందరికీ చీరల పంపిణీ చేపట్టనున్నట్లు తెలిపారు. రేషన్‌కార్డుల వివరాల ఆధారంగా పంపిణీకి పకడ్బందీ ప్రణాళిక రూపొందించాలని సూచించారు. అందుబాటులో ఉన్న సమయం తక్కువగా ఉన్నందున ముందస్తుగానే చీరలను మండలాలకు, అక్కడి నుంచి మారుమూల గ్రామాలకు తరలించేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. ఆకుపచ్చ, ఎరుపు రంగుల్లో అందుబాటులోకి వచ్చిన చీరలు వర్షానికి తడవకుండా, ఎలాంటి నష్టం జరగకుండా సురక్షితంగా నిల్వ చేయాలని సూచించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు మాట్లాడుతూ, టీజీఐఎల్‌పీ కార్యక్రమం అమలవుతున్న రెండు మండలాలకే పరిమితం కాకుండా జిల్లాలోని మొత్తం పది మండలాల్లో జాబ్‌కార్డు మేళాలు నిర్వహిస్తామని తెలిపారు. అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి జాబ్‌కార్డు అందించడంతో పాటు వివాహాల అనంతరం ఏర్పడిన కొత్త కుటుంబాలు, ఉపాధి పనుల్లో చేరేందుకు ఆసక్తి ఉన్న వారి నుంచి పెద్ద ఎత్తున దరఖాస్తులు స్వీకరిస్తామని వివరించారు. రానున్న పది రోజుల్లో జాబ్‌కార్డుల వివరాల నవీకరణతో పాటు కొత్త జాబ్‌కార్డుల మంజూరు ప్రక్రియను పూర్తి చేస్తామని తెలిపారు.
ప్రస్తుతం వీబీ--జీ రామ్ జీ పథకం కింద ప్రతి గ్రామ పంచాయతీలో సగటున 41 మందికి ఉపాధి కల్పిస్తున్నట్లు వివరించారు. గురువారం జిల్లాలోని ఎంపీడీవోలు, పంచాయతీరాజ్ శాఖ సిబ్బందితో సమావేశం నిర్వహించి, నీటి సంరక్షణ పనులకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించినట్లు తెలిపారు. బావులు, నీటి నిల్వ కుంటలు, వ్యక్తిగత ఇంకుడు గుంతలు, సామూహిక ఇంకుడు గుంతల నిర్మాణానికి లక్ష్యాలను నిర్దేశించినట్లు వివరించారు. ప్రతి 15 రోజులకు ఒకసారి పనుల పురోగతిని సమీక్షిస్తున్నామని, రానున్న ఒకటి నుంచి రెండు నెలల్లో గణనీయమైన



పురోగతి సాధించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కొత్త జాబ్‌కార్డుల మంజూరుతో ఉపాధి పనుల్లో పాల్గొనే వారి సంఖ్య మరింత పెరుగుతుందన్నారు.రేషన్‌కార్డుల వివరాల నవీకరణ, ఆరోగ్య ఉపకేంద్రాల ప్రణాళికకు సంబంధించిన సమస్యలను ఆయా శాఖల అధికారులతో చర్చించి పరిష్కరిస్తామని తెలిపారు. సోమవారం కోచ్‌లతో సమావేశం నిర్వహించి, క్షేత్రస్థాయి సమస్యలపై పూర్తి వివరాలు తెలుసుకుంటామని, అనంతరం సంబంధిత శాఖల జిల్లా అధికారులతో చర్చించి పరిష్కార చర్యలు చేపడతామని వివరించారు.జిల్లాలో ఇప్పపువ్వుతో పాటు ఇతర ఉత్పత్తుల ప్రాసెసింగ్‌కు మంచి అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు అనువైన ప్రదేశాలు, మార్కెటింగ్ అవకాశాలు, వినియోగదారుల డిమాండ్ తదితర అంశాలపై అధ్యయనం చేసి, కార్యాచరణ రూపొందిస్తామని కమిషనర్‌కు వివరించారు.ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి లెనిన్ వత్సల్ టొప్పో మాట్లాడుతూ, నిరుపేద కుటుంబాలకు జీవనోపాధి అవకాశాలు కల్పించడంలో భాగంగా లబ్ధిదారుల ఆసక్తి, నైపుణ్యాలకు అనుగుణంగా శిక్షణ అందిస్తున్నట్లు వివరించారు. కంప్యూటర్ పరిజ్ఞానం పొందేందుకు ఆసక్తి చూపుతున్న లబ్ధిదారులను గుర్తించి, ఫొటోకాపీ సేవలకే పరిమితం కాకుండా ప్రింటింగ్ రంగంలోనూ ఉపాధి అవకాశాలను అందిపు చ్చుకునేలా ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు.టీజీఐఎల్‌పీ కార్యక్రమం కింద నిరుపేద కుటుంబాలకు అందిస్తున్న ఆహార కిట్లపై లబ్ధిదారులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని వివరించారు. 20కి పైగా రకాల ఆహార పదార్థాలతో కూడిన కిట్లు కుటుంబాలకు సమతుల్య పౌష్టికాహారం అందించేందుకు ఉపయోగపడుతున్నాయని తెలిపారు.మేడారం ప్రముఖ పర్యాటక, ఆధ్యాత్మిక కేంద్రంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో స్థానిక స్వయం సహాయక సంఘాల మహిళలకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు వివరించారు. మేడారం జాతర, సమ్మక్క--సారలమ్మలకు సంబంధించిన స్మారక వస్తువుల తయారీలో శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు. ఫ్రిజ్ మాగ్నెట్లు, వెదురు హస్తకళా వస్తువులు, దేవతల చిత్రాలతో కూడిన టీషర్టులు, టోపీలు, కీచైన్లు, కాఫీ మగ్గులు తదితర వస్తువులను స్థానిక మహిళలతో తయారు చేయిస్తున్నట్లు వివరించారు. వీటి ద్వారా మహిళలకు ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు అదనపు ఆదాయం సమకూరుతుందన్నారు.యువజన శిక్షణ కేంద్రంలో శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, శిక్షణ కేంద్రానికి వచ్చి శిక్షణ



పొందలేని మహిళల కోసం ఇతర మండలాలు, గ్రామాల్లోనే శిక్షణ కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రణాళికలు రూపొందిస్తామని తెలిపారు.ఇప్పపువ్వు ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుపై సంబంధిత అధికారులతో చర్చిస్తామని, ఆహార శుద్ధి పరిశ్రమల ఏర్పాటుకు జిల్లా కలెక్టర్, సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటామని వివరించారు. జిల్లాలో పసుపు ప్రాసెసింగ్‌కు కూడా మంచి అవకాశాలు ఉన్నాయని ఉద్యానవన శాఖ అధికారులు తెలిపారని, అన్ని అవకాశాలను పరిశీలించి జీవనోపాధి కల్పనకు చర్యలు చేపడతామని తెలిపారు.
ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఎం. సంపత్ రావు, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి రవీందర్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

RNI No.TELTEL/2005/16755

ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973
SRAVANTHI Enterprises
OFFSET PRINTERS

We undertake
Printing of
Daily News Papers

హైదరాబాద్ సంపుటి : 22 సంచిక : 143 శనివారం, నవంబర్ 14, 2026 , పేజీలు - 12 వెల : 2/-

అవినీతి గురించి కేటీఆర్ మాట్లాడటం విడ్డూరం

రాహుల్ గాంధీపై కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను తప్పబట్టిన పొన్నం ప్రభాకర్

■ పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఒక్కగ్రూప్-1 నోటిఫికేషన్ కూడా ఇవ్వలేదని విమర్శ

■ కాంగ్రెస్‌కు హామీలు ఇవ్వడమే కాకుండా అమలు చేసే సత్తా ఉందని స్పష్టీకరణ



హైదరాబాద్: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై తెలంగాణ బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. సోషల్ మీడియా వేదిక 'ఎక్స్' ద్వారా స్పందించిన ఆయన, ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ గురించి మాట్లాడే నైతిక అర్హత కేటీఆర్‌కు లేదంటూ ఘాటుగా బదులిచ్చారు. దేశం కోసం ఎన్నో త్యాగాలు చేసిన ఘన చరిత్ర గాంధీ కుటుంబానిదని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాలనలో నిరుద్యోగులను పూర్తిగా విస్మరించిందని పొన్నం ప్రభాకర్ ఆరోపించారు. "పదేళ్లు అధికారంలో

మిగతా 4లో...

రోడ్ల ఆధునికీకరణపై మేధోమథనం

హైటెక్స్ వేదికగా ఇండియన్ రోడ్ కాంగ్రెస్: కోమటిరెడ్డి



హైదరాబాద్ : హైదరాబాద్ వేదికగా ప్రతిష్ఠాత్మక 85వ ఇండియన్ రోడ్ కాంగ్రెస్ (ఐఆర్‌సీ) వార్షిక సదస్సు జరగనుంది. ఈ నెల 19 నుంచి 22వ తేదీ వరకు మాదాపూర్‌లోని హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు

మిగతా 4లో...

నాతో చర్చ తర్వాత మోదీ ఇక ప్రధానిగా ఉండలేరు

■ వ్యవసాయ చట్టాలు, ఓట్ల చోరీ, చైనా అంశాలపై చర్చకు రాహుల్ సిద్ధంగా ఉన్నారని తెలిపారు.

■ పార్లమెంటులో తనకు మాట్లాడే అవకాశం ఇవ్వడం లేదని ఆరోపించారు.



న్యూ ఢిల్లీ : కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి మరోసారి బహిరంగ చర్చకు సవాల్ విసిరారు. తనతో ముఖాముఖి చర్చకు మోదీ అంగీకరిస్తే రాజకీయంగా అనేక అంశాలు బయటపడతాయని, ఆ తర్వాత ఆయన ప్రధానిగా కొనసాగలేరని వ్యాఖ్యానించారు. శుక్రవారం ఇన్‌స్టాగ్రామ్‌లో నిర్వహించిన 'ఆస్క్ మీ' సెషన్‌లో ఓ ప్రశ్నకు సమాధానంగా రాహుల్ ఈ వ్యాఖ్యలు చేశారు. పార్లమెంటులో చర్చకు అవకాశం ఉందని బీజేపీ నేతలు చెబుతున్నప్పటికీ, అక్కడ తనకు మాట్లాడే అవకాశం ఇవ్వడం లేదని ఆయన ఆరోపించారు.వ్యవసాయ చట్టాలు, ఓట్ల చోరీ, చైనా వ్యవహారం, జనరల్ నరవణే రాసిన పుస్తకం, ఎప్‌స్టీన్ వంటి అంశాలపై తన అభిప్రాయాలను వెల్లడించకుండా అడ్డుకున్నారని రాహుల్? ఆరోపించారు. తన మైక్రోఫోన్‌ను కూడా ఆపివేశారని చెప్పారు. పార్లమెంటులో సుదీర్ఘ ప్రసంగాలతో కూడిన చర్చ కాకుండా, ప్రధానితో నేరుగా ముఖాముఖి చర్చ జరగాలని కోరుకుంటున్నట్లు స్పష్టం చేశారు."వ్యవసాయ చట్టాలు, ఓట్ల

మిగతా 4లో...

మన దేశాన్ని అర్థం చేసుకోవడానికి యోగా ఒక ప్రధాన మార్గంగా మారింది

●భారతదేశాన్ని అర్థం చేసుకోవడానికి యోగా ఒక ప్రధాన మార్గంగా మారిందని, అనేక రాజవంశాలు దీనికి పూర్తిగా అంకితమయ్యాయని ప్రధాని మోదీ తెలిపారు.



న్యూ ఢిల్లీ భారత్ తీసుకున్న చొరవ కారణంగా యోగా ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యం పొందిందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. తాను విదేశీ పర్యటనలకు వెళ్లినప్పుడు విందు సమయాల్లో ప్రజలు యోగా గురించే తనతో ఎక్కువగా మాట్లాడతారని ప్రధాని వివరించారు. భారతదేశాన్ని అర్థం చేసుకోవడానికి యోగ ఒక ప్రధాన మార్గంగా మారిందని, అనేక రాజవంశాలు దీనికి పూర్తిగా అంకితమయ్యాయని ఆయన తెలిపారు. కర్ణాటకలోని స్వామి వివేకానంద యోగ అనుసంధాన సంస్థ ప్రధాన కార్యాలయం ప్రశాంతి కుటీరం స్వర్ణోత్సవ వేడుకల్లో ప్రధాని పాల్గొన్నారు. కేరళంలోని తిరువనంతపురంలో ఎస్-వ్యాస ప్రాంగణాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రసంగించిన మోదీ, యోగాకు సంబంధించిన అనేకమంది గురువులకు కర్ణాటక జన్మనిచ్చిందని అన్నారు. దివంగత కన్నడ నటుడు డాక్టర్ రాజ్‌కుమార్ ఒక గొప్ప యోగాసాధకుడని మోదీ గుర్తుచేశారు. "నేను స్వయంగా యోగా సాధకుడిని. యోగా వల్ల ఇలాంటి లాభాలు

మిగతా 4లో...

హైదరాబాద్ నుంచే 40 శాతం ఆదాయం వస్తోంది..

ఇది తీవ్రమైన అసమతుల్యత

హైదరాబాద్ వేదికగా ప్రారంభమైన భారత్ సమ్మిట్ 2026



హైదరాబాద్ : అభివృద్ధి కేంద్రీకృతం కావడం తీవ్ర అసమ తుల్యతకు నిదర్శనమన్న మహేశ్ కుమార్ గౌడ్‌ఆదిలాబాద్, ములుగు, నారాయణపేట వంటి జిల్లాల్లో పరిశ్రమలు నెలకొల్పాలని పిలుపుతెలంగాణ రాష్ట్రం ఏర్పడిందే సమాన అభివృద్ధి, ఉపాధి అవకాశాల కోసమని, కానీ ప్రస్తుతం రాష్ట్ర ఆదాయంలో సుమారు 40 శాతం


మిగతా 4లో...

తెలంగాణకు పెట్టుబడులు ఆహ్వానించడమే భారత్ సమిట్ లక్ష్యం

■ తెలంగాణకు పెట్టుబడులు ఆహ్వానించడమే భారత్ సమిట్ లక్ష్యమని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

■ భారత్ సమిట్‌ను విపక్షాలు గుడ్డిగా వ్యతిరేకిస్తున్నాయని మండిపడ్డారు.

■ బీఆర్ఎస్, బీజేపీలపై సీఎం ఫైర్



హైదరాబాద్: బీఆర్ఎస్, బీజేపీ నేతలు కూడబలుక్కొని రాజకీయ ప్రయోజనాల కోసం భారత్ సమిట్‌పై తప్పుడు ప్రచారం చేస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మండిపడ్డారు. తెలంగాణ బ్రాండ్‌ను ఆవిష్కరించే సమిట్‌పై నిధులు దుర్వినియోగం పేరుతో అర్థరహిత ఆరోపణలు చేస్తున్నారని ఆక్షేపించారు. కాంగ్రెస్ సీనియర్ నేత సల్మాన్ ఖుర్షీద్, ముఖ్యనేతలు, రాష్ట్ర మంత్రులతో కలిసి సీఎం మీడియా సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ సర్కార్ జనహితమైన ఏ కార్యక్రమాన్ని చేపట్టినా తెలంగాణ ప్రయోజనాలకు విఘాతం కలిగించేలా వ్యవహరిస్తున్నారని రేవంత్ రెడ్డి విమర్శించారు. ప్రధాని మోదీ ఏంచేసినా ఒప్పు, రాహుల్‌గాంధీ ఏం చేసినా తప్పు అన్నట్లుగా వ్యవహరించడం సరికాద న్నారు.రాష్ట్రప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న భారత్ సమిట్‌పై బీఆర్ఎస్, బీజేపీ నేతలు చేస్తున్న విమర్శలను ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి తీవ్రస్థాయిలో తప్పుఎ ట్టారు. పాత్రికేయులకు వీసాలు నిరాకరిం చడం, కొందరు ప్రజాప్రతినిధులను రాకుండా అడ్డుకోవడం ద్వారా కేంద్రం ప్రభుత్వం సమిట్‌కు అడ్డంకులు సృష్టించిందని

మిగతా 4లో...

హైదరాబాద్‌ను మించేలా అమరావతిని నిర్మిస్తాం

●గతంలో హైదరాబాద్‌ను ఐటీ హబ్‌గా అభివృద్ధి చేశామని, ఇప్పుడు దాన్ని మించేలా నవ్యాంధ్ర రాజధాని అమరావతిని నిర్మిస్తామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.



అమరావతి: "సమర్థ, సుస్థిర నాయకత్వం ఉంటే ఎలాంటి అద్భుతాలైనా సృష్టించవచ్చు. ప్రజలకు మంచి చేస్తే వారే మనల్ని ఆశీర్వదిస్తారు. ప్రస్తుతం రాష్ట్రంలో నెలకొన్న సానుకూల వాతావరణం వల్లే పారిశ్రామికవేత్తల్లో నమ్మకం ఏర్పడి పెట్టుబడులతో

మిగతా 4లో...

కూకట్‌పల్లి ట్రక్ పార్క్ భూములు అమ్ముతుంటే చూస్తూ ఊరుకోం

■ కూకట్‌పల్లి ట్రక్ పార్క్ భూముల వేలానికి వ్యతిరేకంగా బీఆర్ఎస్ ధర్నా

■ 3.15 ఎకరాల స్థలం వేలాన్ని నిరసిస్తూ స్థానికులతో కలిసి ఆందోళన

■ ధర్నాలో పాల్గొన్న హరీశ్ రావు, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు

■ నిరసనకు మద్దతు ప్రకటించిన వామపక్ష పార్టీలు



హైదరాబాద్: హైదరాబాద్‌లోని కూకట్‌పల్లి ట్రక్ పార్క్ భూములను వేలం వేయాలన్న రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించాయి. మాజీ మంత్రి, బీఆర్ఎస్ఎల్పీ ఉపనేత హరీశ్ రావు ఆధ్వర్యంలో జరిగిన

మిగతా 4లో...

కేసీఆర్ ఫామ్‌హౌస్‌కు నీటి మళ్లింపుపై విచారణ జరపాలి

■ ఫామ్‌హౌస్‌కు కెనాల్ ఉందా? లేదా? అనేఅంశంపైబీఆర్ఎస్‌స్పష్టతనివ్వాలన్నకవిత

■ గత బీఆర్ఎస్ ప్రభుత్వ అవినీతితో తనకు ఎలాంటి సంబంధం లేదని వ్యాఖ్య

■ సిద్ధిపేటలో బీఆర్ఎస్ కార్యాలయానికి భూమిపూజ చేసిన కవిత దంపతులు



హైదరాబాద్: బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఫామ్‌హౌస్‌కు నీటి మళ్లింపు వ్యవహారంపై సమగ్ర దర్యాప్తు జరపాలని తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) అధ్యక్షురాలు కవిత డిమాండ్ చేశారు. ఈరోజు సిద్దిపేట జిల్లా పర్యటనకు వచ్చిన కవిత, తన భర్తతో కలిసి పార్టీ నూతన కార్యా లయ నిర్మాణానికి భూమిపూజ నిర్వ హించారు. ఈ కార్యక్రమం అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ కేసీఆర్ ఫామ్‌హౌస్‌పై సంచలన వ్యాఖ్యలు చేశారు.కేసీఆర్ ఫామ్‌హౌస్‌కు ప్రత్యేకంగా కెనాల్ ఉందా లేదా అనే విషయాన్ని బీఆర్ఎస్ పార్టీ స్పష్టం చేయాలని కవిత ప్రశ్నించారు. మౌనంగా ఉన్నంత మాత్రాన నిజాలు అబద్ధాలు కావని ఆమె పేర్కొన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అవినీతితో తనకు ఎలాంటి సంబంధం

మిగతా 4లో...

రాహుల్ గాంధీ హైదరాబాద్ పర్యటనపై కేటీఆర్ తీవ్ర విమర్శలు



హైదరాబాద్:

హైదరాబాద్‌లో జరిగే 'భారత్ సమ్మిట్ 2026'లో పాల్గొనేందుకు వస్తున్న కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పర్యటనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. 'ఎక్స్' వేదికగా రాహుల్ గాంధీకి పలు సూటి ప్రశ్నలు సంధిస్తూ విమర్శలు గుప్పించారు.ఉద్యోగాల కోసం పోరాడుతున్న నిరుద్యోగ యువతపై కాంగ్రెస్ పోలీసులు దాడులు చేసినప్పుడు రాహుల్ ఎక్కడున్నారని కేటీఆర్ నిలదీశారు. లగచర్లలో గిరిజన మహిళలపై దాడులు జరిగినప్పుడు, హైడ్రా బుల్డోజర్లతో సామాన్యుల ఇళ్లను కూల్చివేస్తుంటే రాహుల్ ఢిల్లీలో నిద్రపోతున్నారా? అని ప్రశ్నించారు. కంచ గచ్చిబౌలి హెచ్‌సీయూ భూముల్లో వేలాది చెట్లను నరికివేయడం, 10 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను

మిగతా 4లో...

సంపాదకీయం



ప్రజలకు ముప్పుగా మారనున్న

సియాంగ్ ప్రాజెక్టు!

- అభివృద్ధి పేరుతో ఆదివాసీల నిర్వాసితం.. పర్యావరణానికి పెను ప్రమాదం

అభివృద్ధి అనేది ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచాలి. వారి ఆర్థిక, సామాజిక స్థితిగతులను బలోపేతం చేయాలి. కానీ అభివృద్ధి పేరుతో తరతరాలుగా ఒక ప్రాంతంలో నివసిస్తున్న ప్రజలను వారి నివాసాల నుంచి బలవంతంగా తరలించడం, ప్రకృతి వనరులను ధ్వంసం చేయడం, పర్యావరణ సమతుల్యతను దెబ్బతీయడం ఎంతవరకు సమంజసం? ప్రస్తుతం అరుణాచల్‌ప్రదేశ్‌లో నిర్మించ తలపెట్టిన సియాంగ్ అప్పర్ మల్టీపర్పస్ ప్రాజెక్టు చుట్టూ నెలకొన్న వివాదం ఇలాంటి అనేక ప్రశ్నలను లేవనెత్తుతోంది. దేశంలోనే అతిపెద్ద బహుళార్థ సాధక జలవిద్యుత్ ప్రాజెక్టుగా ప్రతిపాదించిన ఈ నిర్మాణం వల్ల వేలాది మంది ఆదివాసీల జీవనాధారాలు దెబ్బతినడంతో పాటు పర్యావరణానికి తీవ్ర ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.అరుణాచల్‌ప్రదేశ్‌లోని సియాంగ్ నదిపై నిర్మించ తలపెట్టిన ఈ భారీ ప్రాజెక్టుకు వ్యతిరేకంగా స్థానిక ఆదివాసీ ప్రజలు అనేక సంవత్సరాలుగా ఉద్యమిస్తున్నారు. ఆది, గాలో, నియిషి, ఇదు, మిష్మి తదితర తెగలకు చెందిన ప్రజలు ఈ ప్రాంతంలో ఎక్కువగా నివసిస్తున్నారు. సియాంగ్ ఇండిజినియస్ ఫార్మర్స్ ఫోరం, ఆది బానీ కేబాంగ్ యునైటెడ్, ఆది గాలో వెల్ఫేర్ సొసైటీ, విద్యార్థి సంఘాలు, స్థానిక ప్రజా సంఘాలు ఈ ప్రాజెక్టును తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. ప్రాజెక్టు నిర్మాణం వల్ల సుమారు 1.25 లక్షల నుంచి 1.50 లక్షల మంది ఆదివాసీలు నిర్వాసితులయ్యే ప్రమాదం ఉందని అంచనాలు చెబుతున్నాయి. 27 గ్రామాలు నేరుగా ముంపునకు గురికాగా, మరో 56 గ్రామాలపై ప్రభావం పడే అవకాశం ఉంది. అప్పర్ సియాంగ్ జిల్లా కేంద్రం యింగ్‌కియాంగ్ కూడా ముంపు ప్రమాదాన్ని ఎదుర్కొంటుందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఒక ప్రాంతం అంటే కేవలం భూమి, ఇళ్లు, చెట్లు మాత్రమే కాదు. అక్కడి ప్రజల చరిత్ర, సంస్కృతి, సంప్రదాయాలు, ఆచారాలు, జీవన విధానం, నమ్మకాలు అన్నీ ఆ నేలతో ముడిపడి ఉంటాయి. తరతరాలుగా నివసిస్తున్న ఆదివాసీలకు అడవులు, నదులు, కొండలు కేవలం ప్రకృతి వనరులు కావు. అవే వారి జీవనాధారాలు, ఆహార భద్రతకు ఆధారాలు, సాంస్కృతిక వారసత్వానికి ప్రతీకలు. వ్యవసాయ భూములు, పండ్ల తోటలు, అడవులపై ఆధారపడిన జీవన విధానం ఒక్కసారిగా మారిపోతే ఆ ప్రజలు ఎదుర్కొనే సమస్యలు అనేకం. పరిహారం పేరుతో కొంత డబ్బు అందించినంత మాత్రాన వారి తరతరాల అనుబంధాన్ని తిరిగి తీసుకురాలేం. పునరావాసం కల్పించినా పాత జీవన విధానాన్ని పునరుద్ధరించడం అంత సులభం కాదు.సియాంగ్ ప్రాజెక్టు ప్రతిపాదన 2008 ప్రాంతంలోనే తెరపైకి వచ్చింది. అప్పటి నుంచి వివిధ దశల్లో ఈ ప్రాజెక్టు నిర్మాణంపై చర్చలు కొనసాగుతున్నాయి. అనంతరం 11,200 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యంతో దేశంలోనే అతిపెద్ద బహుళార్థ సాధక జలవిద్యుత్ ప్రాజెక్టుగా రూపుదిద్దుకుంది. అయితే 2017 నుంచి స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున నిరసనలు ప్రారంభించారు. ప్రాజెక్టుకు సంబంధించిన సర్వేలను కూడా అడ్డుకున్నారు. ప్రజల ఆందోళనల నేపథ్యంలో కొంతకాలం నిర్మాణ ప్రక్రియ నిలిచిపోయినప్పటికీ, ప్రభుత్వం ప్రాజెక్టును పూర్తిగా విరమించుకోలేదు.ఈ ప్రాజెక్టు విషయంలో చైనా అంశాన్ని కూడా కేంద్ర ప్రభుత్వం ప్రస్తావిస్తోంది. టిబెట్ ప్రాంతంలో యార్లుంగ్ సాంగ్‌పోగా పిలిచే నది భారతదేశంలోకి ప్రవేశించిన తర్వాత సియాంగ్‌గా మారుతుంది. 2020లో చైనా ప్రభుత్వం ఈ నదిపై మెడోగ్ ప్రాంతంలో సుమారు 60 వేల మెగావాట్ల భారీ జలవిద్యుత్ ప్రాజెక్టును నిర్మించాలనే ప్రతిపాదన తీసుకురావడంతో భారతదేశంలోనూ ఆందోళనలు మొదలయ్యాయి. చైనా నిర్మించే ప్రాజెక్టు వల్ల భవిష్యత్తులో నీటి ప్రవాహంపై ప్రభావం పడవచ్చని, వరదల ప్రమాదం ఏర్పడవచ్చని భద్రతాపరమైన అంశాలు తెరపైకి వచ్చాయి. ఈ నేపథ్యంలో సియాంగ్‌పై భారీ ప్రాజెక్టు నిర్మాణాన్ని కేంద్రం మరోసారి వేగవంతం చేయాలని భావిస్తోంది. అయితే జాతీయ భద్రత పేరుతో స్థానిక ప్రజల హక్కులు, పర్యావరణ పరిరక్షణ అంశాలను విస్మరించడం సరికాదు.2022 ఏప్రిల్‌లో కేంద్ర ప్రభుత్వం నేషనల్ హైడ్రో ఎలక్ట్రిక్ పవర్ కార్పొరేషన్ ద్వారా ప్రాజెక్టుకు సంబంధించిన సాంకేతిక, ఆర్థిక, సామాజిక సాధ్యాసాధ్యాలను పరిశీలించేందుకు సర్వే చేపట్టింది. ఈ సర్వే ప్రక్రియలో పారదర్శకత లేదని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. సర్వే ప్రాంతాల్లో కేంద్ర సాయుధ బలగాలను పెద్ద సంఖ్యలో మోహరించడం, ప్రజలపై ఒత్తిడి తెచ్చి అవగాహన ఒప్పందాలు చేసుకోవడం వంటి పరిణామాలు అనుమానాలకు తావిచ్చాయి. అభివృద్ధి ప్రాజెక్టుల విషయంలో స్థానిక ప్రజల అభిప్రాయాలను తెలుసుకోవడం, వారి అంగీకారాన్ని పొందడం ప్రజాస్వామ్య ప్రభుత్వాల బాధ్యత. కానీ ప్రజల నిరసనలను పట్టించుకోకుండా, బలగాలను మోహరించి సర్వేలు నిర్వహించడం ప్రజల్లో ప్రభుత్వంపై మరింత వ్యతిరేకతను పెంచుతుంది.ఇటీవల ఈ వ్యతిరేకత తీవ్రరూపం దాల్చింది. అక్టోబర్ 23న ప్రాజెక్టు వ్యతిరేక సంఘాలు అరుణాచల్‌ప్రదేశ్‌లో 12 గంటల బంద్‌కు పిలుపునిచ్చాయి. ఈస్ట్ సియాంగ్ జిల్లాలోని పాసీఘాట్‌లో ఆందోళనలు హింసాత్మకంగా మారాయి. ఎన్‌హెచ్‌పీసీ కార్యాలయం, పోలీస్ స్టేషన్, ప్రజాప్రతినిధుల నివాసాలపై దాడులు, నిప్పంటించిన ఘటనలు చోటుచేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. అయితే ప్రశాంతంగా నిరసనలు నిర్వహిస్తున్న తమ ఉద్యమంలోకి గుర్తుతెలియని వ్యక్తులు చొరబడి విధ్వంసానికి పాల్పడ్డారని, ఆ ఘటనలను సాకుగా చూపి తమ ఉద్యమాన్ని అణచివేస్తున్నారని నిరసనకారులు ఆరోపిస్తున్నారు. ఈ పరిణామాలపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తేవాలి. ప్రజల నిరసనలకు హింసను జోడించడం సమస్యను మరింత జటిలం చేస్తుంది.అక్టోబర్ 31న ఢిల్లీలోని అరుణాచల్ భవన్ ఎదుట యూత్ ఫర్ చేంజ్ తదితర సంస్థలు నిర్వహించిన నిరసనల సందర్భంగా పోలీసులు బలప్రయోగానికి దిగారని, మహిళలపై దాడులు జరిగాయని ఆరోపణలు వచ్చాయి. నవంబర్ 2న 36 గంటల బంద్ కూడా నిర్వహించారు. మరోవైపు ఉద్యమకారులపై చట్టవ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం (ఉపా) కింద కేసులు నమోదు చేయడం, అరెస్టులు చేయడం వంటి చర్యలు స్థానిక ప్రజల్లో ఆగ్రహాన్ని పెంచుతున్నాయి. నిరసనకారులపై కేసులు పెట్టడం, వారిని నిర్బంధించడం ద్వారా సమస్యకు పరిష్కారం లభించదు. ప్రజల అభ్యంతరాలను వినడం, వారి సమస్యలకు సమాధానాలు ఇవ్వడం ద్వారానే విశ్వాసాన్ని తిరిగి పొందగలుగుతారు.అత్యంత ఆందోళన కలిగించే అంశం ఈ ప్రాంత పర్యావరణ పరిస్థితులు. సియాంగ్ నదీ పరివాహక ప్రాంతం తూర్పు హిమాలయాల్లోని అత్యంత సున్నితమైన జీవవైవిధ్య ప్రాంతాల్లో ఒకటి. విస్తారమైన అడవులు, అరుదైన వృక్షజాలం, జంతుజాలం, అనేక నదీ వ్యవస్థలు ఈ ప్రాంతంలో ఉన్నాయి. ఈ ప్రాంతం భూకంపాలకు కూడా అత్యంత సున్నితమైనది. హిమాలయాల్లో మంచు కరగడం, కొండచరియలు విరిగిపడటం, ఆకస్మిక వరదలు సంభవించడం వంటి ప్రకృతి వైపరీత్యాల ముప్పు కూడా ఉంది. ఇలాంటి ప్రాంతంలో భారీ జలాశయాన్ని నిర్మించడం వల్ల భవిష్యత్తులో ఎలాంటి పరిణామాలు ఎదురవుతాయో శాస్త్రీయంగా అంచనా వేయాలి. కేవలం విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం, ప్రాజెక్టు ద్వారా వచ్చే ఆదాయం ఆధారంగా నిర్ణయాలు తీసుకోవడం ప్రమాదకరం.

(మొదటి పేజీ తరువాయి)

అవినీతి గురించి కేటీఆర్

ఉండి ఒక్క గ్రూప్-1 నోటిఫికేషన్ అయినా ఇచ్చారా?" అంటూ కేటీఆర్‌పై మండిపడ్డారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే గ్రూప్-1 నోటిఫికేషన్ ఇవ్వడమే కాకుండా, పకడ్బందీగా పరీక్షలు కూడా నిర్వహించిందని వివరించారు. కాంగ్రెస్‌కు హామీలు ఇవ్వడమే కాదు.. వాటిని అమలు చేసే సత్తా కూడా ఉందని స్పష్టం చేశారు.అవినీతి గురించి కేటీఆర్ మాట్లాడటం వింతగా ఉందని మంత్రి ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన ఫార్ములా ఈ రేస్ వ్యవహారం, కాళేశ్వరం ప్రాజెక్టు, విద్యుత్ కొనుగోళ్లు, అసైన్డ్ భూముల కేటాయింపుల్లో జరిగిన అక్రమాలకు కేటీఆర్ బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. నేరెళ్లలో దళితులపై దాడులు, ఖమ్మంలో రైతులకు సంకెళ్లు వేయడం, మల్లన్నసాగర్ నిర్వాసితులపై లాఠీఛార్జ్ వంటి ఘటనలు బీఆర్ఎస్ పాలన వైఫల్యాలకు నిదర్శనాలని మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శించారు.

మన దేశాన్ని అర్థం చేసుకోవడానికి యోగా

ఉంటాయని నేను వారికి వివరించినప్పుడు, వారు ఎన్నో ప్రశ్నలు అడుగుతుంటారు. ప్రపంచంలోని ఎంతోమంది అగ్రనేతలను నేను చూశాను. 'నా భార్య ఏడాదికి ఒకసారి భారత్ వెళ్తుంది, యోగా నేర్చుకుంటుంది, ఇక్కడికి వచ్చి నేర్పిస్తుంది' అని కొందరు చెప్తారు. 'నా కుమార్తె యోగా నేర్చుకుంటోంది, యోగా కోసమే తనను తాను అంకితం చేసుకుంది' అని మరికొందరు చెబుతుంటారు. ప్రపంచంలోని పెద్ద దేశాధినేతల కుటుంబాల్లో ఎవరో ఒకరు కచ్చితంగా యోగాతో మమేకమై కనిపిస్తున్నారు. ఖతార్ రాజకుటుంబం కావచ్చు లేదా ఇతర రాజకుటుంబాలు కావచ్చు. యోగా పట్ల పూర్తిగా అంకితభావంతో ఉన్నాయి. భారతదేశం ప్రపంచవ్యాప్తంగా ఎంతగా విస్తరించిందో యోగా చూపిస్తుంది. ప్రపంచం భారతదేశాన్ని తెలుసుకోవడానికి యోగా ఒక ముఖద్వారంగా మారిందని అనిపిస్తుంది. యోగాను ప్రోత్సహించిన ఎందరో వ్యక్తులను సేవలను గుర్తించి, వారి ప్రతిష్టను మరింత పెంచుతూ పద్మశ్రీ పురస్కారంతో సత్కరించింది."

---నరేంద్ర మోదీ, ప్రధాన మంత్రి

భారతదేశ ప్రాచీన జ్ఞానాన్ని, ఆధునిక పరిశోధనలను యావత్ మానవాళితో పంచుకోవాలని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. ఇ-ఆయుష్ వీసా సహాయంతో భారతదేశపు సంప్రదాయ వైద్యం ప్రజలకు సులభంగా అందుబాటులోకి రావడం, ఆయుష్ ఉత్పత్తుల ఎగుమతులు పెరగడం, యోగా ప్రభావం ప్రపంచవ్యాప్తంగా విస్తరించిందని అన్నారు. "ఆయుర్వేదం, ఆయుర్వేద ఆధారిత పేటెంట్లకు సంబంధించిన పరిశోధనలను మేము ప్రోత్సహించాం. దాని ఫలితాలను కూడా ఈ రోజు మనం చూస్తున్నాం. భారతదేశం నుంచి ఆయుష్, మూలికా ఉత్పత్తుల ఎగుమతులు క్రమంగా పెరుగుతున్నాయి. విదేశాల నుంచి చికిత్స కోసం భారతదేశానికి వచ్చే ప్రజలకు సులభతరం చేస్తూ ప్రభుత్వం ఇ-ఆయుష్ వీసా సౌకర్యాన్ని ప్రారంభించింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌ఓ) గ్లోబల్ ట్రెడిషనల్ మెడిసిన్ సెంటర్‌ను జామ్‌నగర్‌లో ఏర్పాటైంది" అని ప్రధాని మోదీ అన్నారు.

"స్వామి వివేకానంద వంటి మహనీయుల నుంచి పొందిన స్ఫూర్తి 'ప్రశాంతి కుటీరం' వంటి సంస్థల స్థాపనకు దారితీసింది. ఇక్కడ యోగాను సామాన్య ప్రజల్లోకి తీసుకెళ్లే ఉద్యమం ప్రారంభం కావడమే కాకుండా, ఆధునిక విజ్ఞాన శాస్త్ర ప్రమాణాలకు అనుగుణంగా కఠినమైన పరీక్షలతో కూడిన పరిశోధనలు కూడా జరిగాయి. ఒత్తిడి, జీవనశైలి సంబంధిత వ్యాధులకు సంబంధించిన సవాళ్లను పరిష్కరించే దిశగా ఇక్కడ జరిగిన పరిశోధనలు ప్రపంచం మొత్తానికి ఎంతో మేలు చేశాయి. ఒక దేశాన్ని విజయ శిఖరాలకు చేర్చాలంటే అంకితభావం, సామర్థ్యం, ??క్రమశిక్షణ కలిగిన పౌరులు అవసరమని హెచ్.వి. శేషాద్రి గుర్తించారు. అటువంటి వ్యక్తులను తీర్చిదిద్దడానికే ఆయన తన జీవితాన్ని ధారపోశారు. వ్యక్తి వికాసం ద్వారా దేశ నిర్మాణం అవుతుందని భావించిన ఆయన తన జీవితాన్ని అంకితం చేశారు." అని అన్నారు.

బెంగళూరులో నమ్మ మెట్రో పింక్ లైన్‌ను ప్రారంభించిన ప్రధాని మోదీ

అనంతరం బెంగళూరు వాసులు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న మెట్రో పింక్ లైన్‌ను ప్రధాని మోదీ ప్రారంభించారు. కాలేన అగ్రహార నుంచి తావరెకెరె వరకు దాదాపు 3 వేల 470 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన ఈ మార్గాన్ని ప్రధాని జాతికి అంకితం చేశారు. కర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌తో కలిసి జెండా ఊపి ఈ మెట్రో సేవలను ప్రధాని లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కర్ణాటక గవర్నర్ సుధా యాదవ్, ఎంపీ తేజస్వీ సూర్య, మంత్రి కేబీ గౌడ తదితరులు పాల్గొన్నారు. ప్రధాని మోదీ స్వయంగా టికెట్ కొనుగోలు చేసి, డీకే శివకుమార్‌తో కలసి మెట్రో రైలులో ప్రయాణించారు.

హైదరాబాద్‌ను మించేలా

ముందుకొస్తున్నారు" అని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. విశాఖపట్నంలో జరుగుతున్న 31వ సీఐఐ భాగస్వామ్య సదస్సులో సీఎం చంద్రబాబు మాట్లాడారు.

గతంలో హైదరాబాద్‌ను ఐటీ హబ్‌గా అభివృద్ధి చేశామని, ఇప్పుడు దాన్ని మించేలా నవ్యాంధ్ర రాజధాని అమరావతిని నిర్మిస్తామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. "ప్రపంచంలోనే ప్రత్యేక నగరంగా అత్యాధునిక రహదారులు, ప్రభుత్వ భవనాలు, పర్యావరణ హిత (గ్రీన్ గ్రోత్) నిర్మాణాలతో అమరావతి రూపుదిద్దుకుంటోంది. 2027 ఫిబ్రవరి 3న అమరావతి నుంచి దేశంలోనే తొలి క్వాంటమ్ కంప్యూటర్‌ను ఆవిష్కరించబోతున్నాం. దేశానికి అవసరమైన క్వాంటమ్ కంప్యూటర్లను ఇక్కడి నుంచే ఉత్పత్తి చేస్తాం" అని వెల్లడించారు. మరోవైపు, విశాఖపట్నాన్ని ఏఐ డేటా సెంటర్ హబ్‌గా తీర్చిదిద్దుతామని, 2028 నాటికి విశాఖలో గూగుల్ ఏఐ డేటా సెంటర్ ప్రారంభమవుతుందని తెలిపారు. రాష్ట్రంలో డేటా సెంటర్ల ఏర్పాటుకు ఎలాంటి ఆటంకాలు లేవని, సోలార్ విద్యుత్ వినియోగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు.పీ4 నినాదంతో పేదరిక నిర్మూలన: సమాజంలో పెరుగుతున్న ఆర్థిక అసమానతలను తగ్గించేందుకు 'పీ3' (పబ్లిక్, ప్రైవేట్, పార్టనర్‌షిప్) నుంచి 'పీ4' కార్యక్రమానికి శ్రీకారం చుట్టం అని సీఎం చంద్రబాబు వివరించారు. కేవలం కుటుంబానికే పరిమితం కాకుండా సమాజానికి ఉపయోగపడాలన్నారు. పేదల బాగు కోసం 'మార్గదర్శి – బంగారు కుటుంబం' నినాదం తీసుకు వచ్చామన్నారు. అట్టడుగున ఉన్న పేదలకు సంపన్న కుటుంబాలు తోడ్పాటు అందించాలని అన్నారు. 'హెల్తీ, వెల్తీ, హ్యాపీ' ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఓపీ జిందాల్ యూనివర్సిటీ నివేదిక ప్రకారం తలసరి ఆదాయంలో రాష్ట్రం 13వ స్థానంలో ఉన్నప్పటికీ, జీవన ప్రమాణాల్లో దేశంలో రెండో స్థానంలో నిలిచిందని చంద్రబాబు వివరించారు.

బిల్‌గేట్స్‌తో నాటి జ్ఞాపకాలు: సాంకేతిక మార్పులను అందిపుచ్చుకోవడంలో నైపుణ్యం కలిగిన భారత యువత ముందుందని, ప్రపంచంలోని దిగ్గజ ఐటీ కంపెనీలకు భారత సంతతి వ్యక్తులే నాయకత్వం వహిస్తుండటం గర్వకారణమని చంద్రబాబు అన్నారు. ఏఐ రాకతో ఉద్యోగాలు పోతాయన్న భయాలు అక్కర్లేదని, అది మరిన్ని కొత్త ప్రత్యామ్నాయాలను సృష్టిస్తోందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు బిల్‌గేట్స్‌తో తన పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. "గతంలో రాజకీయ నాయకులతో మాట్లాడటానికి బిల్‌గేట్స్ ఆసక్తి చూపేవారు కాదు. వారాల తరబడి ప్రయత్నించగా, కేవలం 10 నిమిషాలు సమయం ఇచ్చారు. కానీ, నాతో 45 నిమిషాల పాటు మాట్లాడారు. హైదరాబాద్‌లో మైక్రోసాఫ్ట్ కేంద్రం ఏర్పాటుకు ఒప్పుకున్నారు.. గేమ్‌ఛేంజర్‌గా మారింది" అని చంద్రబాబు వివరించారు.

కూకట్‌పల్లి ట్రక్ పార్క్ భూములు అమ్ముతుంటే

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, స్థానికులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ నిరసనకు సీపీఐ, సీపీఎం పార్టీలు కూడా మద్దతు ప్రకటించాయి.

కూకట్‌పల్లిలో ప్రజావసరాల కోసం కేటాయించిన 3.15 ఎకరాల ట్రక్ పార్క్ స్థలాన్ని ఈ నెల 27న ప్రభుత్వం వేలం వేసేందుకు సన్నాహాలు చేస్తుండటంతో ఈ నిరసన మొదలైంది. ఎమ్మెల్యేలు మాధవరం కృష్ణారావు, కేపీ వివేకానందలతో కలిసి హరీశ్ రావు ట్రక్ పార్క్ స్థలాన్ని పరిశీలించి, స్థానిక ప్రజలతో మాట్లాడారు. భూముల వేలాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ అడ్డుకుంటామని వారికి భరోసా ఇచ్చారు.

ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. "ట్రక్ పార్క్ భూములు అమ్మితే ఊరుకోం. భూములు అమ్మడమే ప్రభుత్వ పనా? ఎక్కడ భూమి కనబడినా అమ్ముడేనా? రేవంత్ రెడ్డి పాలన కాకుండా.. రియల్ ఎస్టేట్ దందా చేస్తున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఇంచు భూమి కూడా అమ్మబోమని చెప్పారు. ఇప్పుడు భూములు అమ్మడమే పనిగా పెట్టుకున్నారు. కాప్రా, అమీన్‌పూర్‌లలో కూడా ప్రభుత్వ స్థలాలను విక్రయిస్తున్నారు" అని ఆయన మండిపడ్డారు.

గతంలో 2013లోనూ ఇదే భూమిని విక్రయించేందుకు ప్రయత్నించినప్పుడు రాజకీయ పక్షాలన్నీ ఏకమై అడ్డుకున్నాయని నేతలు పేర్కొన్నారు. ప్రజలకు ఉపయోగపడే స్థలాలను వ్యాపార ప్రయోజనాల కోసం అమ్మడం సరికాదని, ప్రభుత్వం వెంటనే ఈ వేలాన్ని విరమించుకోవాలని నేతలు డిమాండ్ చేశారు.

కేసీఆర్ ఫామ్‌హౌస్‌కు నీటి మళ్లింపుపై

లేదని ఈ సందర్భంగా ఆమె తేల్చిచెప్పారు. ప్రజల తరఫున తప్పులను ఎత్తిచూపుతూ ప్రశ్నిస్తుంటే, తనపై ఎదురుదాడి చేయడం సరైంది కాదన్నారు.తన వ్యక్తిగత ఆస్తులకు సంబంధించి వస్తున్న విమర్శలపై స్పందిస్తూ కవిత తీవ్రస్థాయిలో సవాల్ విసిరారు. "నేను.. నా అఫిడవిట్‌లో చూపినదానికంటే ఒక్క రూపాయి ఎక్కువ ఉన్నా.. ప్రజలకు రాసిస్తా" అని ఆమె స్పష్టం చేశారు.

రాహుల్ గాంధీ హైదరాబాద్ పర్యటనపై

కాంగ్రెస్‌లోకి చేర్చుకోవడం, అసెంబ్లీ వద్ద బీఆర్ఎస్ మహిళా ప్రజాప్రతినిధులపై జరిగిన దాడి ఘటనలపై రాహుల్ ఎందుకు నోరు మెదపలేదని నిలదీశారు. తెలంగాణ ప్రజల సొమ్ము దాదాపు రూ. 100 కోట్లతో ఈ ప్రచార ఆర్భాటం చేస్తున్నారని ఆరోపించారు.

తెలంగాణకు పెట్టుబడులు

రేవంత్ ఆరోపించారు. బీఆర్ఎస్, బీజేపీ కూడబలుక్కొని అర్థరహిత ఆరోపణలతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నాయని ఆక్షేపించారు. ఏ ప్రజాప్రయోజన కార్యక్రమాన్ని చేపట్టినా గుడ్డిగా వ్యతిరేకించడమే పనిగా పెట్టుకున్నాయని సీఎం మండిపడ్డారు.

గిగ్ వర్కర్లకు ఉద్యోగ భద్రత కల్పించే పాలసీని ఆవిష్కరించేందుకు రాహుల్‌గాంధీ హైదరాబాద్ వస్తుంటే బీజేపీ నేతలకు ఉన్న అభ్యంతరం ఏంటని సీఎం ప్రశ్నించారు. భారత్ సమిట్ ప్రతినిధులు తెలంగాణ బ్రాండ్ అంబాసిడర్లుగా మారతారని సీఎం రేవంత్‌రెడ్డి ఆకాంక్షించారు."ప్రజా ప్రయోజన కార్యక్రమాలు చేపట్టినా బీఆర్ఎస్?, బీజేపీలు వ్యతిరేకిస్తున్నారు. మోదీ ఏది చేసినా కరెక్టే, రాహుల్‌గాంధీ ఏది చేసినా తప్పు అనేలా వ్యవహరిస్తున్నారు. మూసీ ప్రక్షాళన, మెట్రో విస్తరణ, ఆర్ఆర్ఆర్, రేడియల్ రోడ్లను వ్యతిరేకించారు. బీజేపీ, బీఆర్ఎస్ నేతలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారు. గిగ్ వర్కర్ల పాలసీని రేపటి నుంచి అమలు చేయాలని నిర్ణయం తీసుకున్నాం. గిగ్ వర్కర్ల సమక్షంలో పాలసీ అంకితం చేయాలని రాహుల్‌ను ఆహ్వానించాం. రాహుల్‌గాంధీ భారత్ సమిట్ ముగింపు సందేశం ఇస్తారు" - రేవంత్?రెడ్డి, రాష్ట్ర ముఖ్యమంత్రి

3 ట్రిలియన్ల డాలర్ల ఎకానమీయే లక్ష్యం

తెలంగాణ విధానాల వివరణ, ప్రజాస్వామ్య విలువలు కాపాడేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు సీఎం రేవంత్? స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యాన్ని పెంపొందించే చర్చల ద్వారా సమస్యలకు పరిష్కారం చూపిస్తున్నామన్నారు. 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా తీర్చిదిద్దడమే లక్ష్యమని వెల్లడించారు.

హైదరాబాద్ నుంచే 40 శాతం ఆదాయం వస్తోంది..

కేవలం హైదరాబాద్ నగరం నుంచే వస్తుండటం తీవ్రమైన అసమతుల్యతకు నిదర్శనమని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. హైదరాబాద్‌లో ఈరోజు ప్రారంభమైన 'భారత్ సమ్మిట్-2026' సదస్సులో భాగంగా నిర్వహించిన 'తెలంగాణ రైజింగ్ - ఎకనామిక్ జస్టిస్' చర్చాగోష్ఠిలో ఆయన పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా మహేశ్ గౌడ్ మాట్లాడుతూ... తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేరాలంటే అభివృద్ధి కేవలం రాజధాని నగరానికే పరిమితం కాకుండా రాష్ట్రంలోని మారుమూల ప్రాంతాలకు కూడా విస్తరించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. ఆదిలాబాద్, ములుగు, నారాయణపేట వంటి వెనుకబడిన జిల్లాల్లోనూ పరిశ్రమలు భారీగా ఏర్పాటు కావాలని, అప్పుడే సమగ్ర ఆర్థిక న్యాయం జరుగుతుందని ఆయన అన్నారు.గ్రామీణ, వెనుకబడిన ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు పెరిగితేనే ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని, ఆదాయ వనరులు రాష్ట్రమంతటా విస్తరించాలని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రాంతాల వారీగా ఉన్న వ్యత్యాసాలను తొలగించి, సమతుల్య అభివృద్ధి సాధించడమే తెలంగాణ అసలైన లక్ష్యమని పేర్కొన్నారు. రెండు రోజుల పాటు సాగే ఈ భారత్ సమ్మిట్‌లో రాష్ట్ర ప్రగతి, ఆర్థిక న్యాయంపై పలువురు ప్రముఖులు తమ అభిప్రాయాలను పంచుకుంటున్నారు.

రోడ్ల ఆధునికీకరణపై

తెలంగాణ రోడ్లు, భవనాలశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వెల్లడించారు.

రహదారుల నిర్మాణం, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా పటిష్టమైన రోడ్డు వ్యవస్థల రూపకల్పనపై విజ్ఞాన పంపిణీ, ఆలోచనల మార్పిడి, వినూత్న విధానాల అన్వేషణకు ఈ ఐఆర్‌సీ సదస్సు ఒక కీలక వేదిక కానుందని మంత్రి పేర్కొన్నారు. నాలుగు రోజుల పాటు సాగే ఈ సదస్సులో దేశం నలుమూలల నుంచి ఇంజినీర్లు, పరిశోధకులు, విద్యావేత్తలు, విద్యార్థులు, కాంట్రాక్టర్లు, కన్సల్టెంట్లు, మెటీరియల్ తయారీదారులు పాల్గొని సాంకేతిక అంశాలపై విస్తృతంగా చర్చించనున్నారని తెలిపారు.

ఈ నెల 19న ఐఆర్‌సీ 238వ కౌన్సిల్ సమావేశం, 20న జాతీయ రహదారుల పరిశోధనా మండలి 90వ సమావేశం జరగనున్నాయని తెలిపారు. దేశవ్యాప్తంగా రోడ్డు నెట్‌వర్క్ నాణ్యతను పెంచేందుకు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకునేందుకు ఈ సమావేశాలు దోహదపడనున్నాయి. జాతీయ స్థాయి ప్రతినిధులు ఒకేచోట చేరి విధానపరమైన అంశాలపై చర్చించనుండటంతో హైదరాబాద్ వేదికగా జరుగుతున్న ఈ సదస్సుకు ప్రాధాన్యత ఏర్పడింది.

నాతో చర్చ తర్వాత మోదీ ఇక

చోరీ, చైనా వ్యవహారం, జనరల్ నరవాణే రాసిన పుస్తకం, ఎప్‌స్టెయిన్ వంటి అంశాలపై నన్ను మాట్లాడనివ్వలేదు. నాకు కావాల్సింది ముఖాముఖి చర్చ. సుదీర్ఘ ప్రసంగాలతో కూడిన చర్చ నాకు వద్దు. నరేంద్ర మోదీ నాపై ఆరోపణలు చేయాలి, నేను ఆయనపై ఆరోపణలు చేయాలి. ఆయన రావాలి. ఒక టేబుల్ ఉంటుంది. ఒక వైపు నరేంద్ర మోదీ ఉంటారు. మరోవైపు నేను ఉంటాను"ఈ చర్చకు మధ్యవర్తిగా అదానీ గ్రూప్ అధినేత గౌతమ్ అదానీని లేదా ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్‌ను నియమించినా తనకు అభ్యంతరం లేదని రాహుల్ తెలిపారు. ప్రధానితో ముఖాముఖి చర్చకు తాను సిద్ధంగా ఉన్నానని మరోసారి స్పష్టం చేశారు. గతంలోనూ మోదీని బహిరంగ చర్చకు ఆహ్వానించిన రాహుల్, ప్రధానిని 'దేశద్రోహి'గా నిరూపించడానికి తనకు ఐదు నిమిషాలు చాలని వ్యాఖ్యానించినట్లు గుర్తుచేశారు.మరోవైపు రాహుల్ గాంధీ సవాలుపై బీజేపీ నాయకులు విమర్శలు గుప్పించారు. పార్లమెంటులో చర్చలకు రాహులే దూరంగా ఉంటున్నారని ఆరోపించారు. బహిరంగ చర్చకు వేదిక కావాలని ప్రధానిని కోరడం కంటే, ఇప్పటికే అందుబాటులో ఉన్న పార్లమెంటులోనే చర్చించాలని సూచించారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కూడా రాహుల్ వ్యాఖ్యలపై స్పందించారు. చర్చకు వేదికను ఎంచుకోవాలని రాహుల్ ప్రధానిని కోరుతున్నారని, కానీ పార్లమెంటే చర్చలకు సరైన వేదిక అని పేర్కొన్నారు. లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడిగా రాహుల్ మరింత బాధ్యతాయుతంగా, గంభీరంగా వ్యవహరించాలని సూచించారు.ఇన్‌స్టాగ్రామ్ సెషన్‌లో తన తల్లి సోనియా గాంధీ ఇటీవల విడుదల చేసిన 'బిలాంగింగ్: ఎ జర్నీ ఆఫ్ లవ్' పుస్తకం గురించి అడిగిన ప్రశ్నలకూ రాహుల్ సమాధానమిచ్చారు. ఆ పుస్తకం చాలా గొప్పదని, బీజేపీ నాయకులు కూడా దాన్ని ఆసక్తిగా చదువుతున్నారని అన్నారు. పుస్తకం చదివిన తర్వాత దానిపై వ్యాఖ్యానించకుండా ఉండలేకపోతున్నారని పేర్కొన్నారు. బీజేపీ నాయకుల్లో చాలామంది సోనియా గాంధీని వ్యక్తిగతంగా ఇష్టపడతారని, ఆమె అద్భుతమైన వ్యక్తి అని భావిస్తారని రాహుల్ వ్యాఖ్యానించారు. అయితే ఆ విషయాన్ని బహిరంగంగా చెప్పలేకపోతున్నారని ఎద్దేవా చేశారు. పుస్తకంపై బీజేపీ నాయకులు మరిన్ని వ్యాఖ్యలు చేయాలని, భక్తులు(బీజేపీ నాయకులు) ఎంత ఎక్కువగా మాట్లాడితే పుస్తకం అంతగా అమ్ముడవుతుందని, "ధన్యవాదాలు మిత్రులారా" అని చమత్కరించారు.

మళ్లీ రాజుకున్న శాండ్ పేపర్ వివాదం.. ఉజ్జీని బలిపశువును చేశావ్.. కమిన్స్‌పై వార్నర్ ఫైర్



ఆస్ట్రేలియా క్రికెట్‌లో మరోసారి ప్రకంపనలు మొదలయ్యాయి. ఏడేళ్ల క్రితం దక్షిణాఫ్రికా గడ్డపై జరిగిన శాండ్‌పేపర్ ఉదంతం మళ్లీ బయటకు వచ్చింది. మాజీ ఓపెనర్ ఉస్మాన్ ఖవాజా తన ఆత్మకథ 'సబర్' (ఖ్వాఎతీ) లో చేసిన సంచలన వ్యాఖ్యలతో ఈ వివాదం తిరిగి తెరపైకి వచ్చింది. ఈ క్రమంలో మీడియా ముందుకు వచ్చిన ప్రస్తుత కెప్టెన్ పాట్ కమిన్స్.. ఖవాజా ఆరోపణలను తీవ్రంగా ఖండించాడు. అయితే, కమిన్స్ వ్యాఖ్యలపై సహచర ఆటగాడు డేవిడ్ వార్నర్ ఘాటుగా స్పందించాడు. ఖవాజా వెర్షన్‌కు పూర్తి మద్దతుగా నిలిచిన వార్నర్.. కమిన్స్ తన మాజీ సహచరుడిని 'బస్ కిందకు తోశాడు' అంటూ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశాడు.

పెర్త్‌లో జరిగిన తొలి వన్డే సందర్భంగా కాయో స్పోర్ట్స్‌కవరేజీలో వార్నర్‌ను కమిన్స్ వ్యాఖ్యలపై ప్రశ్నించారు. దానికి సమాధానంగా వార్నర్ కుండబద్దలు కొట్టాడు."పాట్ కమిన్స్ చాలా ప్రిపేర్ అయి వచ్చాడు. నేను ఇప్పటికీ ఉజ్జీ (ఖవాజా) కి, అతడు తన పుస్తకంలో రాసిన విషయాలకే కట్టుబడి ఉన్నాను. అదే నిజం. ఈ సమయంలో అతడి పట్ల నాకు సానుభూతి ఉంది. కెప్టెన్ ఈరోజు నిజంగా ఉజ్జీని బలిపశువును చేశాడని అనుకుంటున్నాను. దాని పట్ల నేను చాలా నిరాశ చెందాను," అని వార్నర్ వ్యాఖ్యానించాడు.ఖవాజా తన 'సబర్' పుస్తకంలో 2018 కేప్‌టౌన్ టెస్ట్‌లో శాండ్‌పేపర్‌తో బాల్ టాంపరింగ్ చేసే ప్లాన్ ఆస్ట్రేలియా బౌలర్లకు ముందే తెలుసని ఆరోపించాడు. దీనిపై స్పందించిన కమిన్స్.. "ఇది పూర్తిగా చెత్త, అర్థం లేని మాట అని కొట్టిపారేశాడు. మైదానంలోకి శాండ్‌పేపర్ తీసుకెళ్తున్నట్లు తనకు ఎలాంటి సమాచారం లేదని కమిన్స్ స్పష్టం చేశాడు.ఖవాజా వ్యాఖ్యలబయటకు వచ్చినప్పటి నుంచి వార్నర్

కిలో వెండి ధర 10 గ్రాముల బంగారంతో సమానమవుతుందా?



బంగారం, వెండి మార్కెట్లు కొంతకాలంగా నిరంతర అస్థిరతను ఎదుర్కొంటున్నాయి. ఇటీవలి వరకు, వెండి ధరలు వేగంగా పెరుగుతూ పోయాయి. దీంతో పెట్టుబడిదారులు మంచి రాబడులను ఆశించారు. అయితే మార్కెట్ పరిస్థితులు మారిపోయాయి. ఇప్పుడు ధరలు క్రమంగా పడిపోతున్నాయి. ఒక కిలోగ్రాము వెండి ధరకూ, 10 గ్రాముల బంగారం ధరకూ మధ్య వ్యత్యాసం వేగంగా తగ్గిపోతున్న పరిస్థితి ఏర్పడింది. భవిష్యత్తులో ఒక కిలోగ్రాము వెండి ధర 10 గ్రాముల బంగారం ధర స్థాయికి చేరుకోగలదా?బంగారం, వెండి ధరల మధ్య తేడా ఏమిటి?శుక్రవారం నాడు మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (వీజశ)లో వెండి ఫ్యూచర్స్ కిలోకు రూ.10,500 మేర తగ్గి రూ.178,900కి చేరాయి. 10 గ్రాముల బంగారం ఫ్యూచర్స్ రూ.4,347 మేర తగ్గి రూ.138,419కి చేరాయి. దీనివల్ల సుమారు రూ.40,500 ధరల వ్యత్యాసం ఏర్పడింది. బంగారం ప్రస్తుత ధరకు చేరుకోవాలంటే వెండి ధర సుమారుగా 22.6% తగ్గాల్సి ఉంటుంది. అయితే, బంగారం ధర స్థిరంగా ఉంటేనే ఇది సాధ్యమవుతుంది.బంగారు రుణం వర్సెస్ వ్యక్తిగత రుణం.. ఈ రెండింటిలో ఏది మీకు బెస్ట్‌అండి దాని రికార్డు స్థాయి నుండి ఎంత పడిపోయింది?జనవరి 2026లో వీజశలో వెండి ధర కిలోకు రూ.420,048 వద్ద రికార్డు స్థాయికి చేరుకుంది. అయితే, శుక్రవారం నాటి ధర ప్రకారం, ఇది తన గరిష్ట స్థాయి నుండి సుమారు 57% పడిపోయింది. అదే సమయంలో, జనవరిలో 10 గ్రాములకు రూ.180,779 రికార్డు ధరకు చేరుకున్న బంగారం ధర కూడా సుమారు 23% పడిపోయింది. అంతర్జాతీయ మార్కెట్‌లో వెండి ధరలు కూడా తీవ్రంగా పడిపోయాయి. శుక్రవారం స్పాట్ వెండి దాదాపు 6% తగ్గి ఔన్సుకు వి49కి చేరగా, బంగారం ఔన్సుకు సుమారు వి3,875 వద్ద ట్రేడవుతోంది.వెండి ధరలు ఎందుకు పడిపోయాయి?వెండి ధరల తగ్గుదలకు అనేక కారణాలు చెబుతున్నారు. అమెరికా స్టాక్ మార్కెట్‌లో టెక్ స్టాక్‌ల అమ్మకాలు, అధిక ముడి చమురు ధరలు, అమెరికాలో వడ్డీ రేట్లు పెరుగుతాయనే భయాలు బంగారం, వెండిపై ఒత్తిడిని పెంచాయి. వెండికి ఉన్న డిమాండ్‌లో అధిక భాగం పారిశ్రామిక అవసరాల నుండే వస్తుంది కాబట్టి, అది ఎక్కువగా నష్టపోయింది. అందువల్ల ఆర్థిక వృద్ధి మందగిస్తుందనే భయాలు పెరిగినప్పుడు దాని ధర ఎక్కువగా ప్రభావితమవుతుంది.

కెప్టెన్‌గా తొలి మ్యాచ్‌లోనే డకౌట్.. శ్రేయస్ అయ్యర్ పేరిట చెత్త రికార్డు



న్యూజిలాండ్‌తో జరుగుతున్న నాలుగో వన్డేలో టీమిండియాకు ఊహించని షాక్ తగిలింది. 334 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్‌కు ఆరంభంలోనే కోలుకోలేని దెబ్బ పడింది. స్టార్ బ్యాటర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ ముగ్గురూ ఒక్క పరుగు కూడా చేయకుండానే పెవిలియన్‌కు చేరారు. మౌంట్ మౌంగనూయ్‌లోని బే ఓవల్ వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో న్యూజిలాండ్ పేసర్ మాట్ హెన్రీ తన తొలి ఓవర్‌లోనే భారత టాప్ ఆర్డర్‌ను కుప్పకూల్చాడు. దీంతో భారత వన్డే క్రికెట్ చరిత్రలోనే ఎన్నడూ లేని చెత్త రికార్డు నమోదైంది తొలి ఓవర్‌లోనే మూడు వికెట్లు

న్యూజిలాండ్ తొలుత బ్యాటింగ్ చేసి 50 ఓవర్లలో 333 పరుగులు చేసింది. విల్ యంగ్ 125 పరుగులతో రాణించగా, టిమ్ సీఫర్ట్ 58 పరుగులు చేశాడు. దీంతో భారత్ ముందు 334 పరుగుల లక్ష్యం నిలిచింది. ఈ లక్ష్యాన్ని ఛేదించేందుకు రోహిత్ శర్మ, రుతురాజ్ గైక్వాడ్ ఓపెనర్లుగా బరిలోకి దిగారు. అయితే మాట్ హెన్రీ వేసిన తొలి బంతికే రోహిత్ శర్మ అవుటయ్యాడు. బయటకు కదిలిన బంతిని ఆడే ప్రయత్నంలో రోహిత్ బ్యాట్‌కు తగిలిన బంతి ఫస్ట్ స్లిప్‌లో ఉన్న ఫిన్ అలెన్ చేతుల్లోకి వెళ్లింది. ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన విరాట్ కోహ్లీ నాలుగు బంతులు ఎదుర్కొని డకౌట్ అయ్యాడు. హెన్రీ వేసిన బంతి లోపలికి దూసుకొచ్చి, అనూహ్యంగా కిందకు ఉండటంతో కోహ్లీ క్లీన్ బౌల్డ్ అయ్యాడు.కెప్టెన్సీ తొలి మ్యాచ్‌లోనే డకౌట్ఇక నాలుగో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చిన కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ కూడా ఖాతా తెరవకుండానే వెనుదిరిగాడు. హెన్రీ వేసిన ఓవర్ చివరి బంతి అయ్యర్ ప్యాడ్లకు తగిలింది. మైదానంలోని అంపైర్ తొలుత నాటౌట్‌గా ప్రకటించినా, న్యూజిలాండ్ రివ్యూ తీసుకుంది. రీప్లేలో బంతి వికెట్లను తాకుతున్నట్లు తేలడంతో అంపైర్ నిర్ణయం మారింది. దీంతో అయ్యర్ ఎల్బీడబ్ల్యూగా వెనుదిరిగాడు. శుభ్‌మన్ గిల్ అందుబాటులో లేకపోవడంతో ఈ మ్యాచ్‌లో తొలిసారి వన్డే కెప్టెన్సీ బాధ్యతలు చేపట్టిన అయ్యర్‌కు ఇది చేదు అనుభవంగా మిగిలింది. వన్డేల్లో భారత జట్టుకు కెప్టెన్సీ చేసిన తొలి మ్యాచ్‌లోనే డకౌట్ అయిన తొలి భారత ఆటగాడిగా అయ్యర్ నిలిచాడు.భారత వన్డే చరిత్రలో తొలిసారిఒక వన్డే ఇన్నింగ్స్‌లో ఒక్క పరుగు కూడా చేయకముందే తొలి మూడు వికెట్లు కోల్పోవడం భారత జట్టుకు ఇదే మొదటిసారి. అంతర్జాతీయ వన్డే క్రికెట్‌లోనూ ఇది అత్యంత అరుదైన ఘటనగా నిలిచింది. అందుబాటులో ఉన్న గణాంకాల ప్రకారం, ఇలాంటి పరిస్థితి గతంలో పాకిస్థాన్ రెండుసార్లు, బంగ్లాదేశ్ ఒకసారి, ఆస్ట్రేలియా ఒకసారి ఎదుర్కొన్నాయి. ఇప్పుడు భారత్ కూడా ఈ జాబితాలో చేరింది. 1983 ప్రపంచకప్‌లో జింబాబ్వేతో జరిగిన మ్యాచ్‌లో భారత్ 9 పరుగులకే నాలుగు వికెట్లు కోల్పోయింది. ఆ తర్వాత మళ్లీ తొలి నాలుగు వికెట్లు 10 పరుగుల లోపే పడటం ఇది రెండోసారి. ఆ మ్యాచ్‌లో భారత్ 17 పరుగులకే ఆలౌట్ అయ్యే ప్రమాదం నుంచి కపిల్ దేవ్ చారిత్రాత్మక ఇన్నింగ్స్‌తో బయటపడిన విషయం తెలిసిందే.

ధంతేరస్ రోజున బంగారం, వెండి కొంటున్నారా.. ఈ టైమ్ మిస్ కావొద్దు.



ప్రతి సంవత్సరం దీపావళికి ముందు వచ్చే ధంతేరస్ రోజున బంగారం కొంటే మంచిదని చాలామంది నమ్ముతారు. ఈ ఏడాది నవంబర్ 8వ తేదీన దీపావళి వస్తుండగా.. నవంబర్ 6న శుక్రవారం ధంతేరస్ వస్తుంది. లక్ష్మీదేవి, కుబేరుడికి ఈ పండుగను అంకితం చేశారు. దీంతో నవంబర్ 6న బంగారం కొంటే శుభం జరుగుతుందని, సంపద, ఆరోగ్యం, శ్రేయస్సు కలుగుతుందని బాగా నమ్ముతారు. ముఖ్యంగా స్త్రీలు ఈ రోజున బంగారం కొనుగోలు చేయడానికి ఎంతో ఉత్సాహంగా ఎదురుచూస్తుంటారు. ధంతేరస్ రోజున బంగారం కొనుగోలు చేయడానికి మంచి ముహూర్తం ఏంటనేది ముందే తెలుసుకుంటారు. ఆ సమయానికి వెళ్లి బంగారం, సిల్వర్ లాంటివి కొనుగోలు చేసే సాంప్రదాయం దేశంలో కొనసాగుతోంది. ఈ క్రమంలో ధంతేరస్ రోజున బంగారం కొనుగోలు చేయడానికి మంచి సమయం ఏంటనేది తెలుసుకుందాం. హైదరాబాద్‌లో మంచి సమయం ఇదే..ధంతేరస్ రోజున బంగారం, వెండి కొంటే శ్రేయస్సు, సమృద్ధి, అదృష్టం కలుగుతుందనే నమ్మకం చాలామందిలో ఉంటుంది. ఈ రోజున బంగారు ఆభరణాలు, నాణెలు లేదా వెండి పాత్రలు, ఇతర విలువైన లోహాలను కొనుగోలు చేసే సాంప్రదాయం ఇప్పటికీ ఉంది. కొనుగోలు చేసిన వస్తువులను పూజ గదిలో పెట్టి పూజలు నిర్వహిస్తారు. ఈ రోజున బంగారం, వెండి కొనుగోలు చేసేందుకు మంచి సమయం, ముహూర్తం ఏంటనేది ముందే పండితుల ద్వారా తెలుసుకుని తమ కొనుగోళ్లను ప్లాన్ చేసుకుంటారు. అయితే మంచి సమయాలు అనేవి ప్రాంతాన్ని బట్టి మారుతుంటాయి. హైదరాబాద్ విషయానికొస్తే.. నవంబర్ 6న ఉదయం 10.30 గంటల తర్వాత ఎప్పుడైనా బంగారం కొనుగోలు చేసేందుకు మంచి సమయమని పండితులు చెబుతున్నాయి. అయితే సాయంత్రం 6.15 గంటల నుంచి 8.13 గంటల వరకు మధ్య కొనుగోలు చేస్తే మరింత మంచిదని అంటున్నారు. సాయంత్రం షాపుల్లో ఎక్కువ జనం రద్దీ ఉంటుంది గనుక ఉదయం 10.30 గంటల తర్వాత ఎప్పుడైనా కొనుగోలు చేయవచ్చని సూచిస్తున్నారు.ఈ వస్తువులను కూడా కొనుగోలు చేసే సాంప్రదాయం ఇక ధంతేరస్ రోజున బంగారం, వెండితో పాటు ఇత్తడి, రాగి, స్టెయిన్‌లెస్ స్టీల్ పాత్రలను ఎక్కువగా కొనుగోలు చేస్తారు. కొత్తగా కొన్న

కెప్టెన్‌గా తిలక్ వర్మ.. రైజింగ్ స్టార్స్ ఆసియా కప్‌కు టీమిండియా ఏ టీమ్ ఇదే.. ఆ డేంజర్ ప్లేయర్లకు ఛాన్స్..



ఖతార్ వేదికగా జరగనున్న ప్రతిష్టాత్మక ఏసీసీ మెన్స్ రైజింగ్ స్టార్స్ ఆసియా కప్ 2026 టోర్నీ కోసం బీసీసీఐ 15 మంది సభ్యులతో కూడిన బలమైన ఇండియా-ఎ జట్టును ప్రకటించింది. నవంబర్ 19 నుంచి 29 వరకు దోహాలో ఈ టోర్నమెంట్ జరగనుంది. యువ సంచలనం తిలక్ వర్మను కెప్టెన్‌గా ఎంపిక చేయగా, అనుభవజ్ఞుడైన బ్యాటర్ రజత్ పాటిదార్ వైస్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నారు. ఇండియా-ఎ బ్యాటింగ్ లైనప్‌ను బీసీసీఐ అత్యంత పటిష్టంగా తీర్చిదిద్దింది. విధ్వంసక ఓపెనర్ అభిషేక్ శర్మతో పాటు దేశవాళీ క్రికెట్‌లో తన దూకుడైన ఆటతీరుతో సంచలనం సృష్టిస్తున్న 15 ఏళ్ల చిచ్చరపిడుగు వైభవ్ సూర్యవంశీకి జట్టులో చోటు దక్కింది. మిడిలార్డర్‌లో కెప్టెన్ తిలక్ వర్మ, రజత్ పాటిదార్ బాధ్యత తీసుకోనుండగా మ్యాచ్ ఫినిషర్‌గా రింకూ సింగ్ కీలకం కానున్నాడు. వికెట్ కీపర్లుగా ప్రభ్‌సిమ్రన్ సింగ్, కుమార్ కుశాగ్రా ఎంపికయ్యారు.ఆల్‌రౌండర్స్, బౌలర్స్ వీరే..ఆల్‌రౌండర్ల విభాగంలో సూర్యాంశ్ షెడ్గే, షాబాజ్ అహ్మద్, విప్రాజ్ నిగమ్, హర్ష్ దూబే, తనుష్ కోటియన్ ఉండటంతో జట్టుకు బౌలింగ్, బ్యాటింగ్ ఆప్షన్లు పుష్కలంగా ఉన్నాయి. పేస్ బౌలింగ్ విభాగాన్ని హర్షిత్ రాణా, ప్రిన్స్ యాదవ్, అర్షద్ ఖాన్ నడిపించనున్నారు. ఇటీవల న్యూజిలాండ్‌తో జరిగిన టీ20 సిరీస్‌ను 3-2తో కైవసం చేసుకున్న భారత సీనియర్ జట్టులో భాగమైన పలువురు ఆటగాళ్లు ఈ ఇండియా-ఎ స్క్వాడ్‌లో ఉండటం విశేషం.గ్రూప్-బిలో భారత్.. నవంబర్ 22న పాకిస్థాన్‌తో హైవోల్టేజ్ పోరుఈ టోర్నమెంట్‌లో ఇండియా-ఎ జట్టు గ్రూప్-బిలో చోటు దక్కించుకుంది. భారత్‌తో పాటు దాయాది పాకిస్థాన్-ఎ, నేపాల్, యూఏఈ జట్లు ఈ గ్రూప్‌లో ఉన్నాయి. గ్రూప్-ఎలో బంగ్లాదేశ్-ఎ, శ్రీలంక-ఎ, ఆఫ్ఘనిస్థాన్-ఎ, హాంకాంగ్ జట్లు తలపడ నున్నాయి. దోహాలోని వెస్ట్ ఎండ్ పార్క్ ఇంటర్నేషనల్ స్టేడియం వేదికగా నవంబర్ 20న నేపాల్‌తో జరిగే తొలి మ్యాచ్‌తో భారత్ తన ప్రయాణాన్ని ప్రారంభిస్తుంది. అనంతరం నవంబర్ 22న దాయాది పాకిస్థాన్-ఎతో హైవోల్టేజ్ పోరు జరగనుంది. నవంబర్ 24న యూఏఈతో చివరి గ్రూప్ మ్యాచ్ ఆడనుంది. రెండు గ్రూపుల నుంచి టాప్-2లో నిలిచిన జట్లు నవంబర్ 26, 27 తేదీల్లో జరిగే సెమీఫైనల్స్‌కు అర్హత సాధిస్తాయి. నవంబర్ 29న గ్రాండ్ ఫైనల్ జరుగుతుంది.

రైజింగ్ స్టార్స్ ఆసియా కప్‌నకు భారత జట్టుతిలక్ వర్మ (కెప్టెన్), రజత్ పాటిదార్ (వైస్ కెప్టెన్), అభిషేక్ శర్మ, వైభవ్ సూర్యవంశీ, ప్రభ్‌సిమ్రన్ సింగ్ (వికెట్ కీపర్),

ఇక బిస్కెట్ల వ్యాపారంలోకి అంబానీ గ్రూప్.. మార్కెట్లోకి 9 కొత్త రకాలు..!



: ముఖేష్ అంబానీ ప్రపంచంలోని అత్యంత ధనవంతులలో ఒకరు. అలాగే భారతదేశంలో నంబర్ 1 ధనవంతుడు. అతని కుటుంబ నికర ఆస్తి విలువ సుమారు 88.8 మిలియన్ అమెరికన్ డాలర్లు. ముఖేష్ అంబానీ కుటుంబం ఇప్పటికే రిలయన్స్ వంటి కంపెనీల ద్వారా వివిధ రంగాలలో వ్యాపారం చేస్తోంది. కానీ ఇప్పుడు ఒక కొత్త రంగంలోకి ప్రవేశించింది. అంబానీ గ్రూప్ ఇప్పుడు బిస్కెట్ పరిశ్రమలోకి అడుగుపెట్టింది.


రిలయన్స్ ఇండస్ట్రీస్ ఇటీవల క్యాంపా కోలాతో శీతల పానీయాల పరిశ్రమలోకి ప్రవేశించింది. దాని తర్వాత ఇప్పుడు బిస్కెట్ల పరిశ్రమలోకి కూడా ప్రవేశించాలని యోచిస్తోంది. అదేంటంటే, అంబానీ గ్రూప్ ' ఇండిపెండెన్స్' బ్రాండ్ క్రింద 9 కొత్త రకాల బిస్కెట్లను విడుదల చేయబోతోంది. ఈ బిస్కెట్లను మొదటి దశలో తమిళనాడులో అందుబాటులోకి వచ్చాయి. ఆ తర్వాత ఈ బిస్కెట్లు భారతదేశంలోని మరికొన్ని రాష్ట్రాలలో కూడా అందుబాటులోకి వస్తాయి. ఈ బిస్కెట్లను 5, 10, 40, 125 రూపాయల వివిధ ధరలలో విడుదల చేస్తారురిలయన్స్ తన కొత్త బిస్కెట్లను పలు రకాల్లో విడుదల చేసింది. వాటిలో పవర్ అప్, బటర్ బ్లిస్, మిల్కీ పవర్, మేరీ ప్రైమ్ వంటి రెగ్యులర్ బిస్కెట్లు, అలాగే కోకో, వనిల్లా, చాక్లెట్ క్రీమ్ యమ్ ఆరెంజ్, చాక్లెట్ క్రీమ్ యమ్ చోకో వంటి క్రీమ్ బిస్కెట్లు, ఇలా మొత్తం 9 రకాల బిస్కెట్లు ఉన్నాయి.బిస్కెట్ మార్కెట్ విలువభారతదేశంలోని బిస్కెట్ మార్కెట్‌లో ఇప్పటికే అనేక ప్రముఖ కంపెనీలు ఆధిపత్యం చెలాయిస్తున్నా యి. ఈ క్రమంలో రిలయన్స్ గ్రూప్ కూడా మార్కెట్లోకి ప్రవేశించింది. దీని కారణంగా భారతీయ బిస్కెట్ మార్కెట్ చాలా పోటీగా మారింది. ముఖ్యంగా, 2024 ఆర్థిక సంవత్సరంలో రూ. 55,100 కోట్లుగా ఉన్న బిస్కెట్ మార్కెట్ విలువ, 2029 నాటికి రూ. 90,300 కోట్లకు పెరుగుతుందని అంచనా. భారత ప్రజలలో బిస్కెట్ల వినియోగం అధికంగా ఉండటం వల్ల, కంపెనీలు వరుసగా బిస్కెట్ల ఉత్పత్తి రంగంలోకి ప్రవేశిస్తున్నాయనేది గమనార్హం.

బిగ్‌బాస్ విన్నర్ అతడే.. రాంప్రసాద్, దేబ్జానీలకు హింట్స్..



బిగ్‌బాస్ తెలుగు సీజన్ 10 ఫ్యామిలీ వీక్ నడుస్తున్న సంగతి తెలిసిందే. ఇక నిన్నటి (నవంబర్ 12న) జరిగిన ఎపిసోడ్ లోదేబ్జానీ తల్లిదండ్రులు హౌస్‌లోకి అడుగుపెట్టారు. కూతురిని కలిసిన సందర్భంలో త్రిగుణ్‌తో బాగా కలిసిమెలిసి ఉండాలని ఆమెకు సూచించారు. నామినేషన్ల సమయంలో బలమైన పాయింట్లు చెప్పాలని, కోపాన్ని తగ్గించుకోవాలని సూచించారు. దీంతో పేరెంట్స్ చెప్పిన సలహాను అర్థం చేసుకున్నానని చెప్పింది. ఈ ఎపిసోడ్‌లో దేబ్జానీ కుటుంబంతో పాటు సుధీర్, రాంప్రసాద్ కుటుంబ సభ్యులు కూడా హౌస్‌లోకి వచ్చారు. అంతకుముందు నరేశ్ సోదరుడు సురేశ్, శ్వేత తండ్రి, సోదరి, వంశీ భార్య, కూతురు ఇంట్లోకి వచ్చారు. ఫ్యామిలీ వీక్ ప్రారంభంలో బిగ్‌బాస్ 'బీబీ స్కూల్' టాస్క్ ఇచ్చాడు. ఇందులో నరేశ్ ప్రిన్సిపల్‌గా, దేబ్జానీ తెలుగు టీచర్‌గా వ్యవహరించారు. ఈ వారం ఇంట్లోకి వచ్చిన వారంతా హౌస్‌మేట్స్‌కు ఆటకు సంబంధించిన సూచనలు ఇస్తున్నారు.దేబ్జానీ తండ్రి నరేశ్‌తో సరదాగా గడపడం ఎపిసోడ్‌లో నవ్వులు పూయించింది. కుటుంబ సభ్యులు వచ్చినప్పుడు హౌస్‌మేట్స్ భావోద్వేగానికి ఎమోషనల్ అవుతున్నారు. శ్వేత తన తండ్రిని కౌగిలించుకుని కన్నీళ్లు పెట్టుకుంది. వంశీ తన కూతురికి స్వయంగా వండి పెట్టాడు. ఈ వారం ఇంట్లోకి వచ్చిన చాలా మంది త్రిగుణ్‌ను ప్రశంసించారు. శ్వేత తండ్రి అతడిని 'గేమ్ ఛేంజర్' అని మెచ్చుకున్నారు. హౌస్ లో గొడవలు జరిగిన తర్వాత కూడా హౌస్‌మేట్స్‌తో సాధారణంగా కలిసిపోయే అతడి తీరును ఆయన అభినందించారు. వంశీ భార్య కూడా తన కుటుంబానికి అండగా నిలిచినందుకు త్రిగుణ్‌కు ధన్యవాదాలు చెప్పింది.ఇక ఐరన్ చేసుకుని స్టీమర్ అలాగే వదిలేశాడు.. ఇలాంటి బాధ్యత ఉన్న వాడిని మీరు కెప్టెన్ చేశారు.. మిమ్మల్ని ఏమనాలి అంటూ నరేష్ ను అడిగాడు ముకేష్. దీంతో త్రిగుణ్ వచ్చి ఎప్పటిలాగే కవరింగ్ చేసే ప్రయత్నం చేస్తాడు. దీంతో త్రిగుణ్, ముకేష్ మధ్య మరోసారి మాటల యుద్ధం నడుస్తుంది. మొత్తానికి ఈ ఫ్యామిలీ వారంలో విన్నర్ ఎవరు అనే విషయాన్ని హింట్స్ ఇస్తూ వెళ్లారు ఫ్యామిలీ మెంబర్స్.

DNK
సినిమా రివ్యూ..



యూ ట్యూబ్‌లో మౌళి టాక్స్ పేరుతో షార్ట్ ఫిల్మ్ చేసుకునే మౌళి.. 'లిటిల్ హార్ట్స్' సినిమాతో సడన్‌గా హీరో అయిపోవడమే కాదు.. అదిరిపోయే బ్లాక్‌బస్టర్ కొట్టారు. దాంతో వెంటనే మైత్రి మూవీ మేకర్స్ లాంటి బ్యానర్ నుంచి ఆఫర్ అందుకుని చేసిన సినిమానే 'దొంగ నా కొడుకు'. సెన్సార్ పుణ్యమా అని దీని పేరు తర్వాత ణవీఖ గా మార్చారు. మరి ఆ సినిమా ఎలా ఉందో పూర్తి రివ్యూలో చూద్దాం..యూట్యూబర్ నుంచి హీరోగా మారిన మౌళి తన డెబ్యూ మూవీ 'లిటిల్ హార్ట్స్' తో గతేడాది బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్నాడు. ఇప్పుడు ఏకంగా మైత్రీ మూవీ మేకర్స్ లాంటి బడా బ్యానర్ లో శ్రీను కంబాల అనే కొత్త దర్శకుడితో 'డీఎన్‌కే' అనే క్రైమ్ కామెడీ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. తొలి సినిమాతో భారీ హిట్ కొట్టిన మౌళి రెండో ప్రయత్నంలో కూడా సక్సెస్ అయ్యాడా? కొత్త దర్శకుడు శ్రీను కంబాల తన డెబ్యూ సినిమాతో ఆకట్టుకున్నాడా? అనేది ఈ రివ్యూలో తెలుసుకుందాం.కథ:ఈశ్వర్ (మౌళి) చదువు మధ్యలో ఆపేసి, ఎలాంటి పనీపాటా లేకుండా క్రికెట్ బెట్టింగ్స్, ఆన్లైన్ గేమ్స్ అడుతూ ఈజీగా డబ్బు సంపాదించాలని చూసే కుర్రాడు. తల్లి దండ్రులు (అలీ, రజిత) ఎంత చెప్పినా కూడా వాళ్ల మాట అస్సలు వినడు. అతడు దీపు (సుమ్మిత శెట్టి) అనే డబ్బున్న అమ్మాయితో ప్రేమలో పడతాడు. అయితే ఈశ్వర్ ఆమె దగ్గర 10 లక్షల రూపాయలు తీసుకుని క్రికెట్ బెట్టింగ్‌లో పోగొడతాడు. ఈ విషయం తెలుసుకున్న దీపు తండ్రి పుల్లయ్య (రఘుబాబు), తన డబ్బు వెంటనే తిరిగి ఇచ్చేయాలని ఈశ్వర్‌ను బెదిరిస్తాడు. అప్పుడు ఆ డబ్బు కోసం ఈశ్వర్ వేసిన ప్లాన్ ఏంటి..? అతడు ఒక బంగారు దుకాణం దోపిడీలో ఎలా ఇరుక్కున్నాడు..? ఆ దొంగతనం ఈశ్వర్ చేశాడా లేక వేరే ఎవరైనా చేశారా? ఈ సమస్యల నుంచి ఈశ్వర్ ఎలా బయటపడ్డాడు అనేది తెర మీదే చూడాలి.కథనం:టాలీవుడ్‌లో 'మనీ', 'స్వామి రారా', 'బ్రోచేవారెవరురా' సహా లాంటి ఎన్నో క్రైమ్ కామెడీ సినిమాలు వచ్చి ప్రేక్షకులను బాగా అలరించాయి. ఆ సినిమాలు అలా గుర్తుండిపోయాయంటే అందులో ఉన్న కథ కంటే కథనం చాలా ముఖ్యం. ఎందుకంటే స్క్రీన్ ప్లే బేస్డ్ క్రైమ్ కామెడీలకు తిరుగుండదు. కథ కాస్త అటూ ఇటూగా ఉన్నా.. కథనం వర్కవుట్ అయితే చాలు ఈ సినిమాలన్నీ దుమ్ము దులిపేస్తుంటాయి. ఈ 'ణవీఖ' కోసం కూడా దర్శకుడు శ్రీను కంభాల ఒక మంచి పాయింట్‌నే తీసుకున్నాడు, కానీ ఆ పాయింట్ ను ఎంగేజింగ్ గా చెప్పడంలో మాత్రం పూర్తిగా విఫలమయ్యాడు. క్రైమ్ కామెడీ సినిమాలకు కావాల్సిన ఫ్రెష్ నెస్ ఈ సినిమాలో ఎక్కడా కనిపించదు. ముఖ్యంగా కామెడీ కోసం గే క్యారెక్టర్స్ ను వాడుకోవడం, డబుల్ మీనింగ్ డైలాగ్స్ తో నవ్వించాలని చూడటం చాలా ఇబ్బందిగా అనిపిస్తుంది. మైత్రీ మూవీ మేకర్స్ లాంటి పెద్ద బ్యానర్ నుంచి ఇలాంటి నాసిరకం రైటింగ్ తో సినిమా రావడం ఆశ్చర్యం కలిగిస్తుంది. సొంతంగా కామెడీ సీన్స్ రాసుకోలేక పాత బ్లాక్ బస్టర్ సినిమాల రిఫరెన్స్ లను దర్శకుడు యథేచ్ఛగా వాడేశాడు. ఖడ్గం, నువ్వు నాకు నచ్చావ్, శివాజీ, బిగిల్, చంద్రముఖి, ఓజీ లాంటి ఎన్నో సినిమాల డైలాగ్స్, సాంగ్స్ ను కామెడీ కోసం స్పూఫ్‌ల కింద వాడేసుకున్నాడు. అయితే దర్శకుడు రాసుకున్న కొన్ని ట్విస్టులు మాత్రం పర్వాలేదు అనిపిస్తాయి. ముఖ్యంగా లాఫింగ్ బుద్ధా విగ్రహంతో హీరో ఎంట్రీ, దానికి క్లైమాక్స్ లో ఇచ్చిన ముగింపు కాస్త ఆసక్తికరంగా ఉంటాయి. మొదటి సినిమాలో మౌళి చాలా నాచురల్ గా కనిపిస్తాడు, కానీ ఈ సినిమాలో అతన్ని అనవసరమైన స్లో మోషన్ షాట్స్ తో ఒక మాస్ హీరోలా చూపించడానికి చేసిన ప్రయత్నం బెడిసికొట్టింది. సినిమా మొత్తం ఒక మూస పద్ధతిలో, పాత జోకులతో విసుగు తెప్పిస్తుంది. బిల్డప్ ఎక్కువగా కనిపించినా.. కథనంలో అంత సత్తా కనిపించదు.

దిల్ మూవీతో వచ్చిన ప్రాఫిట్ అంతా తరుణ్ సినిమాతో పోయింది



ప్రముఖ నిర్మాత దిల్ రాజు తన సినీ ప్రస్థానంలోని ఒడిదుడుకులను, ముఖ్యంగా తన మొదటి బ్లాక్‌బస్టర్ దిల్ సినిమా విజయం, ఆ లాభాన్ని హీరో తరుణ్ నటించిన నిన్నే ఇష్టపడ్డాను చిత్రం ఎలా హరించివేసిందో ఇటీవల ఓ ఇంటర్వ్యూలో పంచుకున్నారు. ఈ వ్యాఖ్యలు సినీ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తించాయి. తొలినాళ్లలో దిల్ రాజు డిస్ట్రిబ్యూటర్‌గా మూడు వరుస ప్లాపులు చవిచూశారు. దీనివల్ల పరిశ్రమలో చేయి మంచిది కాదు అనే సెంటిమెంట్‌తో ఆయనను ఎవరూ పెద్దగా పట్టించుకోలేదు. ఈ దశలో ఆయన దిల్ సినిమా నిజాం హక్కులను కొనుగోలు చేసేందుకు ప్రయత్నించారు. ఆరు లక్షల రూపాయలు చెల్లించి, మొత్తం 60 లక్షల రూపాయల డీల్‌ను పూర్తి చేయడానికి చాలా మంది ఆఫీసుల చుట్టూ తిరిగారు. అయితే ఆయన గత రికార్డు, సినిమా కాన్సెప్ట్‌పరంగా ఎవరూ పెట్టుబడి పెట్టడానికి ముందుకు రాలేదు. ఇలాంటి సమయంలో, సినీ దిగ్గజం ఎం.ఎస్. రెడ్డి (తలంబాలు, ఆఫుతి, అంకుశం వంటి చిత్రాల నిర్మాత) ఒక మీడియేటర్ ద్వారా దిల్ రాజును సంప్రదించారు. ఎం.ఎస్. రెడ్డి భాగస్వామ్యం అడగడం దిల్ రాజుకు ఆశ్చర్యాన్ని, సంతోషాన్ని కలిగించింది. హైదరాబాద్‌లో జరిగిన చర్చల అనంతరం, ఎం.ఎస్. రెడ్డి దిల్ సినిమాలో 50% వాటా తీసుకునేందుకు అంగీకరించారు. దిల్ రాజు చెల్లించిన ఆరు లక్షల రూపాయలకు అదనంగా, ఎం.ఎస్. రెడ్డి మరో ఆరు లక్షలు చెల్లించి, వారి భాగస్వామ్యాన్ని ప్రారంభించారు. ఆ తర్వాత దిల్ రాజుతో కలిసి చెన్నై వెళ్లి, సుబ్రమణ్యేశ్వర ఫిలిమ్స్ పేరు మీద అగ్రిమెంట్‌ను పూర్తి చేయించారు.దిల్ చిత్రం

వామ్మో.. ఈ టాలీవుడ్ హీరోయిన్ మాములిది కాదు



తెలుగు చలనచిత్ర పరిశ్రమలో మంచి గుర్తింపు తెచ్చుకున్న నటి అతుల్య చంద్ర. మలయాళం, తెలుగులో పలు చిత్రాల్లో నటించి గుర్తింపు తెచ్చుకుంది. తాజాగా ఈ హీరోయిన్ ఒక సంచలన కేసులో చిక్కుకోవడం సినీ వర్గాల్లో తీవ్ర కలకలం రేపింది. కొచ్చికి చెందిన ఒక వైద్యుడిని బెదిరించి, దోపిడీకి పాల్పడిందట. ఆమె పై వచ్చిన ఈ తీవ్ర ఆరోపణల నేపథ్యంలో కేరళ పోలీసులు ఆమెను అరెస్ట్ చేసినట్లు సమాచారం. ఈ వార్త ప్రస్తుతం టాలీవుడ్ , మలయాళ సినీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. సమాచారం ప్రకారం.. కొచ్చిలోని ఒక ప్రముఖ వైద్యుడిని లక్ష్యంగా చేసుకుని ఈ రాబరీ జరిగినట్లు తెలుస్తోంది.కేరళలోని కొచ్చిలో అతుల్య చంద్ర.. నటుడు, నిర్మాత బిబిన్ పెరుంబిల్లితో కలిసి సోమవారం తన అపార్ట్ మెంట్ నుంచి స్థానిక వైద్యుడికి ఫోన్ చేసింది. తన బంధువుకు అత్యవసర వైద్యసాయం అందించేందుకు ఇంటికి రావాలని ఆయనను పిలిచింది. ఉదయం ఆరున్నరకు డాక్టర్ వాళ్ల ఫ్లాట్ కు వెళ్లేసరికి అక్కడ దాదాపు 12 మంది యువతి యువకులు ఉన్నారు. అందరూ కలిసి సదరు డాక్టర్ పై దాడి చేసి అతడి దగ్గరున్న నగదు, ఫోన్, వాచ్, వైర్ లెస్ ఇయర్ ఫోన్స్ లాక్కున్నారు. ఇదంతా పోలీసులకు చెబితే వైద్యం కోసం వచ్చి మ బంధువుపై అత్యాచారానికి ప్రయత్నించావని కేసు పెడతామి బెదిరించారు. అక్కడి నుంచి తప్పించుకున్న బాధిత డాక్టర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు రంగంలోకి దిగిన కొచ్చి పోలీసులు ప్రాథమిక విచారణ చేపట్టి, ఆధారాల ఆధారంగా అతుల్య చంద్రతో పాటు ఆమెతో ఉన్న అనుమానితులను అదుపులోకి తీసుకున్నారు. బాధితుడి నుంచి భారీ మొత్తంలో నగదు లేదా విలువైన వస్తువులను బెదిరించి గుంజినట్లు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు వేగవంతం చేశారు.శ్రీసింహా కోడూరి కథానాయకుడిగా పరిచయమైన క్రైమ్ హాస్య చిత్రం 'మత్తు వదలరా' లో అతుల్య చంద్ర ఒక కీలకమైన పాత్రలో కనిపించి తెలుగు ప్రేక్షకులకు పరిచయమయ్యారు. ఆ సినిమాలో తన్న మలయాళ ప్రాజెక్టులలోనూ నటించారు. సినీ కెరీర్ ఆశాజనకంగా సాగుతున్న సమయంలోనే ఆమె ఇలాంటి నేరపూరిత ఉదంతంలో అరెస్ట్ కావడం అందరినీ దిగ్భ్రాంతికి గురిచేసింది. ఈ ఘటనపై పూర్తి స్థాయి దర్యాప్తు కొనసాగుతోందని, దోపిడీ వెనుక ఉన్న అసలు కారణాలు ,ఇతర వ్యక్తుల ప్రమేయంపై విచారిస్తున్నామని కేరళ పోలీసులు స్పష్టం చేశారు.

వాళ్లు నాశనం అవ్వాలనే కోరుకుంటా..



జబర్దస్త్ కామెడీ షో ద్వారా బుల్లితెరపై విపరీతమైన క్రేజ్ సంపాదించుకున్నాడు చలాకీ చంటి. ఆ తర్వాత సినిమాల్లో హాస్య నటుడిగా కనిపించిన చంటి.. ఇప్పుడు అంతగా మూవీస్ చేయడం లేదు. ఇదిలా ఉంటే.. గతంలో ఓ ఇంటర్వ్యూలో నటుడు చలాకీ చంటి మాట్లాడుతూ తన జీవితంలోని బాధలు, మోసాలు, సినీ పరిశ్రమలో ఎదురైన అనుభవాలపై తీవ్ర భావోద్వేగానికి లోనయ్యారు. "నా ఎదుగుదలను అడ్డుకున్నవారు, నాకు జరగాల్సిన సమయాల్లో అవకాశాలు ఆగిపోవడానికి ప్రత్యక్షంగా గానీ పరోక్షంగా గానీ కారణమైన ప్రతి ఒక్కడూ సర్వనాశనం అయిపోవాలి" అని ఆగ్రహంగా, శాపనార్థం చేస్తూ మాట్లాడారు. తన కడుపుమండితోనే ఈ మాటలు చెబుతున్నానని, ఎదుటివారికి చెడు కోరుకోవద్దు అని చెప్పడం తప్పు అని తన అభిప్రాయాన్ని వెల్లడించారు. తన చెడును కోరుకున్నప్పుడు తాను ఎందుకు వారి చెడును కోరుకోకూడదని ఆయన ప్రశ్నించారు. ఇది కేవలం మానవ సహజ స్వభావమని, "నేను బాగుంటేనే నువ్వు బాగుండాలని కోరుకుంటా, నేను నాశనం అవ్వడానికి కారణమైనవాడు నాశనం అవ్వాలి" అని ఆయన స్పష్టం చేశారు.తన సినీ ప్రయాణంలో ఎదురైన కష్టాలు, ముఖ్యంగా ఇండస్ట్రీలో తనకు "ఈగో" ఉందనే అపవాదుపై చంటి వివరణ ఇచ్చారు. ఒక ఆర్టిస్టుగా ప్రతిసారీ వంగి వంగి రావడం సాధ్యం కాదని, అది కొందరికి నచ్చకపోవచ్చని అన్నారు. కో-డైరెక్టర్లు లేదా ఇతర టీమ్ సభ్యులు తమకు నచ్చకపోతే అవకాశాలను ఎలా అడ్డుకుంటారో తెలిపారు. "నెంబర్ రాసుకున్నాను భయ్యా, తొందరగా ఫోన్ వస్తుంది" అని చెప్పి, ఆ అవకాశాన్ని వేరొకరికి ఎలా కట్టబెడతారో ఆయన ఉదాహరణలతో చెప్పారు. కో-డైరెక్టర్ లేదా టీమ్ సభ్యులకు తనను నచ్చకపోతే, లేదా వారికీ వేరొకరితో వంద రకాల లావాదేవీలు ఉంటే తన స్థానంలో వేరొకరిని తీసుకుంటారని ఆవేదన వ్యక్తం చేశారు.కొత్త డైరెక్టర్లతో పని చేసేటప్పుడు ఎదురయ్యే సమస్యలను చలాకీ చంటి ప్రస్తావించారు. తనకు ఏజ్ తక్కువ ఉన్నా, తన తర్వాత ఇండస్ట్రీలోకి వచ్చి హిట్ కొట్టి డైరెక్టర్లు అయినవారు కొంతమంది అన్న అని పిలుస్తారని, మరికొందరు "అన్న వద్దన్నా, పేరుతో పిలవండి" అని అంటారని చెప్పారు. అలా పేరుతో పిలిచినప్పుడు, పక్కన ఉన్న టీమ్ సభ్యులకు అది నచ్చక, తన పాత్రను తీసేసిన సంఘటనను వివరించారు. "ఒక దర్శకుడి తండ్రి పక్కన నుంచుని సిగరెట్ తాగినందుకు నా పాత్రను తీసేశారు. ఆయన డైరెక్టర్ తండ్రి అని నాకు తెలిస్తే నేను అక్కడ ఉండను కదా" అని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఇలాంటి సంఘటనలు తనకే కాకుండా చాలా మంది ఆర్టిస్టులకు ఎదురవుతాయని ఆయన అన్నారు.

ప్రతి రోజూ బెండకాయ కూర ఉండాల్సిందే



అక్కినేని నాగార్జున ఎప్పుడూ యంగ్‌గా, ఫిట్‌గా కనిపించడానికి గల కారణాలను ఆయన వ్యక్తిగత మేకప్ మ్యాన్ చంద్ర ఇటీవల ఓ ఇంటర్వ్యూలో వెల్లడించారు. నాగార్జున కేవలం తన రిచ్‌నెస్‌తో కాకుండా, తన క్రమశిక్షణతో కూడిన జీవనశైలి, ఆహారపు అలవాట్లు, శరీర నిర్వహణతో ఎంతోమందికి ఆదర్శంగా నిలిచారని చంద్ర తెలిపారు. నాగార్జున వారంలో ఐదు రోజులు సాధారణ ఆహారాన్ని మితంగా తీసుకుంటారు. ఉదాహరణకు, అల్పాహారంగా ఒక ఇడ్లీ లేదా ఒక వడ, ఒక గారె మాత్రమే తింటారు. ఆయనకు ఆకలి వేస్తేనే తింటారని, ఆకలి లేనిది ఎప్పుడూ ఆహారం తీసుకోరని చంద్ర స్పష్టం చేశారు. చాలామందిలాగా ఆకలి ఉన్నా లేకపోయినా ఎవరో పెడితే తినే అలవాటు ఆయనకు లేదని పేర్కొన్నారు. ప్రతిరోజూ బెండకాయ కూర ఉండాలి. హాట్ చిప్స్, రసం, ఒక అరటిపండు కూడా తప్పనిసరి. అన్నం విషయానికి వస్తే, ఆయన మన సాధారణ బియ్యంతో వండిన అన్నం తినరని అన్నారు. పాత రోజుల్లో ఉండే తవుడు తీయని దంపుడు బియ్యం అన్నాన్ని మాత్రమే తింటారు. ఈ అన్నం చాలా మెత్తగా, ముద్దలాగా ఉండాలని ఆయనకు ఇష్టమని చంద్ర వివరించారు. ఈ నాలుగు రకాలు కంపల్సరీగా ఉంటాయి, కానీ అన్నీ తక్కువ

రొయ్యూరులో అభివృద్ధి పనులకు శ్రీకారం..

- రూ.కోటి నిధులతో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణం
- గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా మంత్రి సీతక్క ప్రత్యేక చొరవ
- అభివృద్ధి ప్రదాతగా మంత్రి సీతక్క
- గ్రామాల అభ్యున్నతికి నిరంతర కృషి
- రొయ్యూరులో అభివృద్ధి పనులకు శ్రీకారం..
- రూ.కోటి నిధులతో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణంగ్రామాల అభివృద్ధే లక్ష్యంగా మంత్రి సీతక్క ప్రత్యేక చొరవ
- అభివృద్ధి ప్రదాతగా మంత్రి సీతక్క
- గ్రామాల అభ్యున్నతికి నిరంతర కృషి



ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి నవంబర్ 13రొయ్యూరు : ఏటూరునాగారం మండలంలోని రొయ్యూరు గ్రామంలో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి (పి ఆర్) నిధుల నుంచి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క రూ.కోటి నిధులు మంజూరు చేశారు. ఈ నిధులతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు శుక్రవారం స్థానిక సర్పంచ్ కావేరి అర్జున్ ఆధ్వర్యంలో శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు.

ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూచనల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దేవులపల్లి విజయకుమార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. గ్రామంలోని అంతర్గత రహదారులు సీసీ రోడ్లుగా అభివృద్ధి చెందడం ద్వారా ప్రజలకు రాక పోకల్లో ఇబ్బందులు తొలగడం తో పాటు గ్రామంలో పారిశుద్ధ్యం, మౌలిక సదుపాయాలు మెరుగు పడనున్నాయి. గ్రామీణ ప్రజల అవసరాలను గుర్తించి నిధులు మంజూరు చేస్తున్న మంత్రి సీతక్క కు గ్రామస్తులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ములుగు జిల్లా ఆత్మ కమిటీ చైర్మన్ చిటమట రఘు. జిల్లా కార్యదర్శి గుడ్ల దేవేందర్. కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబానికి ద్వారా రూ.5 లక్షల ఆర్థిక సాయం మంజూర జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే



జూబ్లీహిల్స్ (ప్రజాబలం ప్రతినిధి)నవంబర్ 13 : జూబ్లీహిల్స్ నియోజకవర్గ పరిధిలోని బోరబండ, అనంతయ్య బస్తీ, ఇందిరానగర్‌కు చెందిన డి. సుబ్రహ్మణ్యం రాజు వైద్య చికిత్స నిమిత్తం ద్వారా రూ.5 లక్షల ఆర్థిక సాయం మంజూరైంది.అనారోగ్యంతో బాధపడుతున్న బాధితుడి వైద్య చికిత్సకు ఆర్థిక సహాయం అందించాలని జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి విజ్ఞప్తి చేయగా, ఎమ్మెల్యే గారి అభ్యర్థనపై స్పందించిన ముఖ్యమంత్రి రూ.5 లక్షల విలువైన ఎల్ఓసీ (గ్రాజ) మంజూరు చేశారు. ఈ ఆర్థిక సాయంతో బాధితుడికి నిమ్స్ ఆసుపత్రిలో అవసరమైన వైద్య చికిత్స అందించనున్నారు. ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు అండగా నిలుస్తూ, మెరుగైన వైద్యం అందించేందుకు సహకరిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఎమ్మెల్యే నవీన్ యాదవ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల ఆరోగ్యం, సంక్షేమమే లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తామని పేర్కొన్నారు..

పెన్షన్ల పంపిణీలో ఓ మహిళ కన్నీటి గాథ..

- ఎమ్మెల్యే రాగమయి దంపతులు కంటతడి..
- ముఖ్యమంత్రికి రుణపడి ఉంటామన్న మహిళ



ఖమ్మం జిల్లా బ్యూరో ప్రజాబలం నవంబర్ 13:నా కుమారుడు అరుదైన తల సేమియా వ్యాధితో బాధపడుతున్నాడు. అతన్ని బ్రతికించుకునేందుకు నానా ఇబ్బందులు పడుతున్నాం.

ఎన్నో ఏళ్లు గడిచాయి.. ఎన్నో ప్రభుత్వాలు మారాయి.. అయినా కూడా ఏ ప్రభుత్వము కనికరించలేదు. నాలాంటి వాళ్లు ఈ రాష్ట్రంలో చాలామంది అమ్మల అందరి బాధలను ఆ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విన్నాడో.. ఏమో కానీ.. నాలాంటి కుమారులకు నూతనంగా పెన్షన్ అందించి, బ్రతుకుతాడన్న భరోసా కల్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మేము బ్రతికినంత కాలం రుణపడి ఉంటామంటూ ఓ మహిళ కాళ్ళ మీద పడి కన్నీటి పర్యంతమైన ఘటన శుక్రవారం ఖమ్మం జిల్లా తల్లాడలో చోటుచేసుకుంది. తల్లాడలో నూతన పెన్షన్ల మంజూరి పత్రాలను అందించే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఎంపీ రఘురామిరెడ్డి, సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి, దయానంద్ దంపతులు హాజరయ్యారు. ఈ సందర్భంగా తన బాధను వెలిబుచ్చేందుకు మాట్లాడేందుకు స్టేజి పైకి వచ్చిన తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామానికి చెందిన కృష్ణవేణి తన బాధను చెప్పుకుంటూ ముఖ్యమంత్రికి, ప్రభుత్వానికి రుణపడి ఉంటాను.. అన్న మాటలు అక్కడున్న ఎమ్మెల్యే దంపతులతో పాటు సభికుల కళ్ళల్లో నుంచి కన్నీరు కారాయి. తలసేమియా వ్యాధితో తనతో పాటు రాష్ట్రంలో అనేకమంది తల్లులు బాధపడుతున్నారని, ఈ వ్యాధిని ఆరోగ్యశ్రీలో చేర్పించి, నాలాంటి తల్లులకు కుమారులను బ్రతికించాలని, దీన్ని ఆరోగ్యశ్రీలో చేర్చాలని ముఖ్యమంత్రికి కన్నీరు ద్వారా విన్నవించారు. దీంతో అక్కడున్న ఎమ్మెల్యే దంపతులు, హాజరైన మహిళలందరూ కన్నీటి పర్యంతమయ్యారు.



కంటతడి పెట్టిన దయానంద్..

తలసేమియా వ్యాధితో తన కుమారుడు అనేక ఇబ్బందులు పడుతున్నాడని, కుమారున్ని బ్రతికించాలని ప్రసంగించిన ఆ మహిళ మాటలు విన్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నేత మట్టా దయానంద్ చలించిపోయారు. ఆయన మాట్లాడుతున్న సమయంలో తలసేమియా వ్యాధితో తన కూతురు కూడా మరణించిందని, ఇటువంటిది రాష్ట్రంలో ఏ తల్లులకు కూడా జరగకూడదని సభ్రత హృదయంతో నిమిషం పాటు కంటతడి పెట్టారు. అనంతరం మాట్లాడిన ఎమ్మెల్యే మట్టా రాగమయి తమ కూతురు కూడా ఆ వ్యాధితో చనిపోయిందని, ఆమె పేరు మీదనే అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు గుర్తు చేశారు. ఈ తలసేమియా వ్యాధి గురించి పార్లమెంటులో మాట్లాడాలని పక్కనే ఉన్న ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డికి
సభాముఖంగా తెలియజేశారు.

నాగుల చవితి సందర్భంగా పుట్టలో పాలు పోస్తున్న





- జిల్లా ఆత్మ కమిటీ చైర్మన్ చిటమట రఘు

ములుగు జిల్లా : శుక్రవారం మండల కేంద్రంలో నాగుల చవితి సందర్భంగా ఉదయానే తల స్నానాలు చేసి నాగుల చవితి రోజున భక్తిశ్రద్ధలతో కుటుంబ సమేతంగా నాగ దేవతకు పుట్టలో పాలు పోసి తన చల్లని చూపు తమ కుటుంబం పై ఉండాలని ఎలాంటి ఆటంకాలు జరగకుండా పిల్లా పాపలను చల్లంగా చూడాలని ఆ తల్లిని మనసారా కోరుకున్న మహిళలు పెద్ద ఎత్తున గుడి వద్దకు చేరుకొని పుట్టలో పాలు పోశారు నాగుల చవితి సందర్భంగా ములుగు జిల్లా ఆత్మ కమిటీ చైర్మన్ చిటమట రఘు ఎల్లమ్మ గుడి వద్ద ఉన్న నాగులమ్మ గుడికి వెళ్లి తన కుటుంబంతో పుట్టలో పాలు పోసి
తల్లికి మొక్కులు తీర్చుకున్నారు

పదేండ్ల పేదల ఎదురు చూపులకు తెర

- మండలంలో కొత్త పెన్షన్ ఆనందాల హోరు.
- కొత్త పెన్షన్ల మంజూరు చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం
- లబ్ధిదారులకు పెన్షన్ మంజూరు పత్రాలు అందజేసిన ఎంపీ, ఎమ్మెల్యే



ఖమ్మం జిల్లా బ్యూరో ప్రజాబలం నవంబర్ 13:తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నూతనంగా దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు వితంతు, ఆసరా, వితంతు ఒంటరి మహిళల నూతన పెన్షన్లను శుక్రవారం ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురామిరెడ్డి సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్ట దయానంద్ విజయకుమార్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. తల్లాడ లోని జిఎన్ఆర్ గార్డెన్లో మండల వ్యాప్తంగా 993 మందికి వృద్ధాప్య పెన్షన్ల పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన వృద్ధులు వితంతువులు దివ్యాంగులు మరియు ఇతర నిరుపేదలకు చేయూత పథకం ద్వారా ఆసరా పింఛన్లు అందిస్తోందన్నారు. ఈ పింఛన్లు ఆర్థికంగా వెనకబడిన కుటుంబాలకు ఎంతో అండగా నిలుస్తాయి అన్నారు ప్రతినెల పింఛను అందించడం ద్వారా వారి జీవనానికి ఆర్థిక భరోసా కల్పిస్తోందన్నారు మరియు పేదల సంక్షేమమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం చేయూత పింఛన్ పథకాన్ని అమలు చేస్తుందన్నారు అభివృద్ధి సంక్షేమ ధ్యేయంగా ముందుకు సాగుతున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అని సందర్భంగా వారు తెలిపారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరుపేదలకు అండగా ఉండాలనే లక్ష్యంతో ప్రతి ఒక్కరికి అర్హులైన వారికి కొత్త పెన్షన్లు మంజూరు చేశారని తెలిపారు. ప్రజలు వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు



పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద

తల్లాడ లోని కొత్తగూడెం రోడ్డులో జిన్నింగ్ మిల్లు వద్ద పత్తి కొనుగోలు కేంద్రాన్ని సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం మద్దతు ధరతో పత్తిని కొనుగోలు చేస్తుందని, రైతులందరూ మంచి ధర పొంది ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని కోరారు.

తాళ్ల జోసెఫ్ ను పరామర్శించిన ఎమ్మెల్యే

తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ తల్లాడ మండల ఉపాధ్యక్షులు తాళ్ల జోసెఫ్ ను సత్తుపల్లి ఎమ్మెల్యే మట్ట రాగమయి దయానంద్ పరామర్శించారు. ఇటీవల కాలుకు ఆపరేషన్ చేయించుకున్న ఆయనను ఎమ్మెల్యే పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ తల్లాడ మండల అధ్యక్షులు గొడుగునురి లక్ష్మారెడ్డి, జిల్లా కమిటీ నాయకులు, తల్లాడ మండలం అధికారులు, తల్లాడ మండలం సీనియర్ నాయకులు , మార్కెట్ కమిటీ చైర్మన్లు,తల్లాడ మండలం ముఖ్య నాయకులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు,టౌన్ శాఖ అధ్యక్షులు , గ్రామ శాఖ అధ్యక్షులు, మాజీ ప్రజా ప్రతినిధులు మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మద్యం మత్తులో భర్త దాడి.. భార్య మృతి



జహీరాబాద్, నవంబర్ 17 ప్రజాబలం ప్రతినిధి :మద్యం తాగేందుకు డబ్బులు ఇవ్వలేదనే కారణంతో భార్యపై భర్త కర్రతో దాడి చేయడంతో తీవ్రంగా గాయపడిన ఆమె చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన కోహీర్ మండలంలో చోటుచేసుకుంది. కోహీర్ ఎస్సై నరేష్ తెలిపిన వివరాల ప్రకారం.. కోహీర్ మండలం బదంపేట గ్రామానికి చెందిన భాగ్యమ్మకు సుమారు 15 ఏళ్ల క్రితం కోహీర్ గ్రామంలోని మిషన్ కాంపౌండ్‌కు చెందిన సురేష్ ఏ జైపాల్‌తో వివాహమైంది. వీరికి ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. సురేష్ మద్యానికి బానిసై, వ్యక్తిగత ఖర్చుల కోసం డబ్బులు ఇవ్వాలని భార్యతో తరచూ గొడవపడేవాడు. ఈ క్రమంలో శుక్రవారం ఉదయం 8.30 గంటల సమయంలో డబ్బులు ఇవ్వాలని భాగ్యమ్మతో గొడవపడ్డాడు. ఆమె నిరాకరించడంతో వంట పనులకు ఉపయోగించే బాబుల్ కర్రతో తలపై విచక్షణారహితంగా కొట్టాడు. దీంతో ఆమె తీవ్ర రక్తగాయాలతో కిందపడిపోయింది. ఈ విషయాన్ని గమనించిన కుమార్తె జస్సికా, నాగరిగారి అశోక్, అతని కుమారుడు ప్రశాంత్‌కు సమాచారం అందించింది. వారు వెంటనే భాగ్యమ్మను చికిత్స నిమిత్తం కోహీర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అలాగే గత నవంబర్ 8న దీపావళి పండుగ సందర్భంగా కూడా డబ్బుల విషయంలో గొడవపడి సురేష్ కత్తితో దాడి చేయడంతో భాగ్యమ్మ ఎడమ ముంజేతికి గాయమైనట్లు ఎస్సై తెలిపారు. ఈ ఘటనపై మృతురాలి అక్క బైకాడి శకుంతల ఫిర్యాదు మేరకు సురేష్ ఏ
జైపాల్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు
ఎస్సై నరేష్ వెల్లడించారు.

జహీరాబాద్ చెరుకు రైతులకు త్వరలో తీపి కబురు




జహీరాబాద్, నవంబరు 13 ప్రజాబలం ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రంలోని జహీరాబాద్ ప్రాంత చెరుకు రైతులకు త్వరలోనే ప్రభుత్వం నుంచి తీపి కబురు అందనుంది. చెరుకు మద్దతు ధరను టన్నుకు రూ. 5000/- గా నిర్ణయించాలని కోరుతూ జహీరాబాద్ రైతుల బృందం సెట్విన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి, సీడీసీ చైర్మన్ ముబీన్ గారి ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో తెలంగాణ రాష్ట్ర కేన్ కమిషనర్ నర్సిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించారు. ప్రస్తుతం పెరుగుతున్న సాగు ఖర్చులు, రైతులు ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులను వారు కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. ఆరుగాలం కష్టపడుతున్న చెరుకు రైతులకు మద్దతు ధర రూ. 5 వేలు ఇస్తేనే గిట్టుబాటు అవుతుందని, తక్షణమే ఈ మేర ధరను ప్రకటించి ఆదుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.రైతుల విన్నపాలపై కేన్ కమిషనర్ నర్సిరెడ్డి గారు సానుకూలంగా స్పందించారు. రాబోయే 3-4 రోజుల్లో చక్కెర ఫ్యాక్టరీల యాజమాన్యాలతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేస్తామని ఆయన రైతులకు హామీ ఇచ్చారు. అనంతరం సంబంధిత శాఖా మంత్రులతో విస్తృ తంగా చర్చించి, మద్దతు ధర పెంపుపై జహీరాబాద్ ప్రాంత రైతులకు త్వరలోనే తీపి కబురు అందజేస్తామని భరోసా ఇచ్చారు. ఈకార్యక్రమంలో జహీరాబాద్ నియోజకవర్గ చెరుకు రైతులు పాల్గొన్నారు.

ఏడవ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి
జిల్లా కార్యదర్శి నాగేశ్వరరావు పిలుపు



ఖమ్మం జిల్లా బ్యూరో ప్రజాబలం నవంబర్ 13:తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టియస్ యుటిఎఫ్) జిల్లా 7వ విద్యా మహాసభలను జయప్రదం చేయాలని జిల్లా కార్యదర్శి డిఎస్. నాగేశ్వరరావు ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు.టీఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షుడు బి.రామ్ చంద్ అధ్యక్షతన జరిగిన మండల కమిటీ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు.ఈనెల 15,16 తేదీల్లో మహాసభలు నవతేజ ఫంక్షన్ హాల్,ముదిగొండలో జరుగుతాయని ఈ సందర్భంగా భారత రాజ్యాంగం ఎన్నికల కమిషన్ సర్ అనే అంశంపై ప్రముఖ విద్యావేత్త, మాజీ ఎమ్మెల్సీ లక్ష్మణరావు ప్రసంగిస్తారని,జాతీయ విద్యా విధానం అమలు పాఠశాలలు, ఉపాధ్యాయులపై ప్రభావం గురించి ఓయూ ప్రొఫెసర్ ఆమంచి నాగేశ్వర్ ప్రసంగిస్తారని,ప్రభుత్వ విద్యారంగంఉపాధ్యాయ సమస్యలు ప్రభుత్వ వైఖరి అనే అంశంపై టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావ రవి ప్రసంగిస్తారని తెలియజేశారు.స్థానిక ముదిగొండ హైస్కూల్ నుండి ఫంక్షన్ హాల్ వరకు వేలాది మంది ఉపాధ్యాయులచే మహా ప్రదర్శన ఉంటుందని తెలియజేశారు. రాష్ట్ర ,జిల్లా నాయకులు మహాసభల్లో ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణ, ఉపాధ్యాయుల సంక్షేమం గురించి ప్రసంగిస్తారని, ప్రభుత్వ విద్యారంగ పటిష్టత,ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం చర్చలు చేసి తీర్మానాలు చేస్తామని తెలిపారు.సిపియస్ విధానం రద్దు చేయాలని, పిఆర్సీ అమలు చేయాలని,పెండింగ్ బిల్లులు చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. వందలాదిగా ఉపాధ్యాయులు హాజరై విద్యా మహాసభలను జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మూడ్ పుల్లయ్య, శ్రీదేవి, శంకర్రావు, నరసింహారావు,సింగ్య, నాగరాజు, రాఘవరావు, సక్రామ్,వసంతదేవి, శ్యామకుమార్ రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

వైద్య చికిత్సకు రూ.2.20 లక్షల ఎల్ఓసీ అందజేత



జహీరాబాద్, నవంబర్ 13 ప్రజాబలం ప్రతినిధి: న్యాల్కల్ మండలం మెటల్ కుంట గ్రామానికి చెందిన అలిగి బాగమ్మకు వైద్య చికిత్స నిమిత్తం రూ. 2.20 లక్షల విలువైన ఎల్ఓసీ పత్రాలను ఎమ్మెల్యే కొనింటి మాణిక్ రావు క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందులతో వైద్యం పొందలేని పేదలకు ప్రభుత్వం ద్వారా అండగా ఉంటామని తెలిపారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ గుండప్ప, మండల పార్టీ అధ్యక్షుడు తట్టు నారాయణ, సర్పంచ్ మచ్చేందర్, నాయకులు రాజేందర్ రెడ్డి, పీటర్
తదితరులు పాల్గొన్నారు.

ఏటూరునాగారం జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో
సర్పంచ్ కాకులమర్రి శ్రీలత ఆకస్మిక తనిఖీ

- మరుగుదొడ్లు నిర్మిస్తానని హామీ ఇచ్చిన బి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్ బాబు

ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి నవంబర్ 13:ఏటూరు నాగారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో స్థానిక సర్పంచ్ కాకులమర్రి శ్రీలత లక్ష్మణ్ బాబు పాఠశాలలో నెలకొన్న సమస్యలు తెలుసుకోవడానికి వచ్చి విద్యార్థులకు ఉన్న సమస్యలు మరుగుదొడ్లు లేవని తెలపడంతో వెంటనే మరుగు దొడ్లను నిర్మిస్తామని ఆమె విద్యార్థులకు ఇచ్చారు విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని, పాఠశాల అభివృద్ధికి గ్రామపంచాయతీ తరపున ఎల్లప్పుడూ సహాయ సహకారాలు ఉంటాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాకులమర్రి ప్రదీప్ రావు పులసం పురుషోత్తం,ఉప సర్పంచ్ పర్వతాల ఎల్లయ్య, వార్డు సభ్యులు కొండాయి చిన్ని, మాదరి మధు, గండేపల్లి నాగరాజు, ఏంపెల్లి రాజు, వీరన్న, బట్టు గోపి,



పెద్ద బోయిన బాలకృష్ణ, ఖాతా యాదగిరి, ఎస్.కె బాబా, పాంశాల ఉపాధ్యాయులు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామపంచాయతీ సిబ్బంది మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

వికారాబాద్ జిల్లా టి యు డబ్ల్యూ జె (ఐ జె యు)
జైంట్ సెక్రెటరీ రాములు కిఘనంగా సన్మానం



వికారాబాద్ నియోజకవర్గ ప్రతినిధి నవంబర్ 13 (ప్రజ బలం) వికారాబాద్ జిల్లా: మర్పల్లి మండలం వికారాబాద్ జిల్లా :టీయుడబ్ల్యూజే(ఐ జె యు) జిల్లా జెయింట్ సెక్రెటరీ మర్పల్లి మండలానికి చెందిన సీనియర్ రిపోర్టర్ రాములు ఎన్నికల కావడం చాలా సంతోషంగా ఉందని మర్పల్లి మండల నాయకులు పెద్దలు తోటి సహోదరులు సంతోషం వ్యక్తపరిచినట్లు తెలిపారు ఇలా జిల్లా స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు అంచలంచెలుగా గుర్తింపు పొందాలని తెలిపారు ప్రజలకు ప్రభుత్వానికి మధ్య ఒక బలమైన వారధిగా దృఢ సంకల్పంతో నీతి నిజాయితీ గా పత్రికలో రాణించి తనదైన శైలిలో గుర్తింపు పొంది జిల్లా బాధ్యతలు అప్పగించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు తనకు అప్పగించిన బాధ్యతను తోటి మిత్రులకు సహోదరులకు నా వంతు సహాయ సహకారాలు కృషి తప్పకుండా అందిస్తానని రాములు సార్ సంతోషం
వ్యక్తపరిచారు

ప్రతి కుటుంబానికి జీవిత బీమా భద్రత

- దేశంలోనే తొలిసారిగా తెలంగాణలో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం
- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ప్రణాళిక, విద్యుత్ శాఖల మంత్రి మల్లు భట్టి విక్రమార్క

ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి నవంబర్ 13 కలెక్టరేట్ : శుక్రవారం హైదరాబాద్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయం నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజుతో కలిసి ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం విధివిధానాలు, అమలు, నమోదు ప్రక్రియ, అవగాహన కార్యక్రమాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో ఉప ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ములుగు జిల్లా సమీకృత కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ, రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి ఆర్థిక భరోసా, జీవిత బీమా భద్రత కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకాన్ని రూపొందించిందని, ఇందుకు సంబంధించి రాష్ట్ర బడ్జెట్‌లో కూడా ప్రకటించినట్లు తెలిపారు.దేశంలో ఇప్పటివరకు ఏ రాష్ట్రంలోనూ లేనివిధంగా మొట్టమొదటిసారిగా తెలంగాణ రాష్ట్రంలో ఈ పథకాన్ని అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. కులం, మతం, వర్ణం, వర్గం, లింగం, ఆదాయంతో సంబంధం లేకుండా రాష్ట్రంలోని అన్ని కుటుంబాలకు ఈ పథకం వర్తిస్తుందని తెలిపారు. ఈ పథకం ద్వారా ప్రతి కుటుంబానికి రూ. 5 లక్షల జీవిత బీమా భద్రత కల్పించనున్నట్లు వెల్లడించారు. తెలంగాణలోని ప్రతి కుటుంబం ఈ పథకానికి అర్హమేనని, అర్హులైన కుటుంబాలన్నింటినీ పథకం పరిధిలోకి తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.
ఇప్పటివరకు అమలులో ఉన్న వివిధ బీమా పథకాలు కొన్ని వర్గాలకు, కొన్ని శాఖలకు మాత్రమే పరిమితమయ్యాయని, అందుకు భిన్నంగా రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి జీవిత బీమా భద్రత కల్పించేలా ఈ పథకాన్ని రూపొందించినట్లు తెలిపారు. దురదృష్టవశాత్తు కుటుంబ పెద్ద మరణించిన సందర్భంలో ఆ కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులకు గురికాకుండా భరోసా కల్పించడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశమని వివరించారు.
నవంబర్ 19న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని రాష్ట్రవ్యాప్తంగా ఒకేసారి లాంఛనంగా ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఇందుకు అవసరమైన ముందస్తు ఏర్పాట్లను జిల్లా కలెక్టర్లు పకడ్బందీగా చేపట్టాలని ఆదేశించారు.





● ప్రతి కుటుంబం వివరాలను నమోదు చేయాలి

రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన సామాజిక, ఆర్థిక సర్వే ద్వారా సేకరించిన కుటుంబాల వివరాలు, పౌరసరఫరాల శాఖ వద్ద అందుబాటులో ఉన్న రేషన్ కార్డుల సమాచారాన్ని ఆధారంగా చేసుకొని నమోదు ప్రక్రియ చేపట్టాలని సూచించారు. రేషన్ కార్డులు లేని కుటుంబాల వివరాలను కూడా సర్వే సమాచారం ఆధారంగా పరిశీలించి, పథకం పరిధిలోకి తీసుకురావాలని తెలిపారు.గ్రామీణ ప్రాంతాల్లో పంచాయతీరాజ్ శాఖ, పట్టణ ప్రాంతాల్లో మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్ల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. గ్రామాలు, వార్డులు, డివిజన్లలో అవసరానికి అనుగుణంగా ప్రత్యేక నమోదు కేంద్రాలను ఏర్పాటు చేసి, కుటుంబాలన్నీ తమ వివరాలను సులభంగా నమోదు చేసుకునేలా చర్యలు చేపట్టాలన్నారు.
నమోదు కేంద్రాల్లో సంబంధిత అధికారులు అందుబాటులో ఉండి, కుటుంబాల వివరాలను పరిశీలించి బీమా దరఖాస్తులను నమోదు చేయాలని తెలిపారు. నమోదు కేంద్రాల వివరాలు, తేదీలు, సమయాలను ప్రజలకు ముందుగానే తెలియజేయాలని సూచించారు.

● నామినీల ఎంపికపై కుటుంబాలకు స్పష్టమైన అవగాహన కల్పించాలి

బీమా పథకంలో నామినీల ఎంపికకు సంబంధించి కుటుంబాలకు పూర్తి స్వేచ్ఛ కల్పించినట్లు ఉప ముఖ్యమంత్రి తెలిపారు. బీమా మొత్తానికి ఒకరిని నామినీగా ఎంపిక చేసుకునే అవకాశం ఉండటంతో పాటు, ఒకరి కంటే ఎక్కువ మందిని నామినీలుగా ఎంపిక చేసుకొని తమకు నచ్చిన విధంగా బీమా మొత్తాన్ని పంపిణీ చేసుకునే అవకాశం కల్పించినట్లు వివరించారు.దరఖాస్తులను పూర్తి చేసిన అనంతరం కుటుంబ సభ్యులకు అందులోని వివరాలను పూర్తిగా చదివి వినిపించి, వారికి అర్థమయ్యేలా వివరించిన తర్వాతే సంతకాలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. తాము ఏ పథకం కోసం సంతకం చేస్తున్నారో, ఎవరిని నామినీలుగా ఎంపిక చేసుకున్నారో ప్రతి కుటుంబానికి స్పష్టంగా తెలియాలని ఆదేశించారు.

● ప్రతి ఇంటికీ పథకం సమాచారం చేరాలి

నవంబర్ 14 నుంచి ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకంపై రాష్ట్రవ్యాప్తంగా విస్తృత అవగాహన కార్యక్రమాలను చేపట్టాలని ఉప ముఖ్యమంత్రి ఆదేశించారు. గ్రామాలు, పట్టణాలు, మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్ల పరిధిలోని వార్డుల్లో ప్రతి కుటుంబానికి పథకం సమాచారం చేరేలా ప్రత్యేక కార్యాచరణ రూపొందించు కోవాలన్నారు. మీడియా ద్వారా పథకం లక్ష్యాలు, ప్రయోజనాలు, నమోదు విధానం, నామినీల ఎంపిక తదితర అంశాలపై విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు.నవంబర్ 17, 18 తేదీల్లో గ్రామాలు, పట్టణాల్లో పథకం అమలుకు సంబంధించిన సమాచారాన్ని ప్రజలకు ముందస్తుగా తెలియజేయాలన్నారు. అవసరమైన ప్రచార సామగ్రిని అందుబాటులో ఉంచి, ప్రతి కుటుంబానికి పథకంపై పూర్తి అవగాహన కల్పించేలా చర్యలు చేపట్టాలని తెలిపారు.

● పథకం అమలులో అత్యంత జాగ్రత్త వహించాలి

దేశంలోనే తొలిసారిగా ఇటువంటి పథకాన్ని అమలు చేస్తున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్లు అత్యంత జాగ్రత్తగా, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఉప ముఖ్యమంత్రి సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ అత్యంత ప్రతిష్ఠాత్మక పథకాన్ని విజ యవంతం చేసేందుకు జిల్లా స్థాయి నుంచి గ్రామస్థాయి వరకు అధికార యంత్రాంగం పూర్తి నిబద్ధతతో పనిచేయాలన్నారు.పథకం విధివిధానాలు, నమోదు ప్రక్రియ, అమలును రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు క్షుణ్ణంగా పర్యవేక్షిస్తారని తెలిపారు. ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ పథకం ప్రయోజనం ప్రతి కుటుంబానికి చేరేలా జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు.కుటుంబాల వివరాల నమోదులో ఖచ్చితత్వం పాటించాలి :: రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజుఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు మాట్లాడుతూ, కుటుంబాల జీవిత బీమా నమోదు ప్రక్రియను పూర్తిగా డిజిటలైజ్ చేసినట్లు తెలిపారు. నమోదు సమయంలో కుటుంబ సభ్యుల వివరాలు, బీమా ప్రయోజనం పొందే వారి వివరాలు, నామినీల సమాచారం ఖచ్చితంగా నమోదు చేయడం అత్యంత ముఖ్యమని అధికారులకు సూచించారు.
నవంబర్ 19 నుంచి తదుపరి 15 నుంచి 20 రోజుల వ్యవధిలో నమోదు ప్రక్రియను ప్రణాళికాబద్ధంగా ముందుకు తీసుకెళ్లాలని తెలిపారు. పథకం విధివిధానాలకు సంబంధించి ఏవైనా సందేహాలు ఉంటే సంబంధిత శాఖల ద్వారా నివృత్తి చేసుకొని, అమలులో ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా చర్యలు చేపట్టాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న ఈ పథకం దేశంలోనే ప్రత్యేకమైనదని, ప్రతి కుటుంబానికి జీవిత బీమా భద్రత కల్పించే ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అధికారులందరూ పూర్తి అంకితభావంతో పనిచేయాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఎం. సంపత్ రావు, డీఆర్డీఓ రవీందర్, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి, మున్సిపల్ కమిషనర్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అందోల్ అంబేద్కర్ సంఘంను అద్దంలా మారుస్తా



- అంబేద్కర్ సంఘం అధ్యక్షులు తాలూకా లక్ష్మణ్

అందోల్ నియోజకవర్గం ప్రతినిది నవంబర్ 13 (ప్రజాబలం): సంగారెడ్డి జిల్లా:అందోల్ అంబేద్కర్ సంఘాన్ని అద్దంలా తీర్చిదిద్దుతా ననిఅధ్యక్షులు తాలుక లక్ష్మణ్ అన్నారు, నూతనంగా నిర్మిస్తున్న పుట్టినరోజు వేడుకలకు, మరియు చిన్నచిన్న ఇంట్లో జరుపుకునె శుభకార్యాలకు, ఇది మినీ ఫంక్షన్ హాల్గ నామకరణం చేస్తామని అధ్యక్షుడులక్ష్మణ్అన్నారునాఎ దవీ కాలంఉన్నంతవరకు,ఈఅంబేద్కర్ సంఘం ఒక అద్దంలా మార్చడమే నా యొక్క లక్ష్యం అని ఆయన అన్నారు.మన కాలనీలో ఎవరికైనా సమస్య వస్తే,ఒక పెద్ద కొడు కుల వారి సమస్యలు నా సమస్య అనుకోని సమస్య తీర్చడమే నా లక్ష్యం అనిఅంబేద్కర్ సంఘం అధ్యక్షుడు తాలూకా లక్ష్మణ్ అన్నారు.ఈకార్యక్రమంలో తుపురపు సత్తయ్య, ఉషయ్య, కిష్టయ్య, అడివయ్యా, దాన య్య, పాపయ్య, కిష్టయ్య, వారికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు.....

ఎస్.ఆర్. నగర్ ఏసీపీ కి దీపావళి శుభాకాంక్షలు
తెలియజేసిన ఎమ్మార్పీఎస్ నాయకులు



అమీర్పేట్ (ప్రజాబలం ప్రతినిధి)నవంబర్ 13 :ఎస్.ఆర్. నగర్ ఏసీపీ రాఘవేందర్ రావు ని కలిసి దీపావళి శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మార్పీఎస్ సనత్ నగర్ నాయకులు పొలిమేర సంతోష్ కుమార్ మంగళారం ప్రసాద్ , రామేశ్వర్ రమేష్ , ముత్యాల వేణుగోపాల్ .

జోగిపేట మార్కెట్ యార్డులో రైతుల ధాన్యానికి రక్షణ కరువు



అందోల్ నియోజకవర్గం ప్రతినిధి నవంబర్ 13 (ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా: జోగిపేట మార్కెట్ యార్డులో రైతుల ధాన్యానికి రక్షణ కరువు,రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యానికి మార్కెట్ యార్డులో భద్రత లేకుండా పోతోంది,జోగిపేట మార్కెట్ యార్డులో రైతులు విక్రయానికి తీసుకొచ్చి ఆరబోసిన వరి ధాన్యాన్ని పందులు, యథేచ్ఛగా మేస్తున్నాయి. రైతులు ఎంతో శ్రమించి పండించిన పంట కళ్ల ముందే పందుల పాలవుతుండటంతో అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు,
మార్కెట్ యార్డులో ధాన్యాన్ని కాపాడాల్సిన అధికారులు, సిబ్బంది, తగిన చర్యలు తీసుకోవడం లేదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పందుల సంచారాన్ని అరికట్టేందుకు ఎలాంటి పటిష్టమైన చర్యలు లేకపోవడంతో ధాన్యం కలుషితం కావడమే కాకుండా, రైతులకు ఆర్థిక నష్టం వాటిల్లే పరిస్థితి నెలకొంది ఇప్పటికైనా సంబంధిత మార్కెట్ యార్డ్ అధికారులు స్పందించి పందుల, బెడదను అరికట్టాలని, రైతులు ఆరబోసిన ధాన్యానికి తగిన రక్షణ కల్పించాలని రైతులు కోరుతున్నారు.రైతుల పంటకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత అధికారులపై లేదా? అన్న ప్రశ్నకు అధికారులు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది.....

పోలీసు ఉద్యోగార్థులకు ఉచిత శిక్షణ.. జనరల్ స్టడీస్ మెటీరియల్ పంపిణీ

- మూడు కేంద్రాల్లో ఉచిత కోచింగ్‌కు ఉజ్వల్ ఫౌండేషన్ సహకారం



జహీరాబాద్, నవంబరు 13 ప్రజాబలం ప్రతినిధి: తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖలో చేపట్టనున్న నియామకాలకు సంబంధించి నిర్వహించనున్న పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతకు అండగా ఉజ్వల్ ఫౌండేషన్ ముందుకొచ్చింది. సంగారెడ్డి జిల్లా ఎస్పీ గారు, జిల్లా కలెక్టర్ గారి సహకారంతో జిల్లాలోని అర్హులైన యువతకు సంగారెడ్డి, జహీరాబాద్, జోగిపేట పట్టణాల్లో ఉచిత పోలీస్ ఉద్యోగ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు. ఈ శిక్షణ పొందుతున్న అభ్యర్థులకు ఉపయోగపడేలా ఉజ్వల్ ఫౌండేషన్ తరపున డాక్టర్ ఉజ్వల్ రెడ్డి జనరల్ స్టడీస్‌కు సంబంధించిన అధ్యయన సామగ్రిని మూడు శిక్షణ కేంద్రా లకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ఉజ్వల్ రెడ్డి మాట్లాడుతూ పోలీస్ ఉద్యోగాలు సాధించాలనే లక్ష్యంతో కష్టపడుతున్న నిరుద్యోగ యువతకు అవసరమైన విద్యా సహకారం అందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. పోటీ పరీక్షల్లో జనరల్ స్టడీస్ ఎంతో కీలకమని, అందుబాటులో ఉన్న సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ ప్రణాళికాబద్ధంగా చదవాలని విద్యార్థులకు సూచించారు. క్రమశిక్షణ, పట్టుదల, నిరంతర సాధనతో లక్ష్యాన్ని చేరుకోవచ్చని పేర్కొన్నారు. డీఎస్పీ సైదా నాయక్ మాట్లాడుతూ పోలీస్ ఉద్యోగాల కోసం సిద్ధమవుతున్న అభ్యర్థులు శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రతిరోజూ నిర్దేశిత సమయాన్ని చదువుకు కేటాయించి, గత ప్రశ్నపత్రాలను సాధన చేయాలని తెలిపారు. శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఏకాగ్రత, సమయపాలన కూడా విజయానికి ముఖ్యమని పేర్కొన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఉచిత శిక్షణ అవకాశాన్ని ఉపయోగించుకుని ఉద్యోగాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మహమ్మద్ యూనుస్, సీఐ రవి, ఎస్సైలు లవకుమార్, వినయ్ కుమార్, రాజేందర్ రెడ్డి, కౌన్సిలర్ రంగ అరుణ్, అతిక్, శ్రీకాంత్ రెడ్డి, అశ్విన్, పవన్, నర్సిమా తదితరులు పాల్గొన్నారు.

30 మంది ప్రయాణికులు ఉంటే మీ వద్దకే ఆర్టీసీ బస్సు


- కార్తీక మాస తీర్థయాత్రలు, టూర్లకు ప్రత్యేక బస్సుల ఏర్పాటు
- నర్సాపూర్ ఆర్టీసీ డిఎం రామ్మోహన్



కొల్చారం, నవంబర్ 13(ప్రజాబలం): ప్రతినిధి :కార్తీక మాసం సందర్భంగా భక్తులు, ప్రయాణికుల సౌకర్యార్థం తెలంగాణ ఆర్టీసీ ప్రత్యేక బస్సు సదుపాయాన్ని కల్పిస్తున్నట్లు నర్సాపూర్ ఆర్టీసీ డిపో మేనేజర్ రామ్ మోహన్ తెలిపారు. కనీసం 30 మంది ప్రయాణికులు ఒక బృందంగా ఉంటే వారు కోరుకున్న ప్రాంతానికి నేరుగా వారి వద్దకే ఆర్టీసీ బస్సును ఏర్పాటు చేస్తామని వెల్లడించారు.
శబరిమల, గాణుగాపూర్, యాదగిరిగుట్ట, శ్రీశైలం, అరుణాచలం, తిరుపతి, వేములవాడ తదితర ప్రముఖ పుణ్యక్షేత్రాలకు ప్రత్యేక బస్సులు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. ప్రయాణించే ప్రాంతం, దూరాన్ని బట్టి బస్సు చార్జీలు నిర్ణయించబడతాయని తెలిపారు.
ఈ అవకాశాన్ని భక్తులు, ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని డీఎం రామ్ మోహన్ సూచించారు. మరిన్ని వివరాలు, బస్సుల బుకింగ్ కోసం 6304754602 నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల బీమా భరోసా!

- నవంబర్ 19న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా ప్రారంభం
- 18--59 ఏళ్ల వయస్సు గల కుటుంబ పెద్దలకు అర్హత
- గ్రామ, వార్డు స్థాయిలో నమోదు శిబిరాలులి



మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం, నవంబరు 13: రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి ఆర్థిక భద్రత, సామాజిక రక్షణ కల్పించడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ప్రవేశపెట్టిందని జిల్లా కలెక్టర్ మను చౌదరి తెలిపారు. ఈ నెల 19న పథకాన్ని ప్రారంభించనున్నట్లు వెల్లడించారు.కుటుంబంలో సంపాదించే వ్యక్తికి 18 నుంచి 59 ఏళ్ల వయస్సు ఉండాలని, బీమా అర్హతను నిర్ధారించేందుకు ఆధార్ కార్డులో నమోదైన పుట్టిన తేదీని ప్రామాణికంగా తీసుకుంటారని పేర్కొన్నారు. పథకం కింద బీమా పొందిన వ్యక్తి మరణిస్తే వారి కుటుంబానికి ప్రభుత్వం రూ. 5 లక్షల బీమా పరిహారం అందజేస్తుందని వివరించారు. నమోదు ప్రక్రియలో కుటుంబ పెద్దతో పాటు నామినీ వివరాలను సేకరిస్తారని తెలిపారు.అర్హులైన వారిని నమోదు చేసేందుకు గ్రామ, వార్డు స్థాయిలో ప్రత్యేక శిబిరాలు నిర్వహిస్తారు. సేకరించిన వివరాలు, సంతకం చేసిన దరఖాస్తుల డిజిటల్ ప్రతులను బీమా సంస్థకు పంపిస్తారు.గ్రామీణ ప్రాంతాల్లో గ్రామపంచాయతీ కార్యదర్శి మరణ వివరాలను సేకరించి వెబ్‌పోర్టల్‌లో నమోదు చేస్తారు. అనంతరం ఎంపీడీవో పరిశీలించి, సీపీఓకు పంపిస్తారు. సీపీఓ, డీఆర్డీవో పరిశీలన అనంతరం జిల్లా కలెక్టర్ ఆమోదానికి సమర్పిస్తారు. కలెక్టర్ ఆమోదించిన క్లెయిమ్‌ను బీమా సంస్థకు పంపగా, సంస్థ పరిశీలించి నామినీ ఖాతాకు రూ. 5 లక్షలు బదిలీ చేస్తుంది.
పట్టణ ప్రాంతాల్లో మున్సిపాలిటీల పరిధిలో వార్డు అధికారి నుంచి మున్సిపల్ కమిషనర్, సీపీఓ, పీడీ మెప్మా స్థాయిలో పరిశీలన అనంతరం కలెక్టర్ ఆమోదంతో బీమా సంస్థకు పంపిస్తారు. మున్సిపల్ కార్పొరేషన్లలో వార్డు అధికారి, డిప్యూటీ కమిషనర్, మున్సిపల్ కమిషనర్ స్థాయిలో పరిశీలన, ఆమోదం అనంతరం క్లెయిమ్‌ను బీమా సంస్థకు పంపిస్తారని కలెక్టర్ వివరించారు.

చిన్నతనంలో కొన్ని టీకాలు వేయించుకోని వారు పెద్దయ్యాక తీసుకోవచ్చా.. వైద్య నిపుణులు ఏం చెబుతున్నారు..?

చిన్నతనంలో వేయించుకోవాల్సిన టీకాలు సమయానికి తీసుకోలేకపోయినంత మాత్రాన వ్యాధుల నుంచి రక్షణ పొందే అవకాశం పూర్తిగా కోల్పోయినట్లు కాదు. కొన్ని టీకాలను పెద్దయ్యాక కూడా తీసుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు. వయసు, గతంలో తీసుకున్న టీకాల వివరాలు, ఆరోగ్య పరిస్థితులను పరిశీలించిన తర్వాత వైద్యులు అవసరమైన టీకాలను సూచిస్తారు. చిన్నతనంలో అనారోగ్యం, అవగాహన లేకపోవడం, ఆర్థిక ఇబ్బందులు లేదా వైద్య సదుపాయాలు అందుబాటులో లేకపోవడం వంటి కారణాలతో కొందరు పిల్లలకు టీకాలు సకాలంలో అందవు. మరికొందరికి చిన్నతనంలో ఏయే టీకాలు వేయించారో సరైన రికార్డులు కూడా ఉండవు. అయితే దీనివల్ల జీవితాంతం ఆ వ్యాధుల నుంచి రక్షణ పొందలేమని భావించకూడదు. తప్పిపోయిన టీకాలను తర్వాత వేయించుకునే విధానాన్ని క్యాచ్-అప్ వ్యాక్సినేషన్ అంటారు. వయసు పెరిగేకొద్దీ రోగనిరోధక శక్తి తగ్గడం, దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలు ఉండడం వల్ల పెద్దలకు కూడా కొన్ని ఇన్ఫెక్షన్ల ముప్పు ఎక్కువగా ఉంటుందని వైద్యులు చెబుతున్నారు. వారు ఇన్ఫెక్షన్లకు గురైతే ఇంట్లోని పిల్లలు, వృద్ధులకు కూడా వ్యాధులు వ్యాపించే అవకాశం ఉంటుంది.టీకాలకు పరిమితులు ఉంటాయా..చిన్నతనంలో మిస్సైన ప్రతి టీకాను పెద్దయ్యాక తీసుకోవచ్చని మాత్రం అనుకోకూడదు. కొన్ని టీకాలకు వయోపరిమితులు ఉంటాయి. మరికొన్ని నిర్దిష్ట ఆరోగ్య సమస్యలు లేదా ప్రమాద కారకాలు ఉన్నవారికే సిఫారసు చేస్తారు. హెపటైటిస్ బి టీకా కాలేయాన్ని ప్రభావితం చేసే వైరస్ నుంచి రక్షణ కల్పిస్తుంది. చిన్నతనంలో ఈ టీకా తీసుకోని వారు లేదా పూర్తి మోతాదులు తీసుకోని వారికి వైద్యులు సూచిస్తారు.
హెపటైటిస్ ఎ టీకా కలుషితమైన ఆహారం, నీటి ద్వారా వ్యాపించే వైరస్ నుంచి రక్షణ ఇస్తుంది. గతంలో టీకా తీసుకోని వారు, రోగనిరోధక శక్తి లేని వారు, కొన్ని ఆరోగ్య సమస్యలు లేదా ఇతర ప్రమాద కారకాలు ఉన్నవారు దీన్ని తీసుకోవాల్సి వస్తుంది.మీజిల్స్, గవదబిళ్లలు, రుబెల్లా వ్యాధుల నుంచి రక్షణ ఇచ్చే ఎంఎంఆర్ టీకా కూడా అవసరమైన పెద్దలకు సూచిస్తారు. ముఖ్యంగా వైద్య నిబ్బంది, ఈ వ్యాధులు సోకే అవకాశం ఎక్కువగా ఉన్నవారు తమ టీకాల వివరాలను పరిశీలించుకోవాలి. గతంలో చికెన్‌పాక్స్ రాని, దానికి టీకా తీసుకోని పెద్దలకు వరిసెల్లా టీకా అవసరమవుతుంది. పిల్లలతో పోలిస్తే పెద్దలలో చికెన్‌పాక్స్ వల్ల కొన్నిసార్లు తీవ్రమైన సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది.
ఈ వ్యాధులకు అవసరమే..ధనుర్వాతం, డిఫ్తీరియా, కోరింత దగ్గు నుంచి రక్షణ ఇచ్చే టీడాప్ టీకా కూడా ముఖ్యమైనదే. యుక్తవయసులో ఈ టీకా తీసుకోని పెద్దలకు ఒక మోతాదు అవసరమవుతుంది. ఆ తర్వాత వైద్యుల సూచన మేరకు ధనుర్వాతం, డిఫ్తీరియా నివారణకు బూస్టర్ మోతాదులు తీసుకోవాలి. గర్భిణులు ప్రతి గర్భధారణ సమయంలో టీడాప్ టీకా తీసుకోవాలని సూచిస్తారు. దీనివల్ల పుట్టబోయే బిడ్డకు కోరింత దగ్గు నుంచి రక్షణ లభిస్తుంది. హెచ్‌పీవీ టీకా గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌తోపాటు మరికొన్ని క్యాన్సర్లకు కారణమయ్యే వైరస్ రకాల నుంచి రక్షణ కల్పిస్తుంది. సాధారణంగా యుక్తవయసులో వేయించడం ఉత్తమమైనప్పటికీ, వయసు, గతంలో తీసుకున్న టీకాల వివరాల ఆధారంగా కొందరు పెద్దలకు కూడా ఇది ఉపయోగపడుతుంది.ఇన్‌ఫ్లుయెంజా టీకాను ప్రతి సంవత్సరం తీసుకోవాలని కొన్ని వర్గాల పెద్దలకు సూచిస్తారు. ముఖ్యంగా వృద్ధులు, ఇతర అనారోగ్య సమస్యలు ఉన్నవారికి ఇది అవసరం అవుతుంది. న్యుమోకాకల్ టీకా న్యుమోనియా, మెదడు పొరల వాపు, రక్తంలో ఇన్ఫెక్షన్ల వంటి సమస్యల నుంచి రక్షణ కల్పిస్తుంది. వృద్ధులు, దీర్ఘకాలిక వ్యాధులు



లేదా బలహీనమైన రోగనిరోధక శక్తి ఉన్నవారికి దీన్ని సూచిస్తారు. అలాగే చికెన్‌పాక్స్‌కు కారణమయ్యే వైరస్ మళ్లీ క్రియాశీలమై వచ్చే షింగిల్స్ నివారణకు కూడా టీకా అందుబాటులో ఉంది. వయసు పెరిగినవారికి, రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్న కొందరికి ఇది అవసరమవుతుంది.
ఎవరు తీసుకోకూడదు..?దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడేవారు, రోగనిరోధక శక్తి బలహీనంగా ఉన్నవారు కొన్ని ఇన్ఫెక్షన్ల నుంచి అదనపు రక్షణ పొందాల్సి ఉంటుంది. కాలేయం, మూత్రపిండాలు, గుండె, ఊపిరితిత్తులకు సంబంధించిన సమస్యలు ఉన్నవారిలో ఇన్ఫెక్షన్లు తీవ్రమయ్యే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. అలాగే వైద్య సిబ్బంది వంటి వృత్తిపరంగా ఇన్ఫెక్షన్లకు గురయ్యే అవకాశం ఉన్నవారు కూడా తమ టీకాల వివరాలను వైద్యులతో సమీక్షించుకోవాలి. చిన్నతనంలో టీకాలు వేయించుకున్న రికార్డులు లేకపోయినా ఆందోళన చెందాల్సిన అవసరం లేదు.
ముందుగా వైద్యుడిని సంప్రదించి మీ వయసు, ఆరోగ్య పరిస్థితులు, గత టీకాల వివరాలను తెలియజేయాలి. ఇంట్లో ఉన్న టీకా కార్డులు, ఆసుపత్రి రికార్డులు, పాత వైద్య పత్రాలను పరిశీలించాలి. ఏ టీకాలు మిస్సయ్యాయో వైద్యుడిని అడిగి తెలుసుకోవాలి.
జాగ్రత్తలు తప్పనిసరి..వైద్యులు సూచించిన మోతాదులు, వాటి మధ్య ఉండాల్సిన వ్యవధిని తప్పనిసరిగా పాటించాలి. భవిష్యత్తులో మోతాదులు మిస్సవకుండా టీకాల రికార్డులను భద్రపరచుకోవాలి. కొన్ని ప్రత్యక్ష టీకాలు గర్భధారణ సమయంలో లేదా నిర్దిష్ట రోగనిరోధక సమస్యలు ఉన్నవారికి సరిపడవు. అందువల్ల వైద్యుల సలహా లేకుండా టీకాలు వేయించుకోకూడదు.

ఇళ్లలోకి గండు చీమలు ఎందుకు వస్తాయి? వాటిని చంపకుండానే తరిమికొట్టే సులువైన చిట్కాలు

ఇంట్లో ఎక్కడ చూసినా నల్లటి గండు చీమలు బారులు తీరి కనిపిస్తున్నాయా? తీపి పదార్థాలు, ఆహారపు తునకలు కనిపిస్తే చాలు.. క్షణాల్లో అక్కడ వాలిపోయి ఇబ్బంది పెడుతున్నాయా? సాధారణ చీమలతో పోలిస్తే ఇవి కాస్త పెద్దవిగా ఉండి, కుడితే వచ్చే మంట, దురద కూడా తీవ్రంగా ఉంటాయి.
గండు చీమలు.. ఇవి చుడటానికి సైజులో పెద్దగా ఉంటాయి. సాధారణంగా చీమలు కనిపిస్తే మనం అంత పెద్దగా పట్టించుకోం. కానీ, పెద్ద సైజులో ఉండే గండు చీమలు ఇంట్లోకి చేరాయంటే మాత్రం కాస్త జాగ్రత్త పడాల్సిందే. ఇవి ఆహార పదార్థాలను పాడు చేయడమే కాకుండా, ఒక్కోసారి చర్మంపై కుట్టి తీవ్రమైన నొప్పి, అలర్జీలకు కారణమవుతాయి. చాలా మంది వీటిని తరిమికొట్టడానికి ఘాటైన కెమికల్ మందులు వాడుతుంటారు.అయితే, ఇలాంటి కెమికల్ మందులు వాడితే ఇంట్లో చిన్న పిల్లలు, పెంపుడు జంతువులకు ప్రమాదం ఉండొచ్చు. కానీ ఎలాంటి రసాయనాలు లేకుండా కేవలం మన వంటింట్లో దొరికే సహజ పదార్థాలతోనే ఈ గండు చీమలకు శాశ్వతంగా చెక్ పెట్టొచ్చు. అసలు గండు చీమలు ఇంట్లోకి ఎందుకు వస్తాయి? చలికాలంలో వీటి బెడద ఎందుకు ఎక్కువగా ఉంటుంది? వీటిని వదిలించే చిట్కాలేంటో ఇప్పుడు తెలుసుకుందాం.

ఎన్టీఆర్, కళ్యాణ్ రామ్‌లతో త్రివిక్రమ్.. ఒక్క ఫోటోతో రూమర్స్‌కు చెక్ పెట్టిన నాగవంశీ
పవన్ కళ్యాణ్ తన ఇంటిని పిల్లలకు గిఫ్ట్‌గా ఇచ్చేశారా..? భార్యాపిల్లల పేరిట ఏమేం ఆస్తులు ఉన్నాయి?
ఏకంగా 22 కిలోల బరువు తగ్గిన ఎం.ఎం. కీరవాణి.. 'వారణాసి' సంగీత దర్శకుడిపై అనుపమ్ ఖేర్ ప్రశంసలు
'నువ్వో పనికిమాలినోడివి' పార్లమెంట్‌లో మాజీ ప్రధానిపై రెచ్చిపోయిన నెతన్యాహు భార్య.. వీడియో వైరల్
?ఆహారం కోసం: తీపి పదార్థాలు, పంచదార, బెల్లం, నూనె పదార్థాలు, నేలపై పడిన ఆహారపు తునకల వాసనను ఇవి చాలా దూరం నుంచే పసిగడతాయి.
నీరు,తేమ: పైపుల లీకేజీలు, సింక్ కింద ఉండే తేమ, బాత్రూమ్ మూలల్లో నిలిచే నీటి కోసం ఇవి ఇంట్లోకి వస్తాయి.
ఆవాసం: పాత చెక్క తలుపులు, ఫర్నిచర్, గోడల పగుళ్లలో ఇవి



సురక్షితంగా గూడు కట్టుకుని సంతతిని పెంచుకుంటాయి.
చలికాలం మొదలవ్వగానే బయట వాతావరణం చల్లబడుతుంది. ఈ సమయంలో చీమలకు బయట ఆహారం దొరకడం కష్టమవుతుంది. అంతేకాకుండా, బయట ఉండే చలి నుంచి రక్షణ పొందడానికి వెచ్చని ప్రదేశాల కోసం వెతుకుతూ ఇవి ఇళ్లలోకి చేరతాయి. ముఖ్యంగా వంటింట్లో ఉండే వెచ్చదనం, గోడల మధ్య ఉండే ఖాళీలు, ఎలక్ట్రానిక్ వస్తువుల వెనుక భాగం వీటికి అనుకూలంగా ఉండటంతో చలికాలంలో వీటి సంచారం ఎక్కువగా కనిపిస్తుంది.
తెల్ల వెనిగర్, నీటి స్ప్రే: చీమలు ఒకదాని వెనుక ఒకటి బారులు తీరడానికి అవి విడుదల చేసే 'ఫెరోమోన్స్' అనే వాసనే కారణం. ఒక స్ప్రే బాటిల్‌లో సమాన పరిమాణంలో వెనిగర్, నీరు కలిపి చీమలు తిరిగే దారుల్లో, కిటికీలు, తలుపుల వద్ద స్ప్రే చేయండి. వెనిగర్ ఘాటైన వాసనకు ఆ ఫెరోమోన్ వాసన పోయి, చీమలు దారి తప్పి వెళ్లిపోతాయి.
దాల్చినచెక్క, లవంగాలు: దాల్చినచెక్క, లవంగాల ఘాటైన సువాసనను గండు చీమలు అస్సలు తట్టుకోలేవు. చీమలు వచ్చే మార్గంలో దాల్చినచెక్క పొడిని చల్లడం లేదా అక్కడక్కడా లవంగాలు ఉంచడం వల్ల అవి ఆ దరిదాపుల్లోకి కూడా రావు.నిమ్మరసం లేదా నిమ్మ తొక్కలు: నిమ్మకాయలోని సిట్రిక్ యాసిడ్ చీమలకు శత్రువు లాంటిది. ఇల్లు తుడిచే నీటిలో కొద్దిగా నిమ్మరసం కలుపుకోవచ్చు. లేదా నిమ్మ తొక్కలను చీమలు వచ్చే పగుళ్ల వద్ద ఉంచితే అవి పారిపోతాయి.పెప్పర్‌మింట్ ఆయిల్: ఒక కప్పు నీటిలో 10-15 చుక్కల పెప్పర్‌మింట్ ఎసెన్షియల్ ఆయిల్ కలిపి స్ప్రే చేయండి. లేదా దూది ఉండలను ఈ నూనెలో ముంచి కిచెన్ క్యాబినెట్లు, మూలల్లో పెడితే గండు చీమల బెడద తగ్గుతుంది.
మిరియాల పొడి లేదా పసుపు: గండు చీమలు కన్పించే చోట నల్ల మిరియాల పొడి లేదా పసుపు చల్లండి. వీటి ఘాటుకు చీమలు ఆ ప్రాంతాన్ని వదిలి వెళ్లిపోతాయి.
బోరిక్ పౌడర్, పంచదార: ఒక స్పూన్ బోరిక్ పౌడర్, ఒక స్పూన్ పంచదార పొడిని కొద్దిగా నీటిలో కలిపి పేస్ట్‌లా చేయండి. దీన్ని చిన్న కాగితపు ముక్కలపై రాసి చీమలు తిరిగే మూలల్లో పెట్టండి (చిన్నపిల్లలు, పెంపుడు జంతువులకు అందకుండా జాగ్రత్త వహించాలి). తీపి కోసం వచ్చిన చీమలు దీన్ని తిని పూర్తిగా నశిస్తాయి.రాత్రి పడుకునే ముందు వంటింట్లో సింక్‌లో అంట్లు లేకుండా శుభ్రం చేయండి.పంచదార, బెల్లం, బిస్కెట్ల డబ్బాలకు గాలి చొరబడని మూతలు పెట్టండి.
గోడలకు ఉన్న చిన్న చిన్న పగుళ్లు, రంధ్రాలను వైట్ సిమెంట్ లేదా కౌల్క్‌తో మూసేయండి.తడి చెక్క వస్తువులు, లీకవుతున్న కుళాయిల్ని వెంటనే రిపేర్ చేయించండి.గమనిక
గండు చీమలు కుట్టిన చోట విపరీతమైన వాపు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటి తీవ్రమైన అలర్జీ లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యుడిని సంప్రదించాలి. ఇక, ఈ సమాచారం కేవలం అవగాహన కోసం మాత్రమే. కొన్ని అధ్యయనాలు, సంబంధిత నిపుణుల ప్రకారం ఈ వివరాలు అందించడం జరిగింది. ఇంట్లోని పరిస్థితులు, వాడే పరిమాణం బట్టి ఫలితాలు మారొచ్చు. వీటిని పాటించడం మీ వ్యక్తిగత నిర్ణయం మాత్రమే.

‘డయల్ 100 రెస్పాన్స్ మరింత మెరుగుపరిచేలా పని చేస్తా’ : బాధ్యతలు స్వీకరించిన కొత్త సీపీ



హైదరాబాద్: హైదరాబాద్ నగరానికి కొత్త కొత్వాల్‌గా డాక్టర్ మహేశ్ మురళీధర్ భగవత్ నియమితులయ్యారు. నగర పోలీసింగ్‌పై మంచి అవగాహన, శాంతి భద్రతల పరిరక్షణలో సుదీర్ఘ అనుభవం, మానవ అక్రమ రవాణా నిరోధంలో అంతర్జాతీయ గుర్తింపు లాంటి ప్రత్యేకతలు కలిగిన 1995 బ్యాచ్ ఐపీఎస్ అధికారి ఇప్పుడు భాగ్యనగర పోలీస్ బాస్‌గా బాధ్యతలు చేపట్టారు. గతంలో హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ పోలీసింగ్‌లో కీలక బాధ్యతలు నిర్వహించిన మహేశ్ భగవత్, ఇప్పుడు నగర పోలీస్ వ్యవస్థకు నాయకత్వం వహిస్తున్నారు.“హైదరాబాద్‌లో పలు హోదాల్లో పని చేశాను. హైదరాబాద్ కమిషనరేట్ చాలా విస్తరించింది. ఇప్పటికే కొత్త జోన్లు కలిశాయి. నగరంలో శాంతి భద్రతలు, మహిళా భద్రత ప్రధాన అంశంగా తీసుకోవాలి. ట్రాఫిక్ కూడా కీలకమైన అంశమే. ప్రతి ఏటా 1.80 లక్షల మంది రోడ్డు ప్రమాదాల్లో చనిపోతున్నారు. రోడ్డు భద్రత కూడా కీలక అంశం. భూ తగాదాల్లో దాడులు జరుగుతున్నాయి. వీటిపై కఠిన చర్యలు తీసుకుంటాం. హైదరాబాద్?లో అనుభవం ఉన్న అధికారులు ఉన్నారు. అందరం కలిసి పని చేస్తాం. గతంలో సీపీగా పనిచేసిన సీవీ ఆనంద్, సజ్జనర్?లు ప్రారంభించిన కార్యక్రమాలు కొనసాగిస్తూ, ప్రజా సేవలో మరికొన్ని సేవలు తీసుకొస్తాం. డయల్ 100 రెస్పాన్స్ మరింత మెరుగుపరిచేలా పని చేస్తా.” – మహేశ్? భగవత్, హైదరాబాద్ సీపీమహేశ్ భగవత్ గతంలో నిర్వర్తించిన బాధ్యతలుమహేశ్ భగవత్‌కు రాజధాని పోలీసింగ్‌పై విశేష అనుభవం ఉంది. గతంలో హైదరాబాద్ నగరంలోని వివిధ జోన్లలో డీసీపీగా పని చేశారు. సున్నితమైన సౌత్‌జోన్ బాధ్యతలు కూడా నిర్వహించారు. ఆదిలాబాద్, కడప, గుంటూరు, ఖమ్మం, నల్గొండ జిల్లాల ఎస్పీగా పనిచేశారు. సైబరాబాద్‌లో డీసీపీగా, అంతర్గత భద్రత విభాగం ఐజీగా బాధ్యతలు నిర్వర్తించారు.2016లో ఏర్పాటైన రాచకొండ కమిషనరేట్‌కు తొలి పోలీస్ కమిషనర్‌గా నియమితులై సుమారు ఆరున్నరేళ్ల పాటు సేవలందించారు. 2022లో సీఐడీ అదనపు డీజీగా బాధ్యతలు చేపట్టారు. ఈ సమయంలోనే కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సీఈఐఆర్ వ్యవస్థలో తెలంగాణను భాగస్వామ్యం చేయడంలో కీలక పాత్ర పోషించారు. 2024 జులై 10 నుంచి రాష్ట్ర డీజీపీ లా అండ్ ఆర్డర్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఇప్పుడు అత్యంత కీలకమైన హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌గా ప్రభుత్వం నియమించింది.అక్రమ రవాణా నిరోధంలో కీలక పాత్రపోలీస్ అధికారిగా నేర నియంత్రణతో పాటు సామాజిక బాధ్యతలోనూ మహేశ్ భగవత్ తనదైన ముద్ర వేశారు. ముఖ్యంగా మానవ అక్రమ రవాణా నిరోధంలో ఆయన సేవలకు అంతర్జాతీయ గుర్తింపు లభించింది. 2004 నుంచి 2022 మధ్య 2 వేలకు పైగా మహిళలు, చిన్నారులను అక్రమ రవాణా ముఠాల చెర నుంచి ం ప్రమాదకర పరిశ్రమల్లో పని చేస్తున్న సుమారు 7 వేల మంది బాల, వెట్టి కార్మికులకు విముక్తి కల్పించడంలో కీలకంగా వ్యవహరించారు.

విధులకు గైర్హాజరైన హెచ్ఎం, ఆరుగురు ఉపాధ్యాయులకు షోకాజ్ నోటీసులు జారీ



మహబూబ్‌నగర్: విధులకు గైర్హాజరైన హెచ్ఎం, ఆరుగురు ఉపాధ్యాయులకు షోకాజ్ నోటీసులు (జారీ చేయాలని అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయ సంబంధిత అధికారులను ఆదేశించారు. జడ్చర్ల మండలం నస్రుల్లాబాద్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను శుక్రవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడి)తో పాటు ఆరుగురు ఉపాధ్యాయులు(ఎలాంటి ముందస్తు అనుమతి లేకుండా విధులకు గైర్హాజరైనట్లు గుర్తించారు. దీనిపై అదనపు కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేస్తూ, విధులకు గైర్హాజరైన ప్రధానోపాధ్యాయుడు, ఆరుగురు ఉపాధ్యాయులకు వివరణ కోరుతూ షోకాజ్ నోటీసులు జారీ చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారిని ఆదేశించారు.ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల హాజరు, సమయపాలన విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావివ్వరాదని స్పష్టం చేశారు. ఉపాధ్యాయులు బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తూ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వ పనితీరుపై అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.

బీర్ల ఐలయ్య బ్రోకర్ లెక్క మాట్లాడుతున్నడు




హైదరాబాద్ : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సింగరేణి ప్రాంతంలో మూడు మీటింగ్ విజయవంతం కావడంతో కాంగ్రెస్ నాయకులు ఓర్వలేక ఇష్టమున్నట్లు మాట్లాడుతున్నారని మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ ఆరోపించారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి , .బీ ఆర్ ఎస్ నేత ఒంటెద్దు నరసింహ రెడ్డితో కలసి ఆయన మాట్లాడారు. సింగరేణి కార్మికుల సమస్యలతో మాట్లాడగానే 34శాతం లాభాల వాటాను ప్రభుత్వం ప్రకటించిందని, ఆదిలాబాద్,నిర్మల్ రైతు గర్జనలో కూడా అత్య అద్భుతమైన ప్రసంగం చేశారని గుర్తుచేశారు.ప్రతిపక్ష నేతగా కేటీఆర్ ప్రజా సమస్యలపై హుందాగా మాట్లాడుతుండగా కాంగ్రెస్ నాయకుడు బీర్ల ఐలయ్య విప్ పదవి కోసం బ్రోకర్‌లా మాట్లాడుతున్నారని విమర్శించారు. మొన్న డిఫెండర్ కారు కొని అందరికీ దావత్ ఇచ్చాడని, ఇచ్చిన తర్వాత అది వైరల్ కావడంతో కొడుకు కొనిచ్చాడని మాట మార్చాడని దుయ్యబట్టారు. స్కూల్‌లో చదువుతున్న కొడుకు కారును ఎలా కొనిస్తాడని అనుమానం వ్యక్తం చేశారు. ఒక్క కంపెనీలో భూములు అమ్మి అనేక మందిని మోసం చేసినందుకే మోసగాడు, బ్రోకర్ అంటున్నానని వెల్లడించారు.కేసీఆర్ కట్టించిన యాదాద్రి ఆలయం చూపించి ప్రజలను మోసం చేసిన ఘనత బీర్లకే దక్కిందని పేర్కొన్నారు. రైతుల ఎండిన పంటలు పరిశీలించి వారికి నష్ట పరిహారం ఇచ్చే దమ్ము ప్రభుత్వానికి ఉందా అంటూ ప్రశ్నించారు. గడ్డం పెంచుకుంటే నాలాగా అవుతారా అంటు ఎగతాళి చేతున రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను తిప్పి కొట్టారు. ఓటు నోటు కేసులో దొంగలాగా చిక్కిన మీరు అలాంటి దొంగ లాగా కేటీఆర్ ఎందుకు అవుతాడని అన్నారు. భారత్ సమ్మిట్‌ను ప్రజల సొమ్ము తో ఎందుకు పెడుతున్నా రని విమర్శించారు. సమ్మిట్‌ల పేరిట ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తరువాత బిర్లా ఐలయ్య స్పెక్ట్రా మీద విచారణ జరిపిస్తామని స్పష్టం చేశారు.

ధరణి అక్రమాలపై సీఐడీ కీలక ఆపరేషన్ - 9 మంది అరెస్ట్



హైదరాబాద్:తెలంగాణలో ధరణి పోర్టల్ భూ రికార్డుల అక్రమాల వ్యవహారంపై సీఐడీ తన దర్యాప్తును వేగవంతం చేసింది. ఈ కేసులో తాజాగా మరో ఐదుగురిని అదుపులోకి తీసుకున్నారు. తొలుత నలుగురిని అరెస్ట్ చేసిన సీఐడీ, తాజా చర్యలతో ఈ కేసులో ఇప్పటివరకు బాధ్యులైన తొమ్మిది మందిపై చట్టరీత్యా చర్యలు తీసుకున్నట్లయింది. ధరణి అక్రమాల గుట్టు రట్టు చేసేందుకు సీఐడీ అధికారులు రెండు రోజుల పాటు (గురువారం రాత్రి, శుక్రవారం) రాష్ట్రవ్యాప్తంగా భారీ ఆపరేషన్ నిర్వహించారు. ఇందుకోసం 15 ప్రత్యేక బృందాలను రంగంలోకి దించి ఏకకాలంలో విస్తృత తనిఖీలు చేపట్టారు.ధరణి పోర్టల? అక్రమాలపై ఆరా!రాజధాని హైదరాబాద్‌తో పాటు రంగారెడ్డి, మేడ్చల్, భువనగిరి, గజ్వేల్ తదితర కీలక ప్రాంతాల్లో ఈ సోదాలు సాగాయి. ధరణి పోర్టల్ రోజువారీ నిర్వహణలో కీలకంగా వ్యవహరించిన ఆపరేటర్లను, డేటా ఎంట్రీ సిబ్బందిని లక్ష్యంగా చేసుకుని సీఐడీ అధికారులు క్షుణ్ణంగా విచారించారు. పోర్టల్‌లోకి అక్రమంగా లాగిన్ అయి, విలువైన భూముల యాజమాన్య హక్కులను మార్చినట్లు సీఐడీ ప్రాథమికంగా ఆధారాలు సేకరించింది. సీఐడీ ప్రాథమిక విచారణ అనంతరం వీరిలో నలుగరి పాత్రపై స్పష్టత రావడంతో వారిని అరెస్ట్ చేసింది.ముఖ్యంగా న్యాయస్థానాల్లో ఉన్న కోర్టు కేసులు, కోర్టు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను ఆసరాగా చేసుకుని రికార్డుల్లో అక్రమ మార్పులు చేసినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దీనికి తోడు అత్యంత విలువైన భూదాన్ భూములకు అక్రమంగా బై నంబర్లు సృష్టించి, వాటి యాజమాన్య హక్కులను ఇతరులకు కట్టబెట్టిన ఉదంతాలపై సీఐడీ దర్యాప్తు బృందాలు ప్రత్యేకంగా దృష్టి సారించాయి. అయితే ఈ ఆపరేషన్ గురించి సీఐడీ ఉన్నతాధికారులు గోప్యతను పాటిస్తున్నారు. మరో ఒకటి రెండు రోజుల్లో ఈ అంశానికి సంబంధించి స్పష్టత వచ్చే అవకాశం ఉంది.దర్యాప్తు వేగవంతం చేసిన సీఐడీఈ భారీ కుంభకోణంపై సమగ్ర విచారణ కోసం సీఐడీ డీజీ చారుసిన్హా నేతృత్వంలో ఏడుగురు ఉన్నతాధికారులతో కూడిన ప్రత్యేక కమిటీని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఫోరెన్సిక్ ఆడిట్‌లో వెలుగు చూసిన డిజిటల్ ఆధారాలు, ఐపీ అడ్రస్‌లు, పోర్టల్ లాగిన్ హిస్టరీ ఆధారంగా ఈ కమిటీ దర్యాప్తును వేగవంతం చేసింది. రికార్డుల మార్పు వెనక ఉన్న అసలు సూత్రధారులు, పాత్రధారుల చిట్టాను బయటకు తీసేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నారు.సీఐడీ ఆపరేషన్ ఇంకా కొనసాగుతుండటంతో ఈ వ్యవహారంలో మరిన్ని కీలక విషయాలు, అక్రమార్కుల పేర్లు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది. చేశారనే విషయంలో డిజిటల్ ఫుట్‌ప్రింట్స్‌ను ఫోరెన్సిక్ ఆడిట్‌లో కనుగొన్నట్లుగా తెలిసింది. ఈ క్రమంలోనే సీఐడీ తాజా ఆపరేషన్ నిర్వహించినట్లు సమాచారం.

ఆదిలాబాద్ విమానాశ్రయానికి అడ్డుగా వాగులు ప్రవాహాల మళ్లింపునకు రూ.324 కోట్ల అంచనాతో టెండర్లు




ఆదిలాబాద్ :ఆదిలాబాద్ విమానాశ్రయం ఏర్పాటుకు పడివడిగా అడుగులు పడుతు న్నాయి. 2009 ఎకరాల భూమిని సేకరించే ందుకు ఇప్పటికే నోటిఫికేషన్ విడుదల చేశారు. తాజాగా విమానాశ్రయం కోసం ప్రతిపాదించిన భూమిలో ప్రవహించే వాగులను మళ్లించేందుకు నీటిపారుదల శాఖ అధికారులు ప్రణాళికలు సిద్ధం చేశారు.విమానాశ్రయాన్ని వరదల నుంచి రక్షించేందుకు ఎస్?ఈ ప్రభుకల్యాణ్ నేతృత్వంలో నెలలుగా కసరత్తు చేశారు. కొత్తగా కాలువలను తవ్వించి నీటిని మళ్లించాలని నిర్ణయానికి వచ్చారు. మూడు వాగులను మళ్లించేందుకు రూ.324 కోట్లు అంచనా వ్యయంతో టెండర్లను ఆహ్వానించారు.కోలి వైపు వెళ్లే మార్గంలో బృందావన కాలనీ సమీపంలోని వంతెన కింద నుంచి కుమ్మరి కుంట, జువ్వి కుంటల నీరు ప్రవహిస్తుంది. ఇందిరమ్మ కాలని చివర కేఆర్?కే కాలనీ వైపు నుంచి వచ్చే మరో వాగు కూడా దీనిలో కలుస్తుంది. ఇది ప్రతిపాదిత విమానాశ్రయ ప్రాంతంలో 2.2 కిలోమీటర్ల మేర ప్రవహిస్తుంది. ఈ నీటిని మళ్లించేందుకు రూ.57.49 కోట్లతో 2.67 కిలోమీటర్ల పొడవైన కాలువను తవ్వనున్నారు. ఇది ఇందిరమ్మ కాలనీ కచ్‌కంటి రోడ్డు పక్క నుంచి వెళ్తూ, కచ్?కంటి గ్రామం చివరన చించుఘాట్ నుంచి వచ్చే మెట్ట వాగులో కలుపుతారు.రూ.267.23 కోట్లు కేటాయించుచించుఘాట్ వైపు నుంచి వచ్చే వాగు బంగారుగూడ వంతెన కింద నుంచి ప్రవహించి, అనుకుంట గ్రామం వెనుక భాగంలో వెళ్తూ, ప్రతిపాదిత రన్‌వే ప్రాంతంలో 3.2 కిలోమీటర్ల మేర ప్రవహిస్తుంది. ఈ వాగును మళ్లించేందుకు రూ.267.23 కోట్లు కేటాయించారు. అనుకుంట గ్రామం వెనుక నుంచి కాలువను తవ్వి టాక్లీ గ్రామశివారు నుంచి వంపు తిరిగి, సత్నాల ప్రాజెక్టు నుంచి వచ్చే వాగులోకి మళ్లిస్తారు. దీనికోసం 4.5 కిలోమీటర్ల పొడవైన కాలువను నిర్మించనున్నారు.”ప్రతిపాదిత విమానాశ్రయ స్థలం నుంచి మూడు వాగులను మళ్లించడానికి పటిష్టమైన కాలువల నిర్మాణానికి ప్రణాళికలు రూపొందించాం. భవిష్యత్తులో భారీ వరదలు సంభవించినప్పటికీ విమానాశ్రయంలోకి నీరు ప్రవేశించకుండా అడ్డుకొనేందుకు రక్షణ గోడలు నిర్మిస్తున్నాం. కోతకు గురికాకుండా హైగ్రేడ్? కాంక్రీటుతో నిర్మించేలా చర్యలు తీసుకుంటాం” – సాగర్, ఏఈఈ, నీటిపారుదల శాఖవరదల నుంచి రక్షణ కల్పించడంప్రతిపాదిత విమానాశ్రయ స్థలం గుండా మొత్తం 5.4 కిలోమీటర్ల పొడవునా వాగులు ప్రవహిస్తున్నాయి. ఈ వాగులను విమానాశ్రయ సరిహద్దు బయటకు మళ్లించేందుకు కాలువలు తవ్వి టాక్లి గ్రామం శివారు నుంచి సాత్నాల ప్రాజెక్టు నుంచి వచ్చే వాగులో చేర్చనున్నారు. దీంతోపాటు పరిసరాల నుంచి వచ్చే వర్షపు నీటితో ఖానాపూర్? చెరువు కట్టకు ముప్పు కలిగించకుండా ఉండేందుకు రక్షణ చర్యలు తీసుకోనున్నారు.

తీన్మార్ మల్లన్న కాన్వాయ్‌ను ఢీకొట్టిన లారీ.. పలువురికి గాయాలు



యాదాద్రి, నవంబర్ 13: జిల్లాలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పాదయాత్రకు వెళ్తున్న కాన్వాయ్‌లో రోడ్డు ప్రమాదం చోటుచేసు కుంది. మోత్కూరు మండలం అనాజిపురం సమీపంలో వెనుక నుంచి వేగంగా వచ్చిన లారీ కాన్వాయ్‌లోని కారును ఢీకొట్టడంతో వాహనం అదుపుతప్పి మరో కారును ఢీకొట్టింది. ఈ ఘటనతో ఒక్కసారిగా అక్కడ గందరగోళం నెలకొంది. ఢీకొట్టిన తీవ్రతకు మల్లన్నకు చెందిన ఫార్చునర్ కారు పూర్తిగా ధ్వంసమైంది. ఈ ఘటనలో పలువురు గాయపడగా, క్షతగాత్రులను వెంటనే ఆస్పత్రికి తరలించారు. ప్రమాద సమయంలో మల్లన్న కారులో లేకుండా కాలినడకన ముందుకు సాగుతుండటంతో ఆయన త్రుటిలో ప్రమాదం నుంచి బయటపడ్డారు.ఈ ప్రమాదంలో తిరుమలగిరికి చెందిన మేడబోయిన శ్రీనాథ్, ఆయన భార్య చందన, రెండేళ్ల కుమారుడితో పాటు కారు డ్రైవర్ సురేష్ గాయపడ్డారు. అలాగే మల్లన్న ఫార్చునర్ కారులో ఉన్న మరో ఇద్దరు కూడా గాయపడినట్లు సమాచారం. క్షతగాత్రులను 108 అంబులెన్స్ ద్వారా నార్కట్‌పల్లి కామినేని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని ప్రమాదానికి సంబంధించిన వివరాలను సేకరించారు. లారీ వేగం, ప్రమాదానికి దారితీసిన పరిస్థితులపై ఆరా తీస్తున్నారు.

‘ఫ్యూచర్’ పనులు చకచకా..



రంగారెడ్డి అర్బన్: ప్రభుత్వం హైదరాబాద్ దక్షిణ భాగంలో అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో గ్లోబల్ సిటీ నిర్మించేందుకు మాస్టర్‌ప్లాన్ సిద్ధం చేసింది. హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్ (ఫైనాన్సియల్ డిస్ట్రిక్ట్) మాదిరిగానే ఫోర్త్ సిటీని నిర్మించనుంది. ప్రపంచంలోని ప్రముఖ ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ఆకర్షించేందుకు తగిన చర్యలు తీసుకుంటోంది. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2.0ను డిసెంబరులో ప్రపంచస్థాయి ప్రమాణాలతో నిర్వహించేందుకు సన్నద్ధమవుతోంది. ఇందులో భాగంగా ఫ్యూచర్‌సిటీ డెవల్‌పమెంట్ పరిధిలో మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించింది. ప్రధానంగా రోడ్ నెట్ వర్క్‌పై ఫోకస్ పెట్టింది. ఫ్యూచర్ సిటీ మీదుగా ప్రభుత్వం అధునిక ఎక్స్‌ప్రెస్ వేను నిర్మిస్తోంది.

వచ్చే విద్యా సంవత్సరం నుంచి టెన్త్, ఇంటర్‌కు ఒకటే బోర్డు!



హైదరాబాద్ రాష్ట్రంలో 9వ తరగతి నుంచి 12వ తరగతి వరకు సీనియర్ సెకండరీ పాఠశాల విద్యా విధానాన్ని అమలు చేయనున్నట్లు ప్రకటించిన ప్రభుత్వం, ఆ తరగతుల్లో బోధించడానికి ప్రత్యేక ఉపాధ్యాయులను నియమించాలని భావిస్తోంది. రాష్ట్రంలోని మోడల్ పాఠశాలలు, దేశవ్యాప్తంగా ఉన్న జవహర్ నవోదయ విద్యాలయాలు (జేఎన్?వీ), కేంద్రీయ విద్యాలయాల (కేవీ) తరహాలోనే పోస్ట్ గ్రాడ్యుయేట్ టీచర్లను (పీజీటీ) నియమించాలని యోచిస్తోంది. ఈ మేరకు ఇటీవల విద్యాశాఖ సమీక్ష సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపినట్లు అధికార వర్గాల ద్వారా తెలిసింది.ప్రస్తుత విధానంలో డీఎస్సీ ద్వారా నియమితులైన ఉపాధ్యాయులు 10వ తరగతి వరకు బోధిస్తుండగా, జూనియర్ అధ్యాపకులు ఇంటర్మీడియెట్?కు బోధిస్తున్నారు. సీనియర్ సెకండరీ పాఠశాలల్లో ప్రస్తుతం ఉన్నవారిని కొనసాగిస్తూనే, 9-12 తరగతులకు బోధించడానికి కొత్త పీజీటీలను నియమించాల ని సీఎం యోచిస్తున్నారు. ప్రస్తుత విధానంలో డిగ్రీ, బీఈడీ పూర్తి చేసిన వారు 6 నుంచి 10 తరగతులకు బోధిస్తున్నారు. ఏదైనా పోస్ట్ గ్రాడ్యుయేషన్ (పీజీ) పూర్తి చేసిన జూనియర్ అధ్యాపకులు ఇంటర్మీడియెట్ సబ్జెక్టులను బోధిస్తున్నారు. పీజీటీల నియామకానికి బీఈడీ విద్యార్హత తప్పనిసరి.సబ్జెక్టుకు ఒకరే ఉపాధ్యాయుడైతే ?9వ తరగతి నుంచి 12వ తరగతి వరకు ఒకే ఉపాధ్యాయుడు ఒక సబ్జెక్టును బోధించడం వల్ల అనేక ప్రయోజనా లున్నాయని ఉపాధ్యాయులం టున్నారు.9, 10 తరగతులలో ఒక సబ్జెక్టును బోధించేటప్పుడు ఆ పాఠాలను లోతుగా అర్థం చేసుకుంటే, ఇంటర్మీడియెట్‌లో సులభంగా ఉంటుందని చెబుతున్నారు. అలాగే జేఈఈ, నీట్ పరీక్షలలో కూడా ప్రయోజనకరంగా ఉంటుందని ఉపాధ్యా యులు చెబుతున్నారు. ప్రస్తుతం, వేర్వేరు ఉపాధ్యాయులు ఉండటం వల్ల ఈ అనుస ంధానం కుదరడం లేదు.9, 10 తరగతుల్లో 2 సంవత్సరాల పాటు విద్యార్థులను గమనించిన తర్వాత వారి అభ్యసన సామర్థ్యాలు ఎలా ఉన్నాయి? ఇంటర్మీడియెట్ సబ్జెక్టులను బోధించేటప్పుడు ఎవరికి ఎలా పరిచయం చేయాలి? అనే విషయం ఉపాధ్యాయులకు తెలుస్తుంది. దానికి అనుగుణంగా జాగ్రత్తలు తీసుకుంటారు.కొన్ని పాఠ్యాంశాల్లో అవసరాన్ని బట్టి ఇంటర్ విద్యార్థులను 9, 10వ తరగతి విద్యార్థులతో కలుపుతామని ఓ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ అన్నారు. తద్వారా ఆ సబ్జెక్టులు ఇంటర్‌లో కూడా ఉంటాయని పాఠశాల విద్యార్థులకు ముందుగానే తెలుస్తుందని చెప్పారు.పీజీటీలు బీఈడీలో భాగంగా సైకాలజీని అభ్యసిస్తారు. అందువల్ల వారు పిల్లల మానసిక స్థితిని తెలుసుకుని నడుచుకుంటారు.శాసనసభలో చట్టంప్రస్తుతం పాఠశాల విద్యా శాఖకు తెలంగాణ విద్యా చట్టం-1982, ఇంటర్మీడియెట్ విద్యా శాఖకు ఇంటర్మీడియట్ విద్యా చట్టం-1971 ఉన్నాయి.

ప్రజాబలం

శనివారం, నవంబర్ 14, 2026

రాజమండ్రి నగరపాలక సంస్థపై బీజేపీ జెండా ఎగురవేస్తాం: ఏపీ బీజేపీ చీఫ్ మాధవ్



రాజమండ్రి, నవంబర్13: రాజమండ్రి నగరపాలక సంస్థపై బీజేపీ జెండా ఎగురవేస్తామని ఆ పార్టీ ఏపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ స్పష్టం చేశారు. స్థానిక అభ్యర్థికే మేయర్ టికెట్ కేటాయిస్తామని తెలిపారు. కార్యకర్తల అభిప్రాయాల మేరకు అభ్యర్థులను ఎంపిక చేస్తామని చెప్పారు. శుక్రవారం రాజమండ్రిలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. ఇప్పటి వరకు జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి మంచి ఫలితాలు సాధించిందని పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లోనూ 100 శాతం స్ట్రైక్ రేట్‌తో విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు.రానున్న గోదావరి పుష్కరాలను ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తామని అన్నారు. పుష్కరాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి పెద్ద ఎత్తున నిధులు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. కుంభమేళా తరహాలో గోదావరి పుష్కరాలను నిర్వహించేలా ప్రణాళికలు రూపొందిస్తామని వెల్లడించారు. విశాఖపట్నం వేదికగా జరుగుతున్న 31వ వార్షిక సీఐఐ సదస్సుకు మంచి ఆదరణ లభిస్తోందని చెప్పారు. రాష్ట్రానికి పెట్టుబడులు, పారిశ్రామిక అవకాశాలు పెరిగేందుకు ఈ సదస్సు దోహదపడుతుందని ఏపీ బీజేపీ చీఫ్ పీవీఎన్ మాధవ్ విశ్వాసం వ్యక్తం చేశారు..

విశాఖలో రెండోరోజూ పెట్టుబడుల వెల్లువ - రూ.1.41 లక్షల కోట్ల ఒప్పందాలు

విశాఖపట్నం:రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధికి బాటలు వేస్తూ విశాఖపట్నంలో జరుగుతున్న సీఐఐ అంతర్జాతీ య భాగస్వామ్య సదస్సు రెండో రోజు శుక్రవారం కూడా పెట్టుబడుల వెల్లువ కొనసాగింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమక్షంలో వివిధ దిగ్గజ కంపెనీలు రాష్ట్ర ప్రభుత్వంతో కీలక ఒప్పందాలు (ఎంఓయూలు) కుదుర్చుకున్నాయి. మొత్తం 11 ఎంఓయూలు, ఒక జీవో జారీ ద్వారా రాష్ట్రానికి రూ. 1,41,585 కోట్ల భారీ పెట్టుబడులు తరలిరానున్నాయి. వీటి ద్వారా 10,919 మందికి ఉద్యోగావకాశాలు కల్పించనున్నారు. సీఆర్డీఏ, మారిటైమ్ బోర్డు, ఐటీ ఎలక్ట్రానిక్స్, అలాగే రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పీ4 (పబ్లిక్-ప్రైవేట్-పీపుల్ పార్ట్‌నర్‌షిప్) విభాగాలకు సంబంధించి ఈ ఒప్పందాలు జరిగాయి.డేటా సెంటర్లు, ఐటీ రంగానికి పెద్దపీట: రాష్ట్రంలో 1,400 మెగావాట్ల



సామర్థ్యంతో డేటా సెంటర్ క్యాంపస్, టెలికామ్ సెంటర్ల ఏర్పాటుకు ఐటీ విభాగంతో ఎయిర్‌ట్రంక్ ఇండియా-జేసికే ఇన్‌ఫ్రా భారీ ఒప్పందం చేసుకున్నాయి. ఇందుకోసం ఏకంగా రూ. 1,03,018 కోట్ల పెట్టుబడి పెట్టనున్నాయి. ఐటీ ఎలక్ట్రానిక్స్ విభాగంలో డిక్సన్ టెక్నాలజీస్ ఇండియా రూ. 700 కోట్ల పెట్టుబడి పెట్టేందుకు ముందుకొచ్చింది.అంతరిక్షం, డిఫెన్స్ రంగాల్లో కీలక అడుగులు: తిరుపతి జిల్లాలో ఆర్బిటల్ డేటా సెంటర్, రాకెట్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వంతో అగ్నికుల్ కాస్మోస్ లిమిటెడ్? ఒప్పందం కుదుర్చుకుంది. రూ.510 కోట్ల పెట్టుబడితో ఏర్పాటు కానున్న ఈ ప్రాజెక్టు ద్వారా 350 మందికి ఉపాధి లభించనుంది. ఏరోస్పేస్, డిఫెన్స్ రంగంలో హాథోర్ రాకెట్ ప్రైవేట్ లిమిటెడ్ రూ. 250 కోట్ల పెట్టుబడి పెట్టేందుకు ఒప్పందం చేసుకుంది. ప్రకాశం జిల్లా కందుకూరులో మైనింగ్ కార్యకలాపాలకు హిందాల్కో గ్రూప్?తో రూ. 15 వేల కోట్ల పెట్టుబడితో ఒప్పందం కుదుర్చుకుంది. దీనిద్వారా 2,500 మందికి ఉద్యోగాలు లభించనున్నాయి. అదేవిధంగా పునరుత్పాదక ఇంధన రంగంలో గ్రీన్ జెన్ రెన్యూబుల్ ఎనర్జీ రూ. 8 వేల కోట్ల పెట్టుబడి పెట్టనుంది. పునరుత్పాదక విద్యుత్ రంగంలో ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ రూ. 6,600 కోట్ల పెట్టుబడికి ఒప్పందం చేసుకుంది. మెకానైజ్డ్ బెర్త్, రీగ్యానిఫికేషన్ యూనిట్, షిప్ బిల్డింగ్ రిపేర్ కాంప్లెక్స్ ఏర్పాటుకు ఏపీ మారిటైమ్ బోర్డుతో కాకినాడ సీపోర్ట్ లిమిటెడ్ రూ. 6,452 కోట్ల ఒప్పందం కుదుర్చుకుంది. సీఆర్డీఏతో ఒబెరాయ్ హోటల్స్ గ్రూప్ ఈఐహెచ్ లిమిటెడ్ ఒప్పందం చేసుకుంది. ప్రాజెక్టుల ఏర్పాటుకు ఈ సంస్థ రూ.175 కోట్ల పెట్టుబడి పెట్టనుంది.“విద్యార్థులకు ఆర్థిక సహకారానికి హీరో మోటార్స్ కార్పొరేషన్ ముందుకొస్తోంది. బ్రిజ్ మోహన్ లాల్ ముంజాల్ స్కాలర్‌షిప్‌ను 1,120 మందికి ఇవ్వడం సంతోషం. ఐటీసీ కూడా పీ4కు సహకారం అందిస్తున్నందుకు ధన్యవాదాలు. 25 వేలమంది బంగారు కుటుంబాల చేయూతకు ముందు కొచ్చారు. పీ4 ఉద్యమంలో పాల్గొనాలని పారిశ్రామికవేత్తలకు పిలుపునిస్తున్నా.

‘జువ్వలదిన్నెలో మారిటైమ్ అటానమీ, రోబోటిక్స్ స్కిల్లింగ్ సెంటర్’ - సాగర్ డిఫెన్స్‌కు లోకేశ్ ప్రతిపాదన

అమరావతి:సముద్ర భద్రత, రక్షణ రంగాల్లో అత్యాధునిక సాంకేతికతకు ఆంధ్రప్రదేశ్‌ను కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. అందులో భాగంగా నేడు విశాఖలో రెండోరోజు సీఐఐ అంతర్జాతీయ భాగస్వామ్య సదస్సు వేదికైంది. ఈ సందర్భంగా జువ్వలదిన్నెలో మారిటైమ్ అటానమీ, రోబోటిక్స్ స్కిల్లింగ్ సెంటర్ ఏర్పాటు చేయాలని సాగర్ డిఫెన్స్‌కు మంత్రి నారా లోకేశ్ ప్రతిపాదించారు. విశాఖలో సంస్థ వ్యవస్థాపకుడు కెప్టెన్ నికుంజ్ పరాశర్‌తో భేటీ అయిన లోకేశ్ జువ్వలదిన్నెను మానవరహిత నౌకల తయారీ, పరీక్షలు, నిర్వహణకు అంతర్జాతీయ ఎగుమతి కేంద్రంగా అభివృద్ధి చేయాలని కోరారు. ఐఐటీ తిరుపతి, ఆంధ్రా యూనివర్సిటీ భాగస్వామ్యంతో ప్రత్యేక నైపుణ్య శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని సూచించారు.తూర్పు నౌకాదళం, కోస్ట్‌గార్డ్ అవసరాలకు అనుగుణంగా సీ ట్రయల్స్, హార్బర్ భద్రత, సముద్ర గర్భ సర్వేలు, ఆఫ్‌షోర్ తనిఖీల్లో సాగర్ డిఫెన్స్



సేవలను వినియోగించుకోవాలని మంత్రి లోకేశ్ ప్రతిపాదించారు. తుపాన్లు, వరదల సమయంలో విపత్తు నిర్వహణకు మానవరహిత వ్యవస్థలను వినియోగించుకోవడంతో పాటు, డ్రోన్ల తయారీ కార్యకలాపాలను ఏపీకి తీసుకురావాలని ఆహ్వానించారు. నెల్లూరులో విడిభాగాల సరఫరా పరిశ్రమలను అభివృద్ధి చేసి, జువ్వలదిన్నె పరిసర మత్స్యకారులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రతిపాదనలను పరిశీలిస్తామని నికుంజ్ పరాశర్ తెలిపారు.ఎలక్ట్రానిక్స్ రంగంలో భారీ పెట్టుబడి : మరోవైపు ఆంధ్రప్రదేశ్‌లో ఎలక్ట్రానిక్స్ తయారీ రంగానికి మరో భారీ పెట్టుబడి రానుంది. తిరుపతి ఈఎంసీ-2లో రూ.700 కోట్లతో కొత్త యూనిట్ ఏర్పాటు చేసేందుకు డిక్సన్ టెక్నాలజీస్ సుముఖత వ్యక్తం చేసింది. మంత్రి నారా లోకేశ్‌తో సంస్థ ప్రెసిడెంట్ పంకజ్ శర్మ భేటీలో ఈ ప్రతిపాదనపై చర్చించారు. ఈ పెట్టుబడితో 2,300 మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయి.మరో 7 వేల ఉద్యోగాలు : ల్యాప్‌టాప్, డెస్క్‌టాప్, సర్వర్ల తయారీ యూనిట్‌ను కూడా ఏపీలో ఏర్పాటు చేయాలని లోకేశ్ డిక్సన్‌ను ఆహ్వానించారు. ఇప్పటికే తిరుపతిలో దేశంలోనే అతిపెద్ద ఎల్ఈడీ టీవీ తయారీ కేంద్రాన్ని నిర్వహిస్తున్న సంస్థ కొప్పర్తిలోనూ కార్యకలాపాలను విస్తరిస్తోంది. అక్కడ రూ.450 కోట్లతో చేపడుతున్న సీసీ కెమెరాల తయారీ విస్తరణ ద్వారా మరో 7 వేల ఉద్యోగాలు కల్పించనుంది. ఈ ప్రాజెక్టుకు ఇప్పటికే క్యాబినెట్ ఆమోదం లభించింది. ఏపీ ప్రభుత్వం ప్రతిపాదించిన కొత్త పెట్టుబడులపై పరిశీలన జరుపుతామని పంకజ్ శర్మ వెల్లడించారు.

పీలో ఏకగ్రీవ పంచాయతీలకు గుడ్‌న్యూస్..భారీగా పెంచిన ప్రోత్సాహకం



అమరావతి : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పంచాయతీలకు గుడ్‌న్యూస్) తెలిపింది . ఏకగ్రీవ పంచాయతీలకు) భారీగా ప్రోత్సహకాలను పెంచింది. 5 వేలలోపు జనాభా ఉన్న పంచాయతీలు ఏకగ్రీవమైతే రూ.15 లక్షలు, 5 వేల నుంచి 10 వేల లోపు జనాభా గల పంచాయతీలకు రూ.25 లక్షలు , 10 వేలకు పైగా ఉన్న పంచాయతీలకు రూ.50 లక్షలు ప్రోత్సాహకంగా అందిస్తామని ప్రకటించింది.రాష్ట్రవ్యాప్తంగా 13,168 పంచాయతీలకు మూడు దశల్లో ఎన్నికలు జరుగనున్నాయి. తొలి దశలో 4,180, రెండో దశలో 4,273, మూడో దశలో 4,715 పంచాయతీల్లో ఎన్నికల నిర్వహణకు అధికారులు ఏర్పాట్లు చేశారు.

విశాఖలో విషాదం.. సముద్రంలో ఇద్దరి గల్లంతు



విశాఖపట్నం, నవంబరు 7: విశాఖపట్నంలోని గోకుల్ పార్క్ బీచ్ వద్ద తీవ్ర విషాదం చోటుచేసుకుంది. సముద్రంలో స్నానానికి దిగిన ఇద్దరు స్నేహితులు ఒక్కసారిగా ఎగిసిపడిన కెరటాల ధాటికి సముద్రంలో కొట్టుకుపోయారు. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. సమాచారం అందగానే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, పరవాడ ప్రాంతం నుంచి వచ్చిన ముగ్గురు యువతులు, ఇద్దరు యువకులు కలిసి గోకుల్ పార్క్ బీచ్‌కు వెళ్లారు. సరదాగా సముద్రంలో స్నానానికి దిగిన సమయంలో భారీ కెరటాలు ఐదుగురిని సముద్రంలోకి లాగేశాయి. వారు ప్రమాదంలో చిక్కుకున్న విషయాన్ని గమనించిన లైఫ్ గార్డులు వెంటనే స్పందించి సహాయక చర్యలు చేపట్టారు.వెంటనే రంగంలోకి దిగిన లైఫ్ గార్డులు ముగ్గురిని సురక్షితంగా రక్షించారు. అయితే మరో ఇద్దరు సముద్రంలో గల్లంతయ్యారు. వారి ఆచూకీ కోసం గజ ఈతగాళ్లతో గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. సమయంలో పర్యాటకులు నీటిలోకి వెళ్లవద్దని అధికారులు సూచించారు.

రూ.17 వేల కోట్లతో కియా ప్లాంట్ విస్తరణ.

శ్రీసత్యసాయి జిల్లా, నవంబర్ 13:


కియా ప్లాంట్ విస్తరణ ఒప్పందంపై మంత్రి సవిత హర్షం వ్యక్తం చేశారు. విశాఖ సీఐఐ సదస్సు - 2026 ఘనంగా జరుగుతోందని.. తొలిరోజే రూ.5.85 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు జరిగాయన్నారు. ఈరోజు కూడా భారీ సంఖ్యలో ఒప్పందాలు చేసుకోడానికి పలు కంపెనీలు, వాటి ప్రతినిధులు ఆసక్తితో ఉన్నారని తెలిపారు. రూ.11 లక్షల కోట్ల పెట్టుబడుల టార్గెట్‌ను సులభంగా అధిగమిస్తామని చెప్పుకొచ్చారు. సీబీఎన్... అనే బ్రాండ్‌తోనే ఏపీకి పెట్టుబడులు తరలివస్తున్నాయన్నారు.దేశానికి వస్తున్న పెట్టుబడుల్లో 25 శాతం ఏపీకి వస్తున్నాయని మంత్రి అన్నారు. ఇదీ కూటమి ప్రభుత్వం పట్ల పెట్టుబడిదారులకు ఉన్న నమ్మకానికి ప్రతీకగా చెప్పుకొచ్చారు. ముఖ్యంగా కియా యాజమాన్యం పెనుకొండలోని తమ ప్లాంట్ విస్తరణకు ముందుకు రావడం మరింత ఆనందాన్ని కలిగిస్తోందన్నారు. కూటమి ప్రభుత్వం, సీఎం చంద్రబాబు పాలనా సామర్థ్యంపై కియా యాజమాన్యానికి పెరిగిన నమ్మకానికి నిదర్శనం ఈ ఒప్పందమ ని తెలిపారు. కియా ప్లాంట్ విస్తరణకు రూ.17 వేల కోట్ల పెట్టుబడిగా పెట్టడానికి ఒప్పందం చేసుకున్నారని మంత్రి



వెల్లడించారు. ఈ ప్లాంట్ విస్తరణ ద్వారా కొత్తగా 12 వేల ఉద్యోగాలు రానున్నాయన్నారు. ఏటా 2 లక్షల కార్లను కొత్త ప్లాంట్‌లో ఉత్పత్తి చేయనున్నట్లు పేర్కొన్నారు. 2030 నుంచి రెండో ప్లాంట్‌లో ఉత్పత్తిని ప్రారంభించనున్నారని మంత్రి తెలిపారు. 2017లో అప్పటి టీడీపీ ప్రభుత్వంలో మొదటి ప్లాంట్‌ను కియా యాజమాన్యం ఏర్పాటు చేసిందని, ప్రస్తుతం ఆ ప్లాంట్‌లో 13 వేల మందికి ఉద్యోగాలు చేస్తున్నారన్నారు. పాత ప్లాంట్‌లో ఏటా 4.30 లక్షల కార్లను ఉత్పత్తి చేస్తున్నట్లు వెల్లడించారు. పెనుకొండలో తయారైన కార్లను దేశ, విదేశాలకు ఎగుమతి చేశారన్నారు. ప్లాంట్ విస్తరణతో ఏపీలో కియా యాజమాన్యం 5 బిలియన్ డాలర్ల పెట్టుబడులు పెడుతోందని అన్నారు. కియా ప్లాంట్ విస్తరణతో ఏడాదికి 6.30 లక్షల కార్లను ఉత్పత్తి చేయనున్నారని తెలిపారు. కియా రాకతో ప్రపంచం చూపు పెనుకొండ, ఏపీపై పడిందన్నారు. కియా పరిశ్రమ ఏర్పాటుతో పెనుకొండ రూపురేఖలే మారిపోయాయన్నారు. పెనుకొండ పట్టణం సహా చుట్టపక్కల ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు వీలు కలిగిందని మంత్రి సవిత వెల్లడించారు.

“కూటమిపై వైఎస్సార్సీపీ గెలిస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటా” - వల్లభనేని వంశీకి ఎమ్మెల్యే యార్లగడ్డ సవాల్

గన్నవరం: జడ్పీటీసీ స్థానంలో కూటమి అభ్యర్థి ఓటమిపై ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు వైఎస్సార్సీపీ మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీకి సవాల్ విసిరారు. వైఎస్సార్సీపీ నేతలకు ప్రజాబలంపై నిజంగా నమ్మకముంటే 63 ఓట్ల మెజార్టీతో గెలిచిన గన్నవరం జడ్పీటీసీ సభ్యుడితో రాజీనామా చేయించి, ఉప ఎన్నికకు టీడీపీ అభ్యర్థిపై పోటీకి రావాలన్నారు. ఆ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి ఓడిపోతే 5 నిమిషాల్లో తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి, రాజకీయాల నుంచి పూర్తిగా తప్పుకొంటానని ప్రకటించారు. విజయవాడ పటమటలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.ఓటమి బాధ్యత నాదే: పొత్తు ధర్మంలో భాగంగా నియోజకవర్గంలో బీజేపీకి 50 శాతం (రెండు స్థానాలు) కేటాయించినట్లు చెప్పారు. గన్నవరం జడ్పీటీసీ స్థానంలో బీజేపీ అభ్యర్థి కుమారస్వామి 63 ఓట్ల తేడాతో ఓడిపోవడం బాధ కలిగించిందన్నారు. ఓట్ల బదిలీ జరగకపోవడానికి, ఓటమికి పూర్తి బాధ్యత తనదేనని తెలిపారు. ఓట్ల లెక్కింపులో అక్రమాలు చోటు చేసుకున్నాయని, చెల్లని ఓట్లని పరిశీలించలేదని ఆరోపించారు. కౌంటింగ్ కేంద్రంలోకి వైఎస్సార్సీపీకి వారిని ఎక్కువ మందిని ఎలా అనుమతించారో రిటర్నింగ్ అధికారి సమాధానం చెప్పాలని యార్లగడ్డ డిమాండ్



చేశారు.వంశీ నేరుగా పోటీకి రావాలి: “గన్నవరం మండలంలో కూటమి సాధించిన విజయాలను విస్మరించి, కేవలం ఒక్క జడ్పీటీసీ గెలుపునే వైఎస్సార్సీపీ నేతలు పదేపదే చెప్పుకోవడం హాస్యాస్పదం. మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీకి దమ్ముంటే జడ్పీటీసీ సభ్యుడితో రాజీనామా చేయించి, నేరుగా టీడీపీ అభ్యర్థిపై పోటీకి రావాలి. బాపులపాడులో 27 ఏళ్ల తర్వాత టీడీపీ జడ్పీటీసీ స్థానాన్ని కైవసం చేసుకుంది. సోషల్ మీడియాలో నాపై జరుగుతున్న పెయిడ్ ట్రోలింగ్‌కు భయపడే ప్రసక్తే లేదు” అని ఆయన స్పష్టం చేశారు.”తెలుగుదేశం పార్టీ కార్యాలయం మీద దాడి చేసిన కేసులో నిందితుడిగా ఉన్న వ్యక్తి గన్నవరం జడ్పీటీసీగా గెలవడం నాకు కూడా చాలా బాధాకరంగా ఉంది. కానీ మీకు ధైర్యముంటే, మీరు జడ్పీటీసీకి రాజీనామా చేస్తే, టీడీపీ పార్టీ నుంచి మేం జడ్పీటీసీ ఎన్నికలకు సిద్ధం. గన్నవరం జడ్పీటీసీ 63 ఓట్లతో గెలిచారు. వంద, రెండు వందల ఓట్లతో గెలుపొందేవారు అదృష్టవంతులే తప్ప, ఇందులో టాలెంట్ ఉంటుందని నేను అనుకోవడం లేదు. ఉప ఎన్నికల్లో మా అభ్యర్థిని ఓడిస్తే, నా శాసన సభ్యత్వానికి 5 నిమిషాలు కూడా ఆలోచించకుండా అదేరోజు రాజీనామా చేస్తా. నువ్వు సిద్ధమా.. నేను సిద్ధం” -

పుల్లేటికుర్రులో వృద్ధుడి హత్య - పోలీసులకు చిక్కిన నిందితుడు

పుల్లేటికుర్రు: ఆలయ సేవ కోసం ఉదయాన్నే ఇంటి నుంచి బయలుదేరిన ఓ వృద్ధుడిని మద్యం మత్తులో ఉన్న వ్యక్తి కత్తితో నరికి దారుణంగా హత్య చేశాడు. ఈ విషాద ఘటన అంబాజీపేట మండలం పుల్లేటికుర్రులో శుక్రవారం ఉదయం చోటుచేసుకుంది.



మార్కెట్ పాలానికి చెందిన మామిడిశెట్టి సత్యనారాయణ (71) రోజువారీ ఆచారం ప్రకారం శుక్రవారం ఉదయం గ్రామంలోని ఆలయంలో సేవ చేసేందుకు నడుచుకుంటూ వెళ్తున్నారు. అదే సమయంలో కొబ్బరి దింపులు తీసే పనిచేసే పిట్ల ప్రసాద్ అనే వ్యక్తి మద్యం మత్తులో అటుగా వచ్చాడు. ఒక్కసారిగా సత్యనారాయణపై విచక్షణారహితంగా దాడికి దిగిన ప్రసాద్, తన వద్ద ఉన్న కొబ్బరికాయలు వలిచే కత్తితో ఆయన మెడపై (వీపుపై) బలంగా నరికాడు.ఈ ఆకస్మిక దాడితో తీవ్ర రక్తస్రావమైన సత్యనారాయణ అక్కడికక్కడే కుప్పకూలి ప్రాణాలు విడిచారు. స్థానికులు వెంటనే స్పందించి నిందితుడు ప్రసాద్‌ను పట్టుకుని పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పి. గన్నవరం సీఐ రుద్రరాజు భీమరాజు, ఎస్సై సుభాని సిబ్బందితో కలిసి ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. నిందితుడిని అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. మద్యం మత్తులో ఈ ఘాతుకానికి పాల్పడ్డాడా లేదా దీని వెనుక ఏవైనా పాత కక్షలు ఉన్నాయా అనే కోణంలో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

జాకీర్ నాయక్ సంస్థపై మరో ఐదేళ్లు నిషేధం- కేంద్ర హోంశాఖ కీలక నిర్ణయం

ఢిల్లీ :పరారీలో ఉన్న వివాదాస్పద మత బోధకుడు, భారత్ వాంటెడ్ జాకీర్ నాయక్‌కు చెందిన ఇస్లామిక్ రీసెర్చ్ ఫౌండేషన్ (ఐఆర్?ఎఫ్)పై కేంద్రం మరోసారి కొరడా ఝళిపించింది. ఆ సంస్థపై విధించిన నిషేధాన్ని మరో ఐదేళ్లపాటు పొడిగిస్తూ కేంద్ర హోంశాఖ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. దేశ భద్రతకు విఘాతం కలిగించే కార్యకలాపాలకు పాల్పడటంతో పాటు మత వర్గాల మధ్య విద్వేషాలను ప్రోత్సహించే ప్రమాదం ఉందని ప్రభుత్వం పేర్కొంది. ఇలాంటి చర్యలు సామాజిక సామరస్యానికి, దేశ లౌకిక స్వరూపాన్ని విచ్ఛిన్నం చేసే సామర్థ్యం కలిగి ఉందని స్పష్టం చేసింది. చట్టవ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం (యూఏపీఏ)-1967 కింద ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఒక ప్రకటనను విడుదల చేసింది.యూఏపీఏ చట్టంలోని సెక్షన్ 3(1) ద్వారా సంక్రమించిన అధికారాలను ఉపయోగించి ఐఆర్?ఎఫ్?ను చట్టవ్యతిరేక సంస్థగా ప్రకటించినట్లు హోంశాఖ తన నోటిఫికేషన్?లో వెల్లడించింది. సెక్షన్? 3లోని నిబంధనల ప్రకారం ఈ ప్రకటన అధికారిక గెజిట్?లో ప్రచురితమైన తేదీ నుంచి ఐదేళ్ల పాటు అమల్లో ఉంటుందని తెలిపింది. అయితే చట్టంలోని సెక్షన్ 4 ప్రకారం



ట్రైబ్యునల్ జారీ చేసే ఆదేశాలకు ఈ ఉత్తర్వులు లోబడి ఉంటాయని స్పష్టం చేసింది. ఐఆర్ఎఫ్, దాని సభ్యులు, ముఖ్యంగా సంస్థ వ్యవస్థాపకుడు, అధ్యక్షుడు జాకీర్ అబ్దుల్ కరీం నాయక్ అలియాస్ డాక్టర్ జాకీర్ నాయక్ మత ప్రాతిపదికన వివిధ వర్గాల మధ్య విద్వేషాలు, శత్రుత్వ భావనలు పెంపొందించేందుకు ప్రయత్నిస్తున్నారని కేంద్రం ఆరోపించింది. ఇలాంటి కార్యకలాపాలు దేశ సమగ్రత, భద్రతకు విఘాతం కలిగించే అవకాశం ఉందని పేర్కొంది.ప్రసంగాల ద్వారా విద్వేష ప్రచారంభారత్‌తో పాటు విదేశాల్లోనూ ఒక నిర్దిష్ట మతానికి చెందిన యువతను ఉగ్రవాద కార్యకలాపాల వైపు ప్రేరేపించే ప్రయత్నాలు చేస్తున్నారని హోంశాఖ తెలిపింది. అంతర్జాతీయ శాటిలైట్ టీవీ ఛానళ్లు, ఇంటర్నెట్, ప్రింట్, సామాజిక మాధ్యమాల ద్వారా ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మందికి ఆయన ప్రసంగాలు చేరుతున్నాయని కేంద్రం పేర్కొంది. ఈ వేదికలను ఉపయోగించుకుని తీవ్రవాద భావజాలాన్ని వ్యాప్తి చేస్తున్నారన్నది ప్రభుత్వ ప్రధాన అభియోగంగా ఉంది. ఐఆర్ఎఫ్ కార్యకలాపాలను తక్షణమే నియంత్రించకపోతే సంస్థ తన కార్యకలాపాలను మరింత విస్తరించే అవకాశం ఉందని కేంద్రం హెచ్చరించింది. ప్రస్తుతం పరారీలో ఉన్న కార్యకర్తలను తిరిగి సమీకరించుకోవడం, మత సామరస్యాన్ని దెబ్బతీసే ప్రచారం కొనసాగించడం వంటి చర్యలకు పాల్పడవచ్చని అభిప్రాయపడింది. అంతేకాకుండా దేశ వ్యతిరేక భావజాలాన్ని వ్యాప్తి చేయడం, వేర్పాటువాదాన్ని ప్రోత్సహించడం, ఉగ్రవాద కార్యకలాపాలకు మద్దతు ఇవ్వడం ద్వారా దేశ సార్వభౌమాధికారం, సమగ్రత, భద్రతకు ముప్పు కలిగించే ప్రమాదం ఉందని హోంశాఖ తన ఉత్తర్వుల్లో వివరించింది.1991లో సంస్థ ఏర్పాటుజాకీర్ నాయక్ 1991 ఫిబ్రవరిలో ముంబయిలో ఇస్లామిక్ రీసెర్చ్ ఫౌండేషన్‌ను స్థాపించారు. భారత్‌ను విడిచివెళ్లిన జాకీర్ నాయక్ ప్రస్తుతం మలేసియాలో ఉంటున్నారు. అక్కడ ఆయనకు శాశ్వత నివాస హోదా లభించింది. ఐఆర్ఎఫ్‌పై కేంద్ర ప్రభుత్వం తొలిసారిగా 2016 నవంబరు 17న ఐదేళ్లపాటు నిషేధం విధించింది. అనంతరం 2021 నవంబరు 15న మరో ఐదేళ్లపాటు ఆ నిషేధాన్ని పొడిగించింది. తాజా నిర్ణయానికి ముందు ఉన్న నిషేధం నవంబరు 14తో ముగియనుండటంతో కేంద్రం మరోసారి ఉత్తర్వులు జారీ చేసింది.

మంత్రి ఇంటిపై దాడి.. 'మేము చనిపోయాక వస్తారా?' అంటూ పోలీసులపై ఆగ్రహం



ముంబై: ఒక మంత్రి ఇంటిపై దాడి జరిగింది. ముగ్గురు వ్యక్తులు మంత్రి నివాసంపై రాళ్లు రువ్వడంతోపాటు గాజు సీసాలు విసిరారు. తాను వెంటనే పోలీస్ అధికారులకు ఫోన్ చేసినప్పటికీ వారు స్పందించలేదని ఆ మంత్రి ఆరోపించారు. 'మేము చనిపోయాక వస్తారా?' అంటూ పోలీస్ యంత్రాంగంపై ఆయన మండిపడ్డారు. మహారాష్ట్ర డిప్యూటీ సీఎం ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలోని శివసేనకు చెందిన మంత్రి సంజయ్ షిర్సత్ నివాసంపై దాడి జరిగింది. గురువారం అర్ధరాత్రి సమయంలో ఛత్రపతి సంభాజీనగర్‌లోని ఆయన ఇంటిపై ముగ్గురు యువకులు రాళ్లు రువ్వడంతో పాటు బాటిల్స్ విసిరారు. భద్రతా సిబ్బంది, పోలీసులు వెంటనే జోక్యం చేసుకున్నారు. ఆ ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. అయితే నిందితులను పట్టుకునే సందర్భంగా జరిగిన తోపులాటలో ఇద్దరు పోలీసులకు స్వల్ప గాయాలయ్యాయి.కాగా, తన ఇంటిపై దాడి జరిగిన వెంటనే పోలీస్ కమిషనర్‌ను సంప్రదించడానికి తాను ప్రయత్నించానని, అయితే ఆయన ఫోన్ స్విచ్ఆఫ్‌లో ఉండటంతో మాట్లాడలేకపోయానని మంత్రి సంజయ్ షిర్సత్ తెలిపారు. ఒక డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ (డీసీపీ) రెండున్నర గంటల ఆలస్యంగా సంఘటనా స్థలానికి చేరుకున్నారని, డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ) జోక్యం చేసుకున్న తర్వాతే ఆయన అక్కడికి వచ్చారని ఆయన విమర్శించారు.మరోవైపు పోలీస్ ఉన్నతాధికారులు శాంతిభద్రతలను నిర్లక్ష్యం చేస్తున్నారని, నేరాలను అదుపు చేయడం కంటే డబ్బు సంపాదించడం, లాభదాయకమైన పోస్టింగ్‌లు దక్కించుకోవడానికే పోలీసులు ఎక్కువ ఆసక్తి చూపుతున్నారని హత్యలు జరుగుతున్నాయి. మేము చనిపోయిన తర్వాతే పోలీసులు వస్తారా?' అని ఆయన ప్రశ్నించారు.

అలాంటి శారీరక సంబంధం అత్యాచారం కాదు: సుప్రీంకోర్టు కీలక తీర్పు

న్యూఢిల్లీ: పరస్పర అంగీకారంతో కొనసాగిన శారీరక సంబంధాన్ని బంధం విఫలమైన తర్వాత అత్యాచారంగా పరిగణించలేమని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ప్రేమ సంబంధం లేదా వివాహ బంధం కొన సాగిన సమయంలో ఇరువురి అంగీకారం తో జరిగిన శారీరక సాన్నిహిత్యాన్ని అత్యాచారంగా పేర్కొనలేమని తేల్చి చెప్పింది. బంధం ముగిసిందన్న కారణంతో దానిని నేరంగా మార్చడం సరికాదని అభిప్రాయపడింది. ఈ మేరకు జస్టిస్ బి.వి.నాగరత్న, జస్టిస్ ఆర్.మహదేవన్‌లతో కూడిన ధర్మాసనం కీలక తీర్పునిచ్చింది. కేరళకు చెందిన సంతోశ్ కుమార్ అనే వ్యక్తిపై నమోదైన అత్యాచారం, మోసం కేసు నుంచి అతనికి విముక్తి కల్పిస్తూ ఆదేశాలు జారీ చేసింది.విచారణ సందర్భంగా జస్టిస్ బి.వి.నాగరత్న, జస్టిస్ ఆర్.మహదేవన్ ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. ఇరువురి మధ్య బంధం సజావుగా కొనసాగుతున్న సమయంలో జరిగిన శారీరక సాన్నిహిత్యాన్ని, ఆ బంధం ముగిసిన తర్వాత అత్యాచారంగా



చిత్రీకరించడం చట్టపరంగా సమర్థనీయం కాదని పేర్కొంది. కేవలం సంబంధం విఫలమైందనే కారణంతో గతంలో ఇచ్చిన అంగీకారాన్ని నేరంగా పరిగణించలేమని తెలిపింది. వంటి అంశాలు ఉంటే వాటిని ంగా పరిగణించాల్సిందేనని స్పష్టం చేసింది. సంబంధాలు విఫలమైన ప్రతిసారీ క్రిమినల్ కేసులు నమోదు చేయడం వల్ల అత్యాచారం వంటి తీవ్రమైన నేరాల ప్రాధాన్యం తగ్గే ప్రమాదం ఉందని ధర్మాసనం హెచ్చరించింది. ఈ తీర్పు ద్వారా పరస్పర అంగీకార సంబంధాలు, లైంగిక నేరాల మధ్య స్పష్టమైన గుర్తించాలని సుప్రీంకోర్టు సూచించింది.

భారత వాయుసేన వరల్డ్ రికార్డు- 13,629 అడుగుల ఎత్తులో సైనిక రవాణా విమానం ల్యాండింగ్!

భారత వాయుసేన శనివారం రోజు ప్రపంచ రికార్డు సృష్టించింది. విమానయాన చరిత్రలోనే ఒక అసాధారణమైన మైలురాయిని అధిగమించింది. తూర్పు లద్దాఖ్‌లోని అత్యంత వ్యూహాత్మక ప్రాధాన్యం కలిగిన న్యోమా ఎయిర్‌ఫీల్డ్‌లో ఐఏఎఫ్‌కు చెందిన భారీ సైనిక రవాణా విమానం ఐఎల్- 76ఎండి విజయవంతంగా ల్యాండింగ్ అయింది. ఈ రకమైన ఒక భారీ యుద్ధ విమానం ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన ప్రాంతంలో సురక్షితంగా ల్యాండ్ కావడం ఇదే తొలిసారి. దీనితో భారత వైమానిక దళం సరికొత్త ప్రపంచ రికార్డు నమోదు చేసింది. సముద్రమట్టానికి దాదాపుగా 13,629 అడుగుల ఎత్తులో ఉన్న న్యోమా రన్‌వేపై జరిగిన ఈ చరిత్రాత్మక ల్యాండింగ్- భారీ సైనిక సామగ్రిని వేగంగా తరలించే భారత సామర్థ్యాన్ని ప్రపంచానికి చాటిచెప్పినట్లయింది. ఎంతటి కఠినమైన భౌగోళిక వాతావరణ పరిస్థితుల్లో అయినా దేశ రక్షణ కోసం మన సైనిక,



యుద్ధ విమానాలు సమర్థంగా పనిచేయగలవనే విషయం మరోసారి నిరూపితమైందని ఐఏఎఫ్ స్పష్టం చేసింది. విమానం అసాధారణ సామర్థ్యంతో పాటు సిబ్బంది నైపుణ్యం, సమష్టి పనితీరు, కఠోర శిక్షణ ఈ విజయానికి కారణమని పేర్కొంది. న్యోమా ఎయిర్‌ఫీల్డ్‌లో ఐఎల్- 76వీణ విమానం ల్యాండ్ అయిన విషయాన్ని భారత వైమానిక దళం అధికార ప్రతినిధి ప్రకటించారు. అత్యంత సంక్లిష్టమైన పర్వత వాతావరణం, విపరీతమైన గాలుల మధ్య పైలట్లు అత్యంత కచ్చితత్వంతో ఈ రికార్డు సాధించారని ఐఏఎఫ్ ప్రతినిధి కొనియాడారు. సాధారణంగా అత్యంత ఎత్తైన ప్రాంతాల్లో ప్రతికూల వాతావరణ పరిస్థితులు విమానాల రాకపోకలకు సవాళ్లు విసురుతుంటాయి. అలాంటి పరిస్థితుల్లో కూడా భారీ మిలిటరీ ట్రాన్స్‌పోర్ట్ ఎయిర్‌క్రాఫ్ట్ సురక్షితంగా ల్యాండ్ కావడం భారత సైనిక విమాన యాన సామర్థ్యాన్ని చాటిచెప్పింది. తూర్పు లద్దాఖ్‌లోని న్యోమా ప్రాంతం చైనా వాస్తవాధీన రేఖకు అత్యంత సమీపంలో ఉంది. ఈ నేపథ్యంలోనే అక్కడి వైమానిక స్థావరానికి వ్యూహాత్మకంగా ఎంతో ప్రాధాన్యం ఉంది. 2020లో భారత్- చైనా మధ్య ఏర్పడిన సరిహద్దు ఉద్రిక్తతల అనంతరం ఉత్తర సరిహద్దు పొడవునా సైనిక మౌలిక వసతుల కల్పనపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. దీంట్లో భాగంగానే న్యోమా ఎయిర్‌ఫీల్డ్ అభివృద్ధికి పూనుకున్నారు. న్యోమా ఎయిర్‌ఫీల్డ్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టుకు 2021లో రూ. 214 కోట్ల అంచనా వ్యయంతో ఆమోదం లభించింది. భారత సైనిక అవసరాలకు అనుగుణంగా ఎల్ఏసీ వెంట వేగంగా సామగ్రిని తరలించడం, బలగాలు, సైనిక పరికరాలను అత్యవసరంగా చేరవేయడం వంటి అవసరాలకు ఈ ఎయిర్‌ఫీల్డ్ కీలకంగా ఉంది. ఈ న్యోమా ఎయిర్‌ఫీల్డ్‌ను ఈ ప్రాంతంలోని ఎల్ఏసీకి అత్యంత సమీపంలో ఉన్న అడ్వాన్స్‌డ్ ల్యాండింగ్ గ్రౌండ్స్‌లో ఒకటిగా పరిగణిస్తున్నారు. ఇక్కడ సాధారణంగా సైనిక పరికరాల రవాణాకు రోడ్డు మార్గాలపైనా ఆధారపడాల్సి వస్తోంది. ఇలాంటి పరిస్థితుల్లో ఇప్పుడు భారీ రవాణా విమానాలు దిగగలిగే సదుపాయం అందుబాటులోకి రావడం కీలక పరిణామం.

నేత్రదానం కోసం 28 ఏళ్లుగా అవిశ్రాంత పోరాటంనేత్రదానం కోసం 28 ఏళ్లుగా అవిశ్రాంత పోరాటం

మహారాష్ట్ర:మహమ్మారి, పలు కారణాలతో చాలా మంది కంటి చూపును కోల్పోతున్నారు. అలాంటి వారికి తిరిగి చూపును ఇవ్వాలంటే నేత్రదానం చేసే వారు ఉండాలి. అందుకే నేత్రదానంపై అవగాహన కల్పించేందుకు గత 28 ఏళ్లుగా కృషి చేస్తున్నారు మహారాష్ట్రలోని ఛత్రపతి శంభాజీనగర్‌కు చెందిన కిశోర్ సోనీ. నేత్రదానం కోసం ఒక ప్రత్యేక ఉద్యమాన్ని చేపడుతున్నారు. రద్దీగా ఉండే బహిరంగ ప్రదేశాల్లో గంటల తరబడి నిలబడి చేతిలో ప్లకార్డు పట్టుకుని, కలిసిన ప్రతి ఒక్కరికీ నేత్రదానం ప్రాముఖ్యతను వివరిస్తున్నారు. ఈ క్రమంలో సమాజ శ్రేయస్సు కోసం పాటుపడుతున్న కిశోర్ సోనీపై ఈటీవీ భారత్ ప్రత్యేక కథనం.ఇంకా చాలా చేయాల్సి ఉంది : కిశోర్ సోనీతాను ఇప్పటి వరకు 90 లక్షల మందికి నేత్రదాన అవగాహన కరపత్రాలను పంపిణీ చేశానని కిశోర్ సోనీ వివరించారు. అయితే ఇంకా తాను చేయాల్సిన పని చాలా ఉందన్నారు. దేశంలో కోటి మందికి పైగా కంటిచూపు లేక ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. అందులో 40 లక్షల మందికి కళ్లు దొరికితే, వారికి కొత్త జీవితం లభిస్తుందని పేర్కొన్నారు. మహారాష్ట్రలో 1998లో 8,000 మంది నేత్రదానానికి ముందుకు



రాగా, నేడు 'వెంకటేశ్ పరివార్' వంటి సంస్థల కృషి ఫలితంగా ఆ సంఖ్య 30,000కు పెరిగిందని చెప్పారు. అంటే ఇప్పుడు నేత్రదానానికి ముందుకొచ్చే వారి సంఖ్య నాలుగు రెట్లు పెరిగిందన్నారు. ఈ నేత్రదాన ప్రచారాన్ని గ్రామీణ ప్రాంతాలకు కూడా విస్తరించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు.28 ఏళ్లుగా నిస్వార్థ సేవస్టాక్ మార్కెట్‌లో పనిచేసే కిశోర్ సోనీ నేత్రదానం నేటి కాలానికి ఎంతో అవసరమని గుర్తించి 28 ఏళ్ల క్రితం ఈ గొప్ప కార్యాన్ని మొదలుపెట్టారు. ఆయన రద్దీగా ఉండే ప్రాంతాల్లో గంటల తరబడి నిలబడి, ప్లకార్డు ప్రదర్శిస్తూ ప్రజలకు నేత్రదానం గురించి అవగాహన కల్పిస్తున్నారు. దివంగత సామాజిక కార్యకర్త బాబా ఆమ్టే చేపట్టిన సేవా కార్యక్రమాలను కిశోర్ సోనీ స్ఫూర్తిగా తీసుకున్నారు. దేశంలో నేత్రదానం చేసే వారి సంఖ్య చాలా తక్కువగా ఉందని ఒక వార్తాపత్రికలో చదివి చలించిపోయారు. అప్పుడే ప్రజల్లో నేత్రదానం గురించి అవగాహన కల్పించాలని నిర్ణయించుకున్నారు. ఆ దిశగానే గత 28 ఏళ్లుగా కృషి చేస్తున్నారు. మొదట ఛత్రపతి శంభాజీనగర్, గుల్మండి, బౌరంగ్‌పురా, క్రాంతి చౌక్ వంటి రద్దీగా ఉండే ప్రాంతాల్లో కంటి దానం ప్రాధాన్యతను వివరించారు. క్రమంగా ఆయన తన ప్రచారాన్ని మరికొన్ని ప్రాంతాలకు విస్తరించారు. పండరీపుర్, శిర్డీ, తులజాపుర్ వంటి పుణ్యక్షేత్రాల్లో నేత్రదానం పట్ల అవగాహన కల్పించారు. అంతేకాకుండా, ఇతర రాష్ట్రాల్లోని పుణ్యక్షేత్రాలకు కూడా తన ప్రచారాన్ని తీసుకెళ్లారు.

కాల్పుల్లో మహిళ మృతి, ఇద్దరికి గాయాలు.. మణిపూర్‌లోని కాంగ్‌పోక్పి జిల్లాలో బంద్

ఇంఫాల్: మణిపూర్‌లో ఇంకా హింసాత్మక సంఘటనలు కొనసాగుతున్నాయి. కాంగ్‌పోక్పి జిల్లాలోని టాఫో గ్రామంలో జరిగిన కాల్పుల్లో ఒక కుకీ మహిళ మరణించగా, ఇద్దరు పురుషులు గాయపడ్డారు. ఈ నేపథ్యంలో శుక్రవారం ఆ జిల్లాలో బంద్‌కు గిరిజన సంఘం పిలుపునిచ్చింది. దీంతో అక్కడ జనజీవనం స్తంభించింది. టాఫోలో కాల్పులు జరుగడంతో 40 ఏళ్ల మహిళ అయిన కిమ్‌నెనెంగ్ చోంగ్లోయ్ మరణించింది. అదే గ్రామానికి చెందిన 34 ఏళ్ల సెహ్‌కొంగమ్ చోంగ్లోయ్, లామ్‌ఖోచోన్ చోంగ్లోయ్ గాయపడ్డారు. మెరుగైన చికిత్స కోసం ఇంఫాల్‌లోని రీజినల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (రిమ్స్)కు వారిని తరలించారు.కాగా, సినకైతేయి ప్రాంతంలో కూడా కాల్పులు జరిగాయి. గ్రామస్తులు వరి కోత పనులు చేస్తున్న సమయంలో ఈ కాల్పులు జరిగినట్లు తెలుస్తోంది. ఒక్కసారిగా కాల్పులు మొదలవ్వడంతో రైతులు భయాందోళన చెందారు. తమ పొలాలను వదిలి ప్రాణభయంతో పారిపోయారు. గుర్తుతెలియని సాయుధ వ్యక్తులు జరిపిన దాడిలో ఒక నాగా రైతు కుడి చేతికి బుల్లెట్ గాయమైనట్లు సమాచారం. అలాగే కాల్పుల నేపథ్యంలో ప్రభావిత జాతీయ రహదారి-2లో ప్రయాణించవద్దని వాహనదారులను గ్రామస్థులు అప్రమత్తం చేశారు.




త్రిపురలో బీఎస్ఎఫ్ జవాన్లపై దాడి.. సీఎం మాణిక్ సాహా ఆగ్రహం



త్రిపుర :గర్ పరిధిలోని ఆశబరిలో సోమవారం ఉదయం ఈ దాడి జరిగింది. దాడిలో గాయపడిన జవాన్ల వద్ద నుంచి స్మగ్లర్లు తుపాకులను లాక్కునేందుకు ప్రయత్నించారు. అంతేకాకుండా ప్రభుత్వ వాహనాన్ని కూడా ధ్వంసం చేశారు. దీంతో ఆ ప్రాంతంలో కొద్దిసేపుఉద్రిక్తత నెలకొంది. జవాన్లపై జరిగిన దాడిని త్రిపుర ముఖ్యమంత్రి మాణిక్ సాహా ఎక్స్‌లో తీవ్రంగా ఖండించారు. దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆయన ఆదేశించారు. దేశ భద్రత కోసం పనిచేస్తున్న జవాన్లపై దాడి ఏమాత్రం సహించరానిదని ఆయన పేర్కొన్నారు. హింసాత్మక ఘటనలపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

మహారాష్ట్ర విద్యుత్ ప్రాజెక్ట్: 'మోదానీ గ్రూప్' అంటూ విమర్శలు- జేపీసీ విచారణకు జైరాం రమేశ్ డిమాండ్

మహారాష్ట్ర:మహారాష్ట్రలో చేపట్టనున్న 1,500 మెగావాట్ల పంప్డ్ స్టోరేజ్ విద్యుత్ ప్రాజెక్టు అంచనా వ్యయం భారీగా తగ్గడంపై కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ అనుమానాలు వ్యక్తం చేశారు. గతంలో రూ.5,675 కోట్లుగా ఉన్న ప్రాజెక్టు వ్యయం తాజాగా ఓ అఫిడవిట్‌లో రూ.56.75 కోట్లుగా పేర్కొనడంపై ఆయన ప్రశ్నలు లేవనెత్తారు. ఈ పరిణామం వెనుక భారీ కుంభకోణం ఉండే అవకాశం ఉందని ఆరోపించారు. అదానీ గ్రూప్ వ్యాపార కార్యకలాపాలపై సంయుక్త పార్లమెంటరీ కమిటీ (జేపీసీ)తో సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఈ అంశంపై ఓ వార్తా కథనాన్ని ప్రస్తావిస్తూ జైరాం రమేశ్ శుక్రవారం 'ఎక్స్' వేదికగా స్పందించారు.గత దశాబ్ద కాలంలో 'మోదానీ మహాసంస్థ' అసాధారణంగా విస్తరించిందని, ఈ క్రమంలో అనేక వివాదాలు చోటుచేసుకున్నాయని జైరాం విమర్శించారు. వివిధ కంపెనీలు, పరిశ్రమలు, ప్రభుత్వ ఆస్తుల స్వాధీనానికి సంబంధించిన అంశాలపై సమగ్ర



విచారణ అవసరమని పేర్కొన్నారు. 2023 మార్చి నుంచే అదానీ గ్రూప్ ఎదుగుదల, వ్యాపార కార్యకలాపాలపై జేపీసీ విచారణ జరపాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తోందని గుర్తుచేశారు. గతంలో కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన అధికారి (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్‌కు సంబంధించిన అంశాన్ని వెలుగులోకి తెచ్చిన ఓ ప్రముఖ దినపత్రికలోనే ఇప్పుడు మరో కీలక విషయం బయటపడిందని ఆయన వ్యాఖ్యానించారు. ఈ పరిణామం నర్మగర్భమని పేర్కొన్నారు.ప్రాజెక్టు వ్యయంపై ప్రశ్నలుమహారాష్ట్రలోని 1,500 మెగావాట్ల పంప్డ్ స్టోరేజ్ పవర్ ప్రాజెక్టు వ్యయం గత ఏడాది రూ.5,675 కోట్లుగా మంజూరైనట్లు జైరాం రమేశ్ తెలిపారు. అయితే తాజాగా దాఖలైన అఫిడవిట్‌లో ఈ మొత్తం రూ.56.75 కోట్లుగా పేర్కొన్నారని వెల్లడించారు. ఇది 99 శాతం తగ్గింపునకు సమానమని ఆయన అన్నారు. ఇంత భారీగా ప్రాజెక్టు వ్యయం తగ్గడం నమ్మశక్యంగా లేదని వ్యాఖ్యానించారు. మోదానీ ఎల్లప్పుడూ ఎలాంటి తప్పుల నుంచి అయినా తప్పించుకోగలదని మరోసారి నిరూపిస్తున్నారని అన్నారు. ఈ పరిణామం అనేక అనుమానాలకు తావిస్తోందని, దీనిపై సమగ్రంగా దర్యాప్తు జరగాలని కోరారు.జేపీసీ విచారణకు మరోసారి డిమాండ్అదానీ గ్రూప్ కార్యకలాపాలపై జేపీసీ విచారణ జరపాలన్న కాంగ్రెస్ డిమాండ్‌కు ఈ అంశం మరింత బలం చేకూరుస్తోందని జైరాం పేర్కొన్నారు. అదానీ గ్రూప్ విస్తరణ, వివిధ రంగాల్లో దాని వ్యాపార కార్యకలాపాలపై గతంలోనూ కాంగ్రెస్ పలు ప్రశ్నలు లేవనెత్తింది. ఈ నేపథ్యంలోనే 2023 మార్చి నుంచి జేపీసీ విచారణ కోరుతున్నట్లు జైరాం రమేశ్ తెలిపారు. మహారాష్ట్ర విద్యుత్ ప్రాజెక్టు వ్యయానికి సంబంధించిన తాజా వివరాలపైనా విచారణ జరపాలని ఆయన డిమాండ్ చేశారు. అనుగుణంగా నియోజకవర్గాల పునర్విభజనతో పాటు మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు అమలు చేయడానికి ఇది అవసరమని ఎన్డీఏ చెబుతోంది. అయితే ప్రస్తుత లోక్‌సభలోనే మహిళలకు తక్షణం 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమి డిమాండ్ చేస్తోంది. మహిళా రిజర్వేషన్లను నియోజకవర్గాల పునర్విభజనతో ముడిపెట్టడాన్ని ప్రతిపక్షాలు వ్యతిరేకిస్తున్నాయి.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email:prajaabalamnews@gmail.com